

జనగణన 2027 మొదటి దశలో రాష్ట్రంలో జిల్లాకు మొదటి స్థానం

రాజన్న సిరిసిల్ల వ్యాప్తంగా జనగణన విజయవంతంగా పూర్తి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 12, జూన్ 2026 16 పేజీలు

రైతన్నలారా ప్రకృతి వ్యవసాయానికి.. ప్రాధాన్యత ఇవ్వండి

ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించండి.. కేంద్ర మంత్రి బండి సంజయ్ పిలుపు..

జమ్మికుంటప్రాజురాబాద్, ప్రభాతవార్త:

సమాజంలో శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం పెరిగిపోవడంతో చాలా కాలంగా రసాయనిక ఎరువులను ఉపయోగించి, అధిక శాతం దిగుబడుల కోసం పండిస్తున్న వ్యవసాయ ఉత్పత్తులు అందులో ముఖ్యంగా వరిపంట మన ప్రాణాలకు పెనుముప్పుగా మారిందని, రైతన్నలారా.. లోతుగా ఆలోచించి, ప్రకృతి వ్యవసాయానికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వండి, ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించండి.. అంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ గురువారం జమ్మికుంట ప్రకాషం కృషి విజ్ఞాన కేంద్రం (కెవికె)లో జరిగిన ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సులో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి జిల్లా బిజెపి అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ జెడ్పి చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ శత్రునాయక్, కెవికె వ్యవస్థాపక సభ్యులు విజయపాల్ రెడ్డి, సీనియర్ సైంటిస్ట్ వెంకటేశ్వర్‌రావులు ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు.

ఈ కార్యక్రమానికి హాజరైన కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ నేడు సమాజంలో మనం తింటున్న ఆహారంపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేసారు. రసాయన ఎరువుల ద్వారా పండిన పంటలు తినడం అంటే.. పైసలిచ్చి రోగాలను

2లో





అభివృద్ధికి కేంద్ర బిందువుగా నూతన కలెక్టరేట్

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త

కరీంనగర్ జిల్లా ప్రజలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న నూతన కలెక్టరేట్ భవనాన్ని ఈ నెలాఖరులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

రాష్ట్రంలోనే ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దుతాం.. మంత్రి పొన్నం ప్రభాకర్

2లో

సిపి గౌస్ ఆలం సైదాపూర్ పోలీస్ స్టేషన్

ఆకస్మిక తనిఖీ

సైదాపూర్, ప్రభాత వార్త:

కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం గురువారం రాత్రి సైదాపూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన స్టేషన్‌లోని కీలక రికార్డులను నిశితంగా పరిశీలించి, స్థానిక నేరాల వివరాలు, శాంతిభద్రతల పరిస్థితిపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అయితే రికార్డుల నిర్వహణ సక్రమంగా లేకపోవడం, విధుల్లో అల సత్వంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన సిపి, బాధ్యులైన పోలీస్ అధికారులపై తీవ్ర

2లో





రైతన్నలారా.. ప్రకృతి వ్యవసాయానికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వండి..

మొదటిపేజీ తరువాయి

కొనితెచ్చుకుంటున్నామని బండి సంజయ్ ఆవేదన వ్యక్తం చేసారు. ఇకనైన రైతన్నలు సేంద్రియ ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించి, వరి పంటకంటే చిరుధాన్యాలు అధిక మొత్తంలో పండించి వరి భోజనాన్ని తగ్గించుకుని మిల్లెట్స్ ఆహారంగా తీసుకుంటే ఆరోగ్యవంతులుగా మీతో పాటు సమాజం ముందుకు సాగుతుందని, మందుగోలిలు మింగని సమాజం కోసం మనమంత నడుము బిగించాలని కేంద్ర మంత్రి పిలుపునిచ్చారు. కేంద్రంలో నరేంద్ర మోది ప్రభుత్వం 12 వసంతాలు పూర్తి చేసుకున్న ఈ తరుణంలో ప్రకృతి వ్యవసాయ రంగానికి కేంద్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తూ దేశవ్యాప్తంగా రైతాంగానికి ప్రకృతి వ్యవసాయంపై సమగ్ర సూచనలు ఇచ్చి వారిని ముందుకు తీసుకెళ్తుందని బండి సంజయ్ అన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన వ్యవసాయ పంటలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిచ్చి సంపూర్ణ మద్దతు ధరలు ఇస్తుందన్నారు. మోది పాలన 4400 రోజులు ఈరోజుతో పూర్తి చేసుకున్నదని, ఆ స్ఫూర్తితో రాబోయే రెండేళ్లలో కరీంనగర్ పార్లమెంట్‌లో 25వేల మంది రైతులను ప్రకృతి వ్యవసాయంవైపు మళ్లించేలా చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ రైతులకు హామీ ఇచ్చారు.

భారత ప్రధాని నరేంద్రమోది ప్రభుత్వం పుష్కరకాలం పూర్తి చేసుకున్న నేపథ్యంలో కరీంనగర్ జిల్లా జమ్మికుంట కెవికెలో ప్రకృతి వ్యవసాయంపై రైతుల సమ్మేళన కార్యక్రమం జరగడం శుభసూచికమన్నారు. కేంద్ర ప్రభుత్వం రసాయనిక వ్యవసాయ విధానానికి స్వస్తి పలకడానికి గోమాత, భూమాత, భారతమాత నినాదంతో మూడేళ్ల పాటు ఆరువేల 18మంది రైతులతో 19 గ్రామాలలో 10వేల ఎకరాలలో ప్రకృతి వ్యవసాయం చేస్తూ రాబోయే రోజుల్లో 50వేల ఎకరాల్లో సాగులక్ష్యంగా ముందుకు సాగుతున్నామని జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం



నిర్వాహకులు ఇక్కడి వ్యవసాయ సైంటిస్టులను సిబ్బందిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నామన్నారు. దేశంలో కోటి మంది రైతులను ప్రకృతి వ్యవసాయంవైపు మళ్లిస్తామని ప్రధానమంత్రి ఇచ్చిన పిలుపు స్ఫూర్తితో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఆదర్శంగా ముందుకు వెళ్తున్నామన్నారు. దేశానికి అన్నపూర్ణగా విలసిల్లిన పంజాబ్ రాష్ట్రంలో రసాయన ఎరువుల వాడకం ఎక్కువ కావడం వల్ల క్యాన్సర్ వంటి రోగాలు అధికమయ్యాయని అక్కడి పరిశీలకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని కేంద్ర మంత్రి అన్నారు. మనం తాగే పాలు మొదలుకుని ఇతర ఆహార పదార్థాలు పండ్లు సైతం రసాయనాలతో పండించడం వల్ల ప్రతి వ్యక్తి రోగాల భారిన పడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేసారు. మార్కెట్‌లో ఏ వస్తువు కొనాలన్న భయమేస్తుందని, బియ్యం, పప్పులు, నూనెలు అన్ని కెమికల్స్‌తో నిండిపోయాయని, మామిడి పండ్లు మార్కెట్‌లో కొని తిందామంటే ప్రజలుభయపడుతున్నారని ఆయన అన్నారు. మామిడి పండ్లు తినడం వల్ల రెండు రోజుల క్రితం ఇదనదరు అక్క, చెల్లెలు హైద్రాబాద్‌లో మృత్యువాత పడడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారన్నారు.

ఇలాంటి దూరదృష్టకర సంఘటనలు జరగకుండా ఉండాలంటే కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అందిస్తున్న సబ్సిడిల సొమ్ము రైతులు తీసుకుని ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలని రైతన్నలు ఆరోగ్యంతో సుభిక్షంగా ఉండి, సమాజాన్ని ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దవల్సిన బాధ్యత రైతాంగంపై ఉందని బండి సంజయ్ వేడుకున్నారు. ప్రతి కుటుంబం రానున్న రోజుల్లో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడిలను

ఉపయోగించుకుని సోలార్ విద్యుత్ శక్తిని ఉత్పత్తి చేసుకోవాలని కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సమావేశానికి ముందు కెవికెలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రకృతి వ్యవసాయ స్టాల్స్‌ను ఆయన పరిశీలించి ఆనందం వ్యక్తం చేసారు. అనంతరం భూమి పూజ చేసి మొక్కలు నాటారు. అనంతరం రైతులు మంత్రి బండి సంజయ్‌కుమార్ నాగలిని బహుకరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, కిసాన్ మోర్చా మహిపాల్ రెడ్డి, కృష్ణారెడ్డి, సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, మాడ వెంకట్‌రెడ్డి, పుప్పాల రఘు, సంఘ నరేష్, ఆకుల రాజేందర్, రాష్ట్ర ఎస్సి మోర్చా నాయకులు రాజేష్ ఠాకూర్, పట్టణ బిజెపి అధ్యక్షులు కొలకాని రాజు, మండల బిజెపి అధ్యక్షులు దొంతరవేని రమేష్ యాదవ్, బైరెడ్డి రమణారెడ్డి, సీనియర్ బిజెపి నాయకులు శీలం శ్రీనివాస్, నర్సింహారాజు, సంపెల్లి సంపత్‌రావు, సమ్మిరెడ్డి, జీడి మల్లేష్‌లతో పాటు వందలాది మంది బిజెపి నాయకులు, ఐదు వందలపైగా రైతులు పాల్గొన్నారు.

అభివృద్ధికి కేంద్ర బిందువుగా నూతన కలెక్టరేట్...

మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా మున్సిపల్ శాఖకు సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు శాతవాహన విశ్వవిద్యాలయంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. గురువారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్మితమైన నూతన కలెక్టరేట్ భవనాన్ని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాతో కలిసి పరిశీలించిన మంత్రి, భవనంలోని వివిధ విభాగాలను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మీడియాతో మంత్రి మాట్లాడుతూ నూతన కలెక్టరేట్ జిల్లా అభివృద్ధికి పరిపాలనా కేంద్ర బిందువుగా నిలుస్తుందని పేర్కొన్నారు.గతంలో ప్రారంభమైన కలెక్టరేట్ నిర్మాణ పనులు వివిధ కారణాలతో పూర్తికాక నిలిచిపోయాయన్నారు.జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ప్రత్యేక చొరవ తీసుకుని మిగిలిన పనులను వేగవంతం చేసి పూర్తిచేయించారని మంత్రి తెలిపారు. ప్రభుత్వం సహకారంతో అన్ని ఆధునిక సౌకర్యాలు, సాంకేతిక వసతులు, పౌరులకు అనుకూలమైన సేవా వ్యవస్థతో కూడిన కలెక్టరేట్‌ను సిద్ధం చేసినట్లు చెప్పారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించడంతో పాటు జాతీయ పతాకాన్ని ఎగురవేస్తారని వెల్లడించారు. కలెక్టరేట్ ప్రారంభం అనంతరం జిల్లా కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలను ఒకే ప్రాంగణంలోకి తీసుకువచ్చి ప్రజలకు మరింత సులభంగా సేవలు అందించేలా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. సుడా ఆధ్వర్యంలో కలెక్టరేట్ ప్రాంగణంలో విస్తృత స్థాయిలో గ్రీనరీ, ల్యాండ్‌స్కేపింగ్ అభివృద్ధి పనులు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. పర్యావరణ హిత



వాతావరణం, విశాలమైన కార్యాలయాలు, ప్రజలకు అందుబాటులో ఉండే సేవా వ్యవస్థతో కలెక్టరేట్ రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన ప్రభుత్వ కార్యాలయ సముదాయంగా నిలుస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు మరింత సమర్థవంతంగా చేరవేయడంలో నూతన కలెక్టరేట్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. కరీంనగర్‌ను రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. జిల్లాను పరిశ్రమలు, పర్యాటకం, విద్య, వైద్య రంగాల్లో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, స్థానిక ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధుల సహకారంతో కరీంనగర్‌ను రాష్ట్రంలోనే ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమష్టిగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. శాతవాహన విశ్వవిద్యాలయం అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. లా కాలేజీ, ఫార్మసీ కాలేజీ ఏర్పాటు ద్వారా ఉన్నత విద్యా అవకాశాలు విస్తరించాయని చెప్పారు. గతంలో నిలిచిపోయిన విద్యా అభివృద్ధి కార్యక్రమాలకు కొత్త ఊపునిస్తూ మరిన్ని కోర్సులు, సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఆరోగ్య రంగంలో కరీంనగర్‌ను హెల్త్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, మెడికల్ కాలేజీని టీచింగ్ హాస్పిటల్‌గా అప్‌గ్రేడ్ చేసినట్లు తెలిపారు. నూతన కలెక్టరేట్ ప్రాంగణంలోని హెలిప్యాడ్‌ను త్వరలో వినియోగంలోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. మానేరు రివర్‌ఫ్రంట్ రెండో దశ అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని, డంప్‌యార్డు తరలింపునకు కేంద్ర ప్రభుత్వ సహకారం కోరినట్లు మంత్రి తెలిపారు. జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలన్నీ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శాతవాహన యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య ఉమేష్ కుమార్,మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి. శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, ఆర్టీఏ సభ్యుడు పడాల రాహుల్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సన్న, ఆర్డీవో షర్మిల, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్, కార్పొరేటర్లు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.



జనగణన 2027 మొదటి దశలో రాష్ట్రంలో జిల్లాకు మొదటి స్థానం

రాజన్న సిరిసిల్ల వ్యాప్తంగా జనగణన విజయవంతంగా పూర్తి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

జనగణన 2027 లో భాగంగా మొదటి దశ ప్రక్రియ విజయవంతంగా నిర్వహించడం జరిగిందని, ఈ ప్రక్రియలో రాజన్న సిరిసిల్ల జిల్లా రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలిచిందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. జనగణన2027లో భాగంగా నిర్వహించిన తొలి దశ గృహ జాబితా, గృహాల లెక్కింపు కార్యక్రమం 2026 మే 11న ప్రారంభమై జూన్ 9న ముగిసిందని తెలిపారు. జిల్లాలో మొత్తం 12 మండలాలు, 2 మున్సిపాలిటీల్లో జనగణన ప్రక్రియ నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. 1,126 హౌస్ లిస్టింగ్ బ్లాకులు, 1,025 మంది ఎన్యూమరేటర్లు, 173 మంది సూపర్‌వైజర్లు పాల్గొని, జిల్లా వ్యాప్తంగా 2 లక్షలకు పైగా జనగణన గృహాలు లెక్కించారని అన్నారు. జనగణన మొదటి దశలో చేపట్టిన గృహ జాబితా, గృహాల లెక్కింపు కార్యక్రమం, 2027 ఫిబ్రవరిలో నిర్వహించనున్న జనాభా గణనకు ప్రాథమిక ఆధారంగా ఉపయోగపడుతుందని తెలిపారు. మొదటి దశ జనగణనలో భాగంగా వచ్చే నెలలో జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ తయారీకి అవసరమైన రెవెన్యూ గ్రామాల వారీ మౌలిక సదుపాయాలు, సౌకర్యాలకు సంబంధించిన సమాచారాన్ని గ్రామ స్థాయి అధికారుల ద్వారా సేకరించడం జరుగుతుందని పేర్కొన్నారు.జనగణన కార్యక్రమాన్ని నిర్దేశిత గడువులో పూర్తి చేయడంలో సహకరించిన ఛార్జ్ అధికారులు, ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లు, వివిధ శాఖల అధికారులు, సిబ్బందిని జిల్లా కలెక్టర్ అభినందించారు.

సిపి గౌస్ ఆలం సైదాపూర్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

మొదటిపేజీ తరువాయి

ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. విధుల్లో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అధికారులను హెచ్చరించారు.

జిల్లా ఆసుపత్రిలో అరుదైన సర్జరీ విజయవంతం

పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె శ్రీధర్ ప్రమాదకర స్థితిలో ఉన్న గర్భిణీకి సిజేరియన్ చేసి ప్రాణాలు కాపాడిన వైద్య బృందం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో అరుదైన సర్జరీ విజయవంతం అయింది అని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె శ్రీధర్ తెలిపారు. గురువారం పెద్దపల్లి పరిధిలోని జిల్లా ఆసుపత్రిలో కాల్వ శ్రీరాంపూర్ మండలం పెద్దరాతుపల్లి గ్రామానికి చెందిన 27 సంవత్సరాల గర్భిణీ స్త్రీకి వైద్యులు విజయవంతంగా ఆపరేషన్ పూర్తి చేశారు. సదరు మహిళకు పూర్తి ప్లాసెంటా ప్రీవియా ఉండటంతో పాటు ప్లాసెంటా ఇంటర్నల్ ఓస్‌ను పూర్తిగా కప్పి ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. అనంతరం ఎమఆరఐ పరీక్షలోనూ ఇదే నిర్ధారణ కాగా, ప్రసవ సమయంలో తీవ్ర రక్తస్రావం అయ్యే ప్రమాదం ఉండటంతో సూపరింటెండెంట్ డాక్టర్ కె శ్రీధర్ సూచనల మేరకు ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. 4 యూనిట్ల రక్తాన్ని సిద్ధం చేసి సిజేరియన్ శస్త్రచికిత్సను ప్రారంభించారు.



వైద్యులు శస్త్రచికిత్స సమయంలో రక్తస్రావాన్ని సమర్థవంతంగా నియంత్రించి తల్లి, శిశువును క్షేమంగా ఉంచడంలో విజయవంతమయ్యారు. ప్రస్తుతం తల్లి, బిడ్డ ఇద్దరూ క్షేమంగా ఆరోగ్యంగా ఉన్నారు. దీంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ సూపరింటెండెంట్, వైద్య బృందానికి ధన్య వాదాలు తెలిపారు. ఈ శస్త్రచికిత్సలో గైనకాల జిస్ట్ వైద్యులు డాక్టర్ మంజుల, డాక్టర్ శ్రీదేవి, అనెస్తేషియా వైద్యులు డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ కృష్ణవేణి పాల్గొన్నారు. అద్భుత ప్రతిభ కనబరిచిన వైద్య బృందాన్ని, ఓటీ సిబ్బందిని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.శ్రీధర్ అభినందించారు.

పిఎంజె దోపిడీ కేసులో మరో నిందితుని అరెస్ట్

-మరి అమర్ సింగ్ ఎక్కడా...?

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

నగరంలో సంచలనం సృష్టించిన పీఎంజే జ్యువెలర్స్ దోపిడీ కేసులో మరో నిందితున్ని పోలీసులు అరెస్టు చేశారు. ఇప్పటికే ఈ కేసులో ముగ్గురుని అదుపులోకి తీసుకున్న పోలీసులు గోల్డెన్ థీఫ్ గ్యాంగ్ దోపిడీకి పాల్పడినట్లు నిర్ధారించి ముఠా నాయకుడు సుబోధ్ సింగ్ ను పిటి వారెంట్ పై తీసుకువచ్చి కరీంనగర్ కోర్టులో హాజరు పరిచారు. అనంతరం నిందితులను మూడు రోజుల కస్టడీకి తీసుకున్న పోలీసులు దోపిడి కి సంబంధించిన వివరాలను కనుక్కునే ప్రయత్నం చేసినా నిందితులు సహకరించకపోవడంతో సాధ్యం కాలేదు. మరోవైపు మిగతా నిందితుల కోసం ఒక పోలీసు బృందం ఇప్పటికే గాలింపులు జరుపుతుండగా ఈ క్రమంలో బీహార్ రాష్ట్రంలోని పాట్నా ప్రాంతంలో యాదవ్ అలియాస్ జైనుల్ అబ్దిన్ (33) ను అక్కడి స్థానిక పోలీసుల సహకారంతో అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు గోల్డెన్ థీఫ్ గ్యాంగ్ తో సన్నిహిత సంబంధాలు కలిగి ఉండి వివిధ రాష్ట్రాల్లో దోపిడీకి సంబంధించిన కార్యకలాపాల్లో సహకరించినట్లు విచారణలో అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. వాహనాలు సమకూర్చడం, సభ్యుల రవాణా, ఆయుధాలు, నేర సామాగ్రి సమకూర్చడంలో కీలక పాత్ర పోషించినట్లు గుర్తించారు. నిందితుడు వద్ద నుండి ఒక మొబైల్ ఫోను స్వాధీనం చేసుకొని దోపిడీలకు సంబంధించిన కొంత కీలక సమాచారాన్ని కూడా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితున్ని కరీంనగర్ కు తరలించి న్యాయస్థానంలో హాజరుపరచగా రిమాండ్ విధించడంతో జిల్లా జైలుకు తరలించారు. అయితే గతంలో అరెస్ట్ అయిన నిందితుల కస్టడీ ముగిసిన అనంతరం పోలీసు ఉన్నతాధికారులు మీడియా సమావేశంలో అమర్ సింగ్ అనే మరో కీలక నిందితున్ని అదుపులోకి తీసుకున్నామని కరీంనగర్కు తీసుకు వస్తున్నట్లు తెలిపినా ఇప్పటివరకు ఎటువంటి ప్రకటన చేయకపోవడం అనుమానాలకు తావిస్తోంది. అప్పుడు చెప్పిన అమర్ సింగ్ ఇప్పుడు అరెస్ట్ అయిన వ్యక్తి ఒక్కరేనా లేక అమర్ సింగ్ ప్రధాన నిందితుని సోదరుడు కావడంతో అరెస్టు విషయం గోప్యంగా ఉంచారా అన్న విషయం తెలియాల్సి ఉంది.

నేరాలు-దారుణాలు

దోపిడీ కేసులో ఇద్దరు అరెస్ట్

- ముద్ద గోల్డ్, ముబైల్ ఫోన్ స్వాధీనం

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన బంగారు ఆభరణాలు, ముబైల్ దోపిడీ కేసును వేములవాడ టౌన్ పోలీసులు చేధించారు. ఈ కేసులో ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. గురువారం వేములవాడ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు, పట్టణ సిఐతో కలిసి అరెస్ట్ వివరాలను వెల్లడించారు. సికింద్రబాద్‌కు చెందిన వొల్లెపు జ్యోతి కొద్ది నెలల క్రితం పరిచయమైన వ్యక్తి తన ఇంట్లో జరుగుతున్న పంక్షన్‌కు రావాలని ఆహ్వానించడంతో ఆమె ఈ నెల 6న వేములవాడకు వచ్చింది. రాత్రి సమయంలో నంది కమాన్ వద్దకు చేరుకున్న అనంతరం ఇద్దరు వ్యక్తులు ఆటోలో ఆమెను సమీపంలోని కొండ ప్రాంతానికి తీసుకెళ్లి బలవంతంగా మద్యం తాగించి, ఆమె మెడలో ఉన్న బంగారు పుస్తెలు, గుండ్లు, రెడ్ మీ ముబైల్ ఫోన్‌ను అపహరించి పరారయ్యారు. దీనిపై ఈ నెల 7న వేములవాడ టౌన్‌లో ఆమె ఫిర్యాదు చేసింది. దీంతో నిందితులు బొడుసు అశోక్, దండగుల ప్రవీణ్‌లను ఈ నెల 10న ఎస్ ఆర్ ఎస్ జూతర గ్రౌండ్ వద్ద అదుపులోకి తీసుకొని విచారించగా, నేరాన్ని అంగీకరించారు. నిందితులు దోపిడీ చేసిన బంగారు పుస్తెలు తాడును కరిగించి తయారు చేసిన బంగారు గడ్డను, నేరానికి సంబంధించి ముబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితులు బాధితురాలిని దోచుకోవడమే కాకుండా, ప్రతిఘటిస్తే గొంతు నులిమి హత్య చేయాలనే ఉద్దేశంతో ముందస్తు ప్రణాళికలో వ్యవహరించినట్లు దర్యాప్తులో వెల్లడైందన్నారు. ఈ సందర్భంగా కేసును చేధించిన ఎస్ఐ రామ్మోహన్, పిసిలు గోపాల్, ఇమ్రాన్‌లను డీఎస్పీ అభినందించారు.

ఏళ్ల కష్టం క్షణాల్లో బూడిద

గుడూరులో 100 చెట్లకు పైగా దగ్ధం

కొయ్యకాల మంటల్లో కాలిపోయిన తాటి, ఈత, మామిడి వనం

కమలాపూర్: ప్రభాతవార్త.కమలాపూర్: కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తుల నిరక్ష ్య చర్య వల్ల తాటి ఈత వనం, మామిడి తోట అగ్నికి ఆహుతయ్యాయి. పొలాల్లోని వరి కొయ్యకాలను తగలబెట్టడం వల్ల రేగిన మంటలు ప్రక్కనే ఉన్న తాటి వనానికి వ్యాపించి భారీ నష్టం మిగిల్చాయి.గ్రామ శివార్లలో ఉన్న తాటి ఈత వనంలో సుమారు 40 వరకు తాటి, ఈత, చెట్లు కాలి బూడిదయ్యాయి. అందులో కళ్లు పారుతున్న చెట్లు కూడా ఉన్నాయని గౌడ సంఘం నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. అదే ప్రాంతంలో గౌడ సంఘానికి సంబంధించిన మామిడి తోటలో దాదాపు 60 చెట్లు మంటల్లో దగ్ధమయ్యాయి. ఏళ్లుగా పరిరక్షించుకుంటున్న ఈ వనం, తోట క్షణాల్లో నాశనం కావడంతో గ్రామ గౌడ కులస్తులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు.ఘటన గుర్తించిన వెంటనే గౌడ సంఘం సభ్యులు పైప్ లైన్ల ద్వారా నీటిని తెచ్చి మంటలను అదుపు చేసే ప్రయత్నం చేశారు. కానీ అప్పటికే నష్టం జరిగిపోయింది.ఈ ఘటనపై గూడూరు గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు కొండపాక రవి మాట్లాడుతూ, పంట వ్యర్థాలను నిరక్ష్యంగా తగలబెట్టడం వల్ల ఇలాంటి ఘటనలు పునరావృతమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దోషులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని, ఇకపై ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు. నష్టపోయిన తాటి వనం, మామిడి తోటకు ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గౌడ సంఘం సభ్యులు కొండపాక బాలరాజు, నర్మేట మోహన్, పిల్లల రాజు, భయగాని సుమంత్, తాళ్లపల్లి ప్రశాంత్, బండి రాంబాబు, జక్కు నారాయణ, తదితరులు పాల్గొని మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు.



కౌండిన్య యూత్ ఆర్థిక సహాయం అందజేత

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం తేలుకుంట గ్రామానికి చెందిన అడ్డగుంట కుమార్ తీవ్రమైన ఆర్టరీ బ్లాక్ సమస్యతో బాధపడుతున్నారు. ప్రస్తుతం వన్ హాస్పిటల్ కరీం నగర్‌లో చికిత్స పొందుతు న్నారు. పరిస్థితి అత్యంత కష్టంగా ఉండడంతో వస్క్యులర్ సర్జరీ చేయడం జరిగింది.ఈ మేరకు గురువారం కౌండిన్య యూత్ సభ్యులు 10,000/ రూపాయలు వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కౌండిన్య యూత్ అధ్యక్షులు అడ్డగుంట కుమార్,మడ్డి నాగరాజు,అడ్డగుంట జంపయ్య,మడ్డి నరేష్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో నిందితుడికి జైలు శిక్ష

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

మద్యం సేవించి వాహనం నడిపి పలుమార్లు పోలీసులకు చిక్కిన ఓ వ్యక్తికి కోర్టు నెల రోజుల జైలు శిక్ష విధించినట్లు సుల్తానాబాద్ సీఐ రంజిత్‌రావు తెలిపారు. పట్టణంలోని మార్కండేయ కాలనీకి చెందిన సల్ల కుమార్ అనే వ్యక్తి తరచూ డ్రంక్ అండ్ డ్రైవ్‌కు పాల్పడుతున్నట్లు గుర్తించిన పోలీసులు అతడిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచారు.కేసును విచారించిన మెజిస్ట్రేట్ దుర్గం గణేశ్ నిందితుడికి నెల రోజుల జైలు శిక్ష విధించారు.ఈ సందర్భంగా సీఐ రంజిత్‌రావు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి అమాయకుల ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు.ఇటువంటి ఘటనలతో బాధిత కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు.ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నామని, మద్యం మత్తులో వాహనాలు నడిపే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కేసు విచారణలో కీలక పాత్ర పోషించిన కానిస్టేబుళ్లు రేణుక, దేవరాజులను ఆయన అభినందించారు.

భూమిలోకి అక్రమంగా ప్రవేశించి బెదిరించిన వ్యక్తికి ఆరు నెలల జైలు శిక్ష

జూలపల్లి,ప్రభాతవార్త:2018 సంవత్సరం ఆగస్టు 12వ తారీఖున మధ్యాహ్నం 12 గంటలకు జూలపల్లి గ్రామానికి చెందిన గుడిపాటి సంతోష్ రెడ్డి అనునతడు ఫిర్యాది అయిన ఠాకూర్ సరోజన అనుమే యొక్క భూమిలోకి అక్రమంగా ప్రవేశించి హద్దురాలను పీకేసినాడని తద్వారా సుమారు రూ,,10,000/ వరకు నష్టం జరిగిందని, అడ్డు వెళితే తనను తన భర్తను చంపుతానని బెదిరించినాడని ఫిర్యాది ఠాగూర్ సరోజన ఇచ్చిన దరఖాస్తు మేరకు అప్పటి ఏఎస్సై భాగ్య కేసు నమోదు చేయగా అప్పుడున్నటువంటి ఎస్ఐ లక్ష్మణ్ దర్యాప్తు చేపట్టి కోర్టు నందు చార్షీట్ దాతలు చేయడమైనది.తర్వాత అట్ట కేసును సిపి రామగుండం ఆదేశాల మేరకు పెద్దపల్లి డిసిపి,ఏసిపి పర్యవేక్షణలో సుల్తానాబాద్ సిఐ ఆధ్వర్యంలో జూలపల్లి ఎస్సై సాక్షులను కోర్ట్ కానిస్టేబుల్ వి.శ్రీనివాస్ సహాయంతో కోర్టు నంద హాజరు పరిచినారు.ఇరు వర్గాల వాదనలు విన్న జే ఎఫ్ సీఎం కోర్ట్ సుల్తానాబాద్ జడ్జి అయినటువంటి గణేష్ గురువారం రోజున నిందితుడు గుడిపాటి సంతోష్ రెడ్డి కి 6 నెలల సాధారణ జైలు శిక్ష ,రూ,, 500/ ఫైన్ విధించడం జరిగింది.నిందితునికి శిక్ష పడటంలో సహకరించిన సిఐ ని ఎస్ఐ ని, కోర్ట్ కానిస్టేబుల్ వి.శ్రీనివాస్ ని,ఫిర్యాదు తరపున వాదనలు వినిపించిన పీపీ ని సిపి రామగుండం అభినందించడం జరిగింది.

ఎస్ఐని సన్మానించిన మాజీ సర్పంచ్ పడల రాజు

ఓదెల,ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని పొత్కపల్లి పోలీస్ స్టేషన్ లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ సనత్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభా కాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో సన్మానించారు.

ఘనంగా పోచమ్మ బోనాల జాత ర

మేడిపల్లి, ప్రభాతవార్త :



మేరు కుల సంఘం ఆధ్వర్యంలో శ్రీ పోచమ్మ అమ్మవారి బోనాల జాతర భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు, మహిళలు సంప్రదాయ దుస్తుల్లో బోనాలు ఎత్తుకుని అమ్మవారికి సమర్పించారు. ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించి గ్రామ ప్రజల సుఖశాంతులు, ఆయురారోగ్యాల కోసం ప్రార్థనలు చేశారు. జాతరలో పోతురాజుల విన్యాసాలు, డప్పు వాయిద్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. సంఘ నాయకులు మాట్లాడుతూ పోచమ్మ అమ్మవారి ఆశీస్సులతో సమాజం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, గ్రామ సర్పంచ్ మకిలి దాస్ దేశవేణి కృష్ణ యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు పంపాలి

మేడిపల్లి, ప్రభాతవార్త :



3 నుండి 6 సంవత్సరాల వయస్సు గల చిన్నారులను తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని జగిత్యాల ప్రాజెక్టు ఏసీడీపీఓ రాజశ్రీ తెలిపారు. మండల కేంద్రంలోని అంగన్వాడి 2కేంద్రం పరిధిలో గృహ సందర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీ నుంచి అంగన్వాడి కేంద్రాలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పనిచేస్తాయని తెలిపారు. చిన్నారుల శారీరక, మానసిక వికాసానికి అంగన్వాడి సేవలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్స్ పైని మాత్య, భాగ్యలక్ష్మి, టీచర్ స్వప్న పాల్గొన్నారు.

శ్రీ సాయిరామ ఆలయ హుండీ లెక్కింపు

కోరుట్ల, ప్రభాతవార్త :



పట్టణంలోని శ్రీసాయి రామ దేవాలయంలో ఆలయ హుండీ లెక్కింపు దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ హుండీ లెక్కింపు ద్వారా ఆలయానికి రూ. 2 లక్షల 12వేల 878 నగదు, 900 మిల్లీ గ్రాముల బంగారం, 400 గ్రాములు వెండి ఆలయానికి ఆదాయంగా సమకూరింది. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ జగిత్యాల డివిజన్ పర్యవేక్షకులు ఏం. రాజమోళి, ఆలయ ఈవో కాంతరెడ్డి, దేవాలయ అర్చక సిబ్బంది, పట్టణ పుర ప్రముఖులు, సేవా భక్తులు పాల్గొన్నారు.

ఆర్టీసీ డిపోలో అద్దె బస్సు డ్రైవర్లపై వేధింపులు ఆపాలి

కోరుట్ల, ప్రభాతవార్త :

ఆర్టీసీ డిపోలో అద్దె బస్సు డ్రైవర్లపై వేధింపులు ఆపాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి గుగులోతు తిరుపతి నాయక్, హెయిర్ బస్ డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు లంకదాసరి వెంకటేష్ అన్నారు. అద్దె బస్సు సిబ్బందిపై అధికారుల వేధింపులకు నిరసనగా గురువారం బస్సులను నిలిపివేసి నిరసన తెలిపారు. ఈమేరకు ఆల్ ఇండియా ట్రాన్స్పోర్ట్ డ్రైవర్ యూనియన్ ఆధ్వర్యంలో హైర్ బస్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిపో మేనేజర్ మనోహర్కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ డిపోలో పని చేస్తున్న అద్దె బస్సు డ్రైవర్లపై అధికారులు పక్ష పాతం చూపుతున్నారని ఆరోపించారు. డ్రైవర్లు ఎలాంటి పొరపాటు చేయకున్న నోటీసులు ఇచ్చి వేధిస్తున్నారని తెలిపారు. స్టేజీపై బస్సులు ఆపడం అపరిచిత వ్యక్తులు ఫోన్ చేస్తే విచారణ చేయకుండా విధుల్లోంచి తొలగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హైర్ బస్సు సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని లేనిచో యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆయూబ్బాన్, శ్రీకాంత్, వంశీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

బడి బాట ప్రచార కరపత్రం ఆవిష్కర ణ



కోరుట్ల, ప్రభాతవార్త :

బడి బాట కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక పాఠశాల ఎస్.ఆర్.ఎస్.పీ క్యాంప్, గడి కల్లూరు రోడ్, కోరుట్ల పాఠశాల రూపొందించిన ప్రచార కరపత్రాన్ని కోరుట్ల శాసనసభ్యులు క్యాంప్ ఆఫీస్ లో కల్వకుంట్ల సంజయ్ కుమార్ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గడి పాఠశాలలో విద్యార్థుల నమోదు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతున్నందుకు హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే, జిల్లాలోనే ఆదర్శవంతంగా 56 మంది నూతన విద్యార్థులను చేర్పించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు నునావత్ రాజు, ఉపాధ్యాయ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన టాయిలెట్లు, మూత్రశాలలు, అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం ప్రధానోపాధ్యాయులు నునావత్ రాజు ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించారు. సమస్యలను పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాల విద్యాధికారులు నరేశం, మధు,దామోదర్ రెడ్డి , కనకతార, ప్రధానోపాధ్యాయులు నునావత్ రాజు, ఉపాధ్యాయులు పూర్ణచందర్,అబ్దుల్ రహూఫ్ ,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గంగాధర్,శ్యామ్ సుందర్,శంకర్ బాబు,మధుసూదనరావు, రవి కంటి పవన్ కుమార్,అజయ్ , తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల అడ్మిషన్లకై అధ్యాపకుల విస్తృత ప్రచారం



మేడిపల్లి, ప్రభాతవార్త :

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల అడ్మిషన్ల సంఖ్యను పెంచడమే లక్ష్యంగా కళాశాల అధ్యాపక బృందం మండల పరిధిలోని గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. సోమవారం మండల పరిధిలోని కొండాపూర్, రంగాపూర్, పోరుమల్ల, కట్లకుంట, మేడిపల్లి, తాటిపల్లి గ్రామాలలో అధ్యాపకులు ఇండ్ల వద్దకు వెళ్లి విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ప్రత్యక్షంగా కలుసుకున్నారు. కళాశాల ప్రత్యేకతలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేస్తూ, అడ్మిషన్ల ప్రాధాన్యతను వివరించారు. ప్రభుత్వ ఉచిత సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ జూనియర్ కళాశాలల బలోపేతానికి ఎన్నో రాయితీలు, వసతులు కల్పిస్తోందని తెలిపారు. కళాశాలలో చేరే విద్యార్థులకు కల్పించే ఉచిత సౌకర్యాలను వారు వివరించారు. ఈ ఏడాది 100 అడ్మిషన్లే లక్ష్యం: ప్రిన్సిపల్ వై. రమేష్ బాబుఇంటర్మీడియట్ కమిషనర్ సూచనల మేరకు కళాశాల ప్రిన్సిపల్ వై. రమేష్ బాబు మాట్లాడుతూ మన కళాశాల ప్రారంభమై విజయవంతంగా ఒక సంవత్సరం పూర్తి చేసుకుందని తెలిపారు. గత సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా దాదాపు 100 అడ్మిషన్లు రాబట్టాలని, అందుకు అధ్యాపక బృందం అంతా కట్టుబడి పని చేయాలని సూచించారు. గ్రామాల్లో విద్యార్థులకు స్వయంగా ఉచిత పుస్తకాలు, కరపత్రాలు అందజేస్తూ అడ్మిషన్ల ప్రక్రియను వేగవంతం చేశామని అధ్యాపకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సాయి కృష్ణ, రాంబాబు, అనీష్, విశ్వ ప్రసాద్, రాజు, లక్ష్మణ్, అరుణ్, రాజశేఖర్, జ్ఞానేశ్వర్, నాగేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



ఎంటెరోటాక్సేమియా వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం పరిశీలన

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరుట్ల మండలంలోని మాదాపూర్ గ్రామంలో ఎంటెరోటాక్సేమియా/చిటుక వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని, మాదాపూర్ ప్రాథమిక పశువైద్య కేంద్రాన్ని జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి. ప్రకాష్ తనిఖీ చేశారు. ఈ డా. ప్రకాష్ మాట్లాడుతూ ఈ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ వ్యాధి క్లాస్ట్రీడియం పేర్ఫ్రింజెన్స్(టైప్ డి) అను బ్యాక్టీరియా వలన గొర్రెలు, మేకల్లో వచ్చే అతి తీవ్రమైన ప్రాణాంతకమైన వ్యాధియని, ఇది జీర్ణవ్యవస్థలో ఉండే ఒక సాధారణ బ్యాక్టీరియా అన్నారు. ఈ వ్యాధి ఎక్కువగా సంవత్సరం లోపు గొర్రెలలో ఎక్కువగా సోకుతుందని, వర్షాకాలం ప్రారంభంలో వచ్చే లేత/పసక గడ్డిని (ఫైబర్ తక్కువ ఉన్న గడ్డి)గొర్రెలు ఎక్కువ మేయడం వల్ల ప్రేగులలో ఆహారం జీర్ణం కాక అలాగే వుండిపోవడం వల్ల ఈ బ్యాక్టీరియా ఎప్సిలాన్ అనే విషాన్ని ఉత్పత్తి చేసి రక్తం నుండి మెదడు కి చేరడం ద్వారా గొర్రెలు చనిపోతాయన్నారు. వ్యాధి సోకిన గొర్రెలో ఏ లక్షణాలు కనపడకుండా ఉన్నట్టుండి చిటికెలో చనిపోవడం జరుగుతుందని, అందువల్ల చిటుక రోగం అని కూడా అంటరన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జంగ భూలక్ష్మీ దేవేందర్, ఉప సర్పంచ్ బయ్యని లావణ్య మారుతి, పశువైద్య సహాయక సిబ్బంది కట్కం రమేష్,కారోబార్ రమేష్ గొర్రెల పెంపకం దారులు గంగాధర్ రవీందర్, ప్రశాంత్ పాల్గొన్నారు.

ఇద్దరు గంజాయి విక్రేతల అరెస్ట్, కేసు నమోదు

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త :

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో గంజాయి అమ్ముతున్న ఇద్దరు వ్యక్తులను కోరుట్ల పోలీసులు గురువారం పట్టుకున్నారు. నిందితుల నుంచి 60 గ్రాముల గంజాయి, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్న పోలీసులు కేసు నమోదు చేశారు. పట్టణానికి చెందిన ముబీన్ తో పాటూ మరో మైనర్ బాలుడు జల్సాల కోసం మహారాష్ట్రలోని నాందెడ్ నుంచి తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి కోరుట్ల పట్టణ, పరిసర గ్రామాలకు చెందిన గంజాయి తాగే వ్యక్తులకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారని ఎస్ఐ చిరంజీవి తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో పీఆర్బీఎం కళాశాల విద్యార్థుల ప్రతిభ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



కోరుట్ల, ప్రభాతవార్త : ఇంటర్మీడియట్ బోర్డ్ గురువారం ప్రకటించిన ఇంటర్మీడియట్ మీడియట్ ఫలితాల్లో పట్టణానికి చెందిన పిఆర్బీఎం విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం సాధించారు. ఎంపీసీ ఫస్ట్ ఇయర్ టీ.నెహాశ్రీ 468/470 మార్కులు సాధించి రాష్ట్రంలో మొదటి స్థానం సాధించగా, డి. సాయి దీఫ్ 467/470 రెండో స్థానం సాధించారు. సిహెచ్ మనజ్ఞ 465/470, రయాన్ 463/470, సాహితి 462/470, రెహాన్ 460/470 మార్కులు సాధించారు. బైపీసీ ఫస్ట్ ఇయర్ విభాగంలో జోనా ఫలక్ 437/440, సీహెచ్ రినేషా 437/440, ఆర్. తేజస్విని 437/440 మార్కులతో రాష్ట్రంలో ముగ్గురు విద్యార్థినిలు ద్వితీయ స్థానం సాధించారు. కే. నందిని 436/440, సిహెచ్. అక్షర 435/440 మార్కులు సాధించి మూడో,నాలుగో స్థానం సాధించారు. ఈ ఫలితాలు సాధించడంలో కృషి చేసిన అధ్యాపక బృందం, విద్యార్థులకు, తల్లిదండ్రులకు కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్ కుమార్ అభినందనలు తెలిపారు.

ఇందిరమ్మ లబ్ధిదారుల ఇళ్ళను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

-కలెక్టర్ హరిత

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 11, ప్రభాతవార్త :



రెండో విడత ఇందిరమ్మ ఇళ్ళ జాబితాలో గుడిసెలు కలిగిన వారి ఇళ్ళను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని జిల్లా కలెక్టర్ కే.హరిత అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్ తో కలిసి జిల్లాలోని మండల అభివృద్ధి అధికారులు ఎంపీఓ లు, సెర్ప్ ఏపీఎం, ఈజిఎస్ ఏపిఓలు, పంచాయతీ కార్యదర్శులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ళు, ఇంకుడు గుంతల నిర్మాణం, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే గ్రామ సచివాలయ భవనాలు, పాఠశాలల ప్రహారీ గోడల నిర్మాణంపై కలెక్టర్ సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇళ్ళ లబ్ధిదారుల క్షేత్రస్థాయి పరిశీలన ఎల్ 1 జాబితాలో గుడిసెలు ఉన్న వారి ఇళ్ళ దగ్గరకు వెళ్ళి వారి సామాజిక, ఆర్థిక స్థితిగతులను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. అర్హులైన లబ్ధిదారుల వివరాలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం నమోదు చేసి జాబితాను సిద్ధం చేయాలని, క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ కమిటీలు, మహిళా సంఘాల సభ్యుల సహకారం కూడా తీసుకోవాలని సూచించారు.ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామాల్లో తాగునీటి సరఫరా, ఇంటింటికీ నీటి కనెక్షన్లు ఉండేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఇంకుడు గుంతల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన పాఠశాలల ప్రహారీ గోడలు, గ్రామ సచివాలయ భవనాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నిర్దేశిత లక్ష్యాలను నిర్ణీత కాల వ్యవధిలోగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తరావు, జిల్లా గ్రామీణ నిధుల సంస్థ పీడీ ప్రకాష్ రావు, హౌసింగ్ ఈఈ, డిఈఈలు, ఏఈఈలు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మారుమూల గ్రామాలకు అధికారుల బృందం

కలెక్టర్, ఎమ్మెల్యే బైక్‌లపై పర్యటన

ఇందిరమ్మ ఇండ్లు, సెల్ టవర్లు, బ్రిడ్జిలపై ప్రత్యేక దృష్టి

-అటవీ అనుమతుల సమస్యను

మంత్రి దృష్టికి తీసుకెళ్తామన్న ఎమ్మెల్యే

నిర్మల్ జిల్లా ప్రతినిధి: జూన్ 11, ప్రభాతవార్త:





అభివృద్ధికి దూరంగా ఉన్న మారుమూల గ్రామాల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ బుధవారం పెంబి, కడెం మండలాల్లో సుదీర్ఘంగా పర్యటించారు. రోడ్డు సౌకర్యం లేని గ్రామాలకు అధికారులతో కలిసి ఇరువురు బైక్‌లపై వెళ్లి ప్రజలతో మమేకమ య్యారు.పెంబి మండలం లోని ఇటిక్యాల తండా, కోలం గూడా, చాకిరేవు, గమ్మెన ఎంగ్లాపూర్, ధూందారి, చేర్యాలతో పాటు కడెం మండలంలోని మిద్దెవింతల, అల్లంపల్లి, ఇస్లాంపూర్, అడ్డాల తిమ్మాపూర్ గ్రామాల్లో వీరు పర్యటించారు. ప్రతి గ్రామంలోనూ ప్రజలతో ముఖాముఖి మాట్లాడి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.

కలెక్టర్ భవేశ్ మిశ్రా ఇచ్చిన భరోసా

గ్రామాల్లో నెలకొన్న ప్రధాన సమస్యలపై కలెక్టర్ స్పందిస్తూ పలు కీలక హామీలు ఇచ్చారు:లబ్ధిదారులకు ఎదురవుతున్న సాంకేతిక, అటవీ అనుమతుల అడ్డంకులను వెంటనే తొలగించాలని హౌసింగ్, రెవెన్యూ, అటవీ శాఖల అధికారులను ఆదేశించారు. శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గమ్మెన ఎంగ్లాపూర్ గ్రామంలో బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్ ఏర్పాటుకు అనువైన స్థలాన్ని స్వయంగా పరిశీలించారు. టవర్ కోసం తన భూమిని ఇచ్చిన రైతు చిన్నయ్యను ప్రత్యేకంగా అభినందించారు. స్థలాన్ని వెంటనే బీఎస్ఎన్ఎల్‌కు అప్పగించి, యుద్ధప్రాతిపదికన పనులు మొదలుపెట్టి మొబైల్ సిగ్నల్ సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు.వర్షాకాలంలో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగిస్తున్న రాళ్లవాగుపై ఐరన్ బ్రిడ్జి నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఇతర అవసరమైన చోట్ల కూడా బ్రిడ్జిలు ఏర్పాటు చేసి ప్రజల ఇబ్బందులు తొలగిస్తామన్నారు.ప్రతి ఇంటికీ సురక్షిత మంచినీటి సరఫరా, నాణ్యమైన నిరంతర విద్యుత్ అందించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.గ్రామాల్లో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు నిరంతరం అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. పారిశుద్ధ్య పనులు రోజూ జరిగేలా చూడాలన్నారు. పర్యటనలో భాగంగా కోలం గూడా గ్రామంలో కలెక్టర్ మొక్కలు నాటారు.

-ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ వ్యాఖ్యలు

ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ వ్యాఖ్యలు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడుతూ, "అటవీ ప్రాంత గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు, రోడ్లు, వంతెనలు, సెల్ టవర్ల నిర్మాణానికి అటవీ శాఖ అనుమతులే ప్రధాన అవరోధంగా మారాయి. ఈ సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికే పలుమార్లు జిల్లా అధికారులతో సమీక్షించాం. రెవెన్యూ శాఖ మంత్రి దృష్టికి కూడా తీసుకెళ్లాం" అని తెలిపారు."అటవీ అనుమతులు రాక ఆగిపోయిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల పూర్తి వివరాలతో త్వరలోనే మరోసారి మంత్రిగారిని కలుస్తాం. అటవీ అధికారులు తమ పరిధిలో ఉన్న అంశాలను జాప్యం చేయకుండా త్వరితగతిన పరిష్కరించాలి. అడవి బిడ్డలైన ఇక్కడి ప్రజలకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించడం మా ప్రభుత్వ బాధ్యత" అని ఆయన స్పష్టం చేశారు.పర్యటనలో భాగంగా ఇస్లాంపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ, అంగన్‌వాడీ భవనాలను కలెక్టర్, ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, డీఎఫ్ఓ సుశాంత్ నుఖదేవ్ బోబడే, డీఆర్డీవో విజయలక్ష్మి, డీపీవో శ్రీనివాస్, డీఎంహెచ్‌వో రాజేందర్, ఇతర శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు, స్థానిక సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆహార భద్రత విషయంలో ప్రతి ఒక్కరూ నాణ్యత ప్రమాణాలు పాటించాలి

కలెక్టర్ కుమార్ దీపక్

నస్పూర్, జూన్ 11, ప్రభాతవార్త:

ఆహార భద్రత విషయంలో ప్రతి ఒక్కరు నాణ్యత ప్రమాణాలు పాటించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఆహార భద్రత శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ఆహార భద్రత శాఖ అధికారి వాసురాం, ఇతర అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆహార భద్రత ప్రమాణాలను అందరూ పాటించాలని తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతను ఆహార భద్రతా శాఖ అధికారులు పరీక్షించాలని తెలిపారు. ఆహార సంబంధిత వివిధ వ్యాపార సంస్థలలో కాల పరిమితి ముగిసిన ఆహార పదార్థాలు లభించినట్లయితే పూర్తి వివరాలతో నివేదిక అందించాలని, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అంగన్వాడీ టీచర్లు తమ కేంద్రంలో పిల్లలకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలని, పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. అనంతరం అంగన్వాడీ టీచర్లకు ఎఫ్ఎస్ఎస్ఎఐ నమోదు ధ్రువపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



రైతుల సౌకర్యం కోసం మట్టి రోడ్డు ప్రారంభించిన విప్ విజయరమణ రావు

ఓదెల,ప్రభాతవార్త:



ఓదెల మండలం రూపు నారాయణపేట గ్రామంలో గురువారం రైతుల సౌకర్యం కోసం ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణరావు మట్టి రోడ్డు పనులను ప్రారంభించారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ విజయ రమణారావు మాట్లాడుతూ రైతులు పొలాలకు వెళ్లడానికి ఇబ్బంది కలగకుండా రూపు నారాయణపేట గ్రామ సమీపంలో ఉన్న కెనాల్ కాలువ మీదుగా వ్యవసాయ పొలాలకు దారి పోవడానికి రైతుల సౌకర్యార్థం నిర్మించే మట్టి రోడ్డు పనులను ప్రారంభించడం జరిగిందని అలాగే రైతుల అభివృద్ధి సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో ఓదెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, పలు గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు మరియు తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి రూపు నారాయణపేట సర్పంచ్ బొంగుని రమా శ్రీనివాస్ శానగోండ సర్పంచ్ జీల రాజు మాజీ వైస్ ఎంపీపీ అంబాల కొమురయ్య,మాజీ సర్పంచ్ లు అంకం రమేష్, పడాల రాజు, మాజీ ఎంపిటిసి లు నీళ్ల శ్రీనివాస్, ముంజల రాజేశం, తండా సర్పంచ్ నిమ్మా , ఉప సర్పంచులు రజనీకాంత్, సంపత్ రెడ్డి ఆలయ కమిటీ డైరెక్టర్ జిలుక రవీందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దయ్యాల మల్లయ్య, రాచర్ల రాకేష్, మీనుగు సంతోష్, మోటపోతుల అనిల్, వెంకటేష్ ప్రజా ప్రతినిధులు నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఆకెనపల్లిలో శరవేగంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

గోదావరిఖని ,ప్రభాతవార్త:



పేదల సొంతింటి కలను సాకారం చేసే దిశగా ఆకెనపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగంగా కొనసాగు తున్నాయి. రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు, ఇల్లు నిర్మించుకునే ఆర్థిక స్థోమత లేని నిరుపేద కుటుం బాలకు స్థానిక ప్రజాప్రతినిధులు అండగా నిలుస్తున్నారు.గ్రామ సర్పంచ్ గాదె స్రవంతి-సుధాకర్ ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదా రులను గుర్తించి, కాంట్రాక్టర్ల ద్వారా ఇళ్ల నిర్మాణ పనులు చేపట్టారు. లబ్ధిదారులకు ఆర్థిక భారం పడకుండా నిర్మాణ పనులు సజావుగా సాగేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు గ్రామ పంచాయతీ వర్గాలు తెలిపాయి. నిర్మాణ పనులను సర్పంచ్ దంపతులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ నాణ్యతా ప్రమాణాలు పాటించేలా చూస్తున్నారు.ఇందిరమ్మ గృహ పథకం ద్వారా సొంత ఇంటి కల నెరవేరుతుండటంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తమ పరిస్థితిని గుర్తించి గృహ నిర్మాణానికి సహకరిస్తున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, సర్పంచ్ గాదె స్రవంతి-సుధాకర్‌లకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. పేద కుటుంబాలకు గృహ సౌకర్యం కల్పించేందుకు తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని వారు పేర్కొన్నారు.

ఆత్మీయ కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ ఎల్ రమణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:జగిత్యాల పట్టణంలో ఇటీవల అనారోగ్యంతో,వివిధ కారణాలతో మరణించిన పలు ఆత్మీయ కుటుంబ సభ్యులు జగిత్యాల ఎస్ కె ఎల్ ఎన్ రావు బిఈడి కళాశాల కరెస్పాండెంట్, రచయిత ఎం.వి నరసింహారెడ్డి , సీనియర్ నాయకులుఅల్లాల దామోదర్ రావు తల్లి,మాజీ కౌన్సిలర్ హనుమండ్ల రఘు తల్లి మరియు ప్రముఖ వైద్యులు డా. రామకృష్ణ సోదరుడు వినోద్ అనారోగ్యంతో మరణించగా గురువారం వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించిన ఎమ్మెల్సీ ఎల్ రమణ వారి వెంట పట్టణ కౌన్సిలర్ తోట హరీష్ నాయకులు అయిల్నేని వెంకటేశ్వర్‌రావు,అల్లాల ఆనంద్ రావు, వొళ్ళాల గంగాధర్,వనమాల నిరంజన్, పులి మల్లేశం గౌడ్,గడ్డం లక్ష్మీపతి, పొట్టవత్తిని చక్రపాణి, వెన్నమనేని కృష్ణారావు,కునమల్ల రాజం,గంగిపల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



డీడీ నగర్ పేదల ఇళ్లను కాపాడాలని మంత్రులకు మాజీ కౌన్సిలర్ వినతి

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :

మెట్‌పల్లి పట్టణంలోని డీడీ నగర్, రబ్బన్‌పూర్ ప్రాంతాల్లో నివాసం ఉంటున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ పేద కుటుంబాల ఇళ్లను కూల్చి వేయకుండా రక్షించాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు, మాజీ కౌన్సిలర్ ఎండి షాకీర్ రాష్ట్ర మంత్రులకు వినతిపత్రం సమర్పించారు. గురువారం హైదరాబాద్‌లో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్‌ను కలిసి సమస్యను వివరించారు. మెట్‌పల్లి పట్టణంలోని ఎస్సార్‌ఎస్పీ ల్యాండ్ సర్వే నంబర్ 1338లో అధికారులు పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించకుండానే నివేదికలు రూపొందించారని, ఆ భూమిపై రీసర్వే నిర్వహించాలని కోరారు. డీడీ నగర్, రబ్బన్‌పూర్ ప్రాంతాల్లో గత 40 సంవత్సరాలుగా సుమారు 800 పేద కుటుంబాలు నివాసం ఉంటున్నాయని, వారికి రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు ఉన్నాయని, ప్రభుత్వ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు కూడా జరిగాయని



తెలిపారు. అయితే పెద్ద చెరువు ఒర్రె భాగాన్ని శిఖం భూమిగా చూపిస్తూ కొందరు పట్టా పత్రాల ఆధారంగా అధికారులతో సర్వే నిర్వహించినట్లు చూపించి, అక్కడ నివసిస్తున్న పేదల ఇళ్లను తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఈ నేపథ్యంలో సంబంధిత భూమిపై సమగ్ర రీసర్వే చేపట్టి వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని, పేద ప్రజలు తమ గూడు కోల్పోకుండా ప్రభుత్వం చర్యలు తీసు కోవాలని మంత్రులను కోరినట్లు ఎండి షాకీర్ తెలిపారు. సమస్యపై సానుకూలంగా స్పందించిన మంత్రులు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.

విత్తన విక్రయ కేంద్రాల తనిఖీలు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:

మండల వ్యవసాయ అధికారి రాజ్‌కుమార్ మండలంలోని వివిధ విత్తన విక్రయ కేంద్రాలను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విత్తన నిల్వలు, లైసెన్సులు, కొనుగోలు.అమ్మకాల రికార్డులు, బిల్లులు. గోదాముల నిర్వహణను పరిశీలించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షణ చేపడుతోందని తెలిపారు. విత్తన విక్రేతలు తప్పనిసరిగా నిబంధనల ప్రకారం రికార్డులు నిర్వహించాలని సూచించారు. తనిఖీల సందర్భంగా వివిధ కంపెనీల విత్తనాల నిల్వలు, ప్యాకింగ్ వివరాలు, గడువు తేదీలు, విక్రయ విధానాలను పరిశీలించారు. నకిలీ లేదా నాణ్యత లేని విత్తనాల విక్రయం, అధిక ధరలకు అమ్మకాలు లేదా ఇతర అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చ



రించారు. రైతులు ఎల్లప్పుడూ బిల్లు తీసుకొని మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, ఏవైనా అనుమానాలు ఉన్నట్ల యితే వెంటనే వ్యవసాయ శాఖ అధి కారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ తనిఖీల ప్రధాన ఉద్దేశ్యం రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉండేలా చూడటం నకిలీ విత్తనాల విక్రయాన్ని అరికట్టడం అని మండల వ్యవసాయ అధికారి రాజ్‌కుమార్ తెలిపారు.

డబ్బా ప్రభుత్వ పాఠశాలలో బడి బాట

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:

మండలం డబ్బా గ్రామం లో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఇంటి ఇంటికి తిరుగుతు గురువారం బడి బాట కార్యక్రమం నిర్వహించారు. డబ్బా ప్రభుత్వ పాఠశాలలో నర్సరీ నుంచి 8వ తరగతి వరకు ఇంగ్లిష్ మీడియంలో బోధన జరుగుతున్నదని, ఈ సంవత్సరం నుంచి ప్రభుత్వం ప్రత్యేకంగా ఉదయం టిఫిన్స్, అందిస్తున్నదని అలాగే రాగి జావా, మధ్యాహ్నం భోజనం, పిల్లలకు ఉపయోగ పడే 21 వస్తువుల స్కూల్ బ్యాగ్ కిట్స్, ఉచిత పాఠ్య పుస్తకాలు, ఉచిత స్కూల్ యూనిఫామ్స్,



ఆట వస్తువులు అందజేస్తున్నామని, అనుభవం కలిగిన ఉపాధ్యాయ బృందం ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

మెట్‌పల్లిలో ఉచిత జల యోగ శిక్షణ

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :



అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 12 నుంచి 21 వరకు గోదూర్ రోడ్డులోని మహావీర్ స్విమ్మింగ్ పూల్ వద్ద ఉచిత జల యోగ శిక్షణ నిర్వహిస్తున్నట్లు ప్రముఖ యోగాచార్యులు జి. రాజరత్నాకర్ గురువారం తెలిపారు. జల యోగ ద్వారా శారీరక నొప్పులు, మానసిక ఒత్తిడి తగ్గి ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం, ఏకాగ్రత పెరుగుతాయని పేర్కొన్నారు. ఆసక్తి గల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

పోచమ్మ తల్లి బోనాలలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ వాణి శ్రీనివాస్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జగిత్యాల పట్టణ 6వ వార్డు దేవుని గోవిందుపల్లి లో శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి బోనాల కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ వెంట కౌన్సిలర్లు చీటి లక్ష్మీనారాయణ, దయల చంద్రకళ శంకర్, అరవ లక్ష్మీ, మాజీ కౌన్సిలర్ కొలగాని ప్రేమలత సత్యం, శ్రీనివాస్ కొలగని మధు,సత్యం, అక్షయ్, తీగల సూర్యం, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మున్సిపల్ చైర్మన్ సమీండ్ల వాణి శ్రీనివాస్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ప్రముఖ వ్యాపారవేత్త, రోటరీ క్లబ్ సభ్యులు మంచాల కృష్ణ తండ్రి



మంచాల రామేశం మరణించగా, గురువారం జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్య లను పరామర్శించారు.ఈ సందర్భంగా మంచాల రామేశం చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించిన చైర్‌పర్సన్ , వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ఈ విషాదాన్ని ధైర్యంగా ఎదుర్కొనే శక్తిని ప్రసాదించాలని భగవంతుణ్ణి ప్రార్థించారు.వీరి వెంట కో ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్, కౌన్సిలర్ పులి రమ(శ్రీధర్), నాయకులు, ఇతర ప్రముఖులు ఉన్నారు.

మెట్‌పల్లి వార్త

మెట్‌పల్లిలో పోస్టర్ ఆవిష్కరణ

మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త:



మెట్‌పల్లి పట్టణంలోని బిస్మిల్లా మజీద్‌లో గురువారం మదర్సా అధ్యక్షులు అబ్దుల్ జావిద్ ఆధ్వర్యంలో జల్సా కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 13న శనివారం సాయంత్రం బిస్మిల్లా మజీద్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న జల్సా కార్యక్రమాన్ని ముస్లిం సోదరులు విజయవంతం చేయాలని కోరారు. జల్సా కార్యక్రమంలో తల్లిదండ్రుల బాధ్యతలు, పిల్లల పెంపకం, వారి విద్యా, నైతిక అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర వంటి అంశాలపై ప్రత్యేక ప్రసంగం ఉంటుందని తెలిపారు. అందువల్ల ముస్లిం ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జమియాత్ ఉలేమా కమిటీ సభ్యులు, మదర్సా ప్రతినిధులు, స్థానిక ముస్లిం ప్రముఖులు పాల్గొన్నారు.

ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్.



మెట్‌పల్లి,ప్రభాతవార్త: ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం గురువారం నిర్వహించారు. సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు,రోగులకు కల్పిస్తున్న సౌకర్యాలు,మౌలిక వసతుల అభివృద్ధి, సిబ్బంది పనితీరు తదితర అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి పేద, సామాన్య ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని వైద్యులకు ఎమ్మెల్యే సూచించారు.రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, పారిశుధ్యం,అవసరమైన పరికరాలు, ఇతర సౌకర్యాలను మెరుగుపరచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన చర్యలకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డి. శ్రీనివాస్ గౌడ్,ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ సాజిద్ అహ్మద్,నాయకులు నునుగొండ నరేష్, బంగారుకాళ్ళ కిశోర్,ఒజ్జెల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.



ఎగువ మానేరు లో పూడిక తీయాలని వినతి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం నర్మా ల ఎగువ మానేరు ప్రాజెక్టులో పేరుకుపోయిన పూడిక తీయాలని కోరుతూ సిపిఐ ప్రతినిధి బృందం గురువారము గంభీరావుపేట తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శి గుంటి వేణు, నాయకులు కుర్ర రాకేష్, సుద్దాల రాజు, లక్ష్మయ్య లు తహసిల్దార్ మారుతి రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ప్రాజెక్టులో ప్రారంభం నుండి ఇప్పటివరకు పూడిక తీయకపోవడం మూలంగా 20 వేల ఎకరాలకు సాగునీరు అందించే ప్రాజెక్టు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించలేకపోతుందని వినతిపత్రంలో తెలిపారు. ప్రాజెక్టు ద్వారా గంభీరావుపేట ఎల్లారెడ్డిపేట, ముస్తాబాద్ మండలాల్లో కేవలం 6 వేల ఎకరాలకు మాత్రమే సాగునీరు అందిస్తున్నట్లు వివరించారు. ప్రాజెక్టు నందు పేరుకుపోయిన పూడిక తీసిన పక్షంలో ప్రాజెక్టు నందు నీటి సామర్థం పెరిగే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. పూడిక తీసే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు

జిల్లాలోనే నెంబర్ వన్‌గా నిలిచిన సహస్ర జూనియర్ కళాశాల

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త



ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఇంప్రూవ్‌మెంట్ ఫలితాల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సహస్ర జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. అత్యుత్తమ మార్కులతో జిల్లాలోనే నెంబర్ వన్ స్థానాన్ని కైవసం చేసుకొని కళాశాల కీర్తిని చాటారు. గురువారం ప్రకటించిన ఫలితాల్లో సహస్ర కళాశాలకు చెందిన శ్రీనిత్య (468 మార్కులు), మేఘన (468 మార్కులు) సాధించి సంయుక్తంగా రాజన్న సిరిసిల్ల జిల్లా టాపర్లుగా నిలిచారు. హరిశంకర్, కార్తీక్ 467 మార్కులతో సాధించారు. జిల్లా స్థాయిలో టాప్ ర్యాంకులు సాధించి కళాశాలకు, తల్లిదండ్రులకు పేరు తెచ్చిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, అభినందించారు.

రెడ్డి సంఘం అధ్యక్షునికి సన్మానం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలములోని వెల్జీపురం ఆదర్శ రెడ్డి సంఘ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఓరం శివారెడ్డితో పాటు ఉపాధ్యక్షులు మందాటి వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి వంగపల్లి లక్ష్మారెడ్డిని గురువారం శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలకు సర్పంచ్ నాయిని నవీన్ కుమార్, గుండ వెంకటేశం, దేశెట్టి బాబు చందర్, మూల బాల్ రెడ్డి, వంగపల్లి కనకారెడ్డి, ఎర్రం శ్రీనివాస్ రెడ్డి, మందాటి బాల్ రెడ్డి, బొజ్జ శ్రీనివాస్ ఉన్నారు.

జనగణన 2027 మొదటి దశలో రాష్ట్రంలో జిల్లాకు మొదటి స్థానం

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

జనగణన 2027 లో భాగంగా మొదటి దశ ప్రక్రియ విజయవంతంగా నిర్వహించడం జరిగిందని, ఈ ప్రక్రియలో రాజన్న సిరిసిల్ల జిల్లా రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలిచిందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. జనగణన2027లో భాగంగా నిర్వహించిన తొలి దశ గృహ జాబితా, గృహాల లెక్కింపు కార్యక్రమం 2026 మే 11న ప్రారంభమై జూన్ 9న ముగిసిందని తెలిపారు. జిల్లాలో మొత్తం 12 మండలాలు, 2 మున్సిపాలిటీల్లో జనగణన ప్రక్రియ నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. 1,126 హౌస్ లిస్టింగ్ బ్లాకులు, 1,025 మంది ఎన్యూమరేటర్లు, 173 మంది సూపర్‌వైజర్లు పాల్గొని, జిల్లా వ్యాప్తంగా 2 లక్షలకు పైగా జనగణన గృహాలు లెక్కించారని అన్నారు. జనగణన మొదటి దశలో చేపట్టిన గృహ జాబితా, గృహాల లెక్కింపు కార్యక్రమం, 2027 ఫిబ్రవరిలో నిర్వహించనున్న జనాభా గణనకు ప్రాథమిక ఆధారంగా ఉపయోగపడుతుందని తెలిపారు. జనగణన కార్యక్రమాన్ని నిర్దేశిత గడువులో పూర్తి చేయడంలో సహకరించిన ఛార్జ్ అధికారులు, ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లు, వివిధ శాఖల అధికారులు, సిబ్బందిని జిల్లా కలెక్టర్ అభినందించారు.

అందుబాటులో వైద్యం అందించాలి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సిరిసిల్ల సుందరయ్య నగర్ లోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్ సీ)లో జిల్లా కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపీ, వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ తనిఖీ చేశారు. ఏ ఎన్ సీ నమోదు, ఎన్ సీడీ స్క్రీనింగ్ టెస్టులపై ఆరా తీశారు. వ్యాక్సిన్ గది, మందులు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని, ప్రభుత్వ వైద్యశాలల్లోనే ప్రసవాలు, చికిత్స పొందేలా వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రత పై వివరించాలని పేర్కొన్నారు. సబ్ సెంటర్ లలో మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఎన్ సీడీ స్క్రీనింగ్ టెస్టులు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

సిరిసిల్ల టౌన్ 2 విద్యుత్ ఏఈ గా మహేష్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



సిరిసిల్ల టౌన్ 2 విద్యుత్ ఏఈ గా మహేష్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన విద్యుత్ ఏఈ ప్రవంతి బదిలీపై వేములవాడ రూరల్ మండల ఏఈ గా వెళ్లగా, చందుర్తి మండలంలో ఏఈ గా పనిచేసిన మహేష్ సిరిసిల్ల టౌన్ 2 ఏఈ గా బదిలీ పై వచ్చారు. ఈ సందర్భంగా వారికి సిరిసిల్ల టౌన్ ఏడీఈ రఘునాథ్ , సిబ్బంది అభినందనలు తెలిపారు.

ప్రధాన మంత్రి మోడీ 12 ఏళ్ల పాలనపై రామాలయంలో బిజెపి నేతలు పూజలు.

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.



.భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 4399 రోజుల పాలనను హర్షిస్తూ తంగళ్ళపల్లి మండల బిజెపి నేతలు రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఏకధాటిగా మూడుసార్లు ప్రధానమంత్రి, రెండు సార్లు ముఖ్యమంత్రిగా ప్రజాసేవలో నిరంతరం కొనసాగుతూ దేశ ప్రజల సంక్షేమం, దేశాభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతున్న నరేంద్ర మోడీ ఆయురారోగ్యాలతో, దీర్ఘాయుష్షుతో ఉండాలని బిజెపి నాయకులు పూజలు చేశారు. మరింత కాలం దేశానికి సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ జూకంటి అఖిల్, మండల ప్రధాన కార్యదర్శి ఇటికల రాజు, వార్డ్ మెంబర్ జిందం సంతోష్, చింతల్తన సర్పంచ్ గుర్రం అనసూర్య మహేందర్, జంగం కిషన్, కర్నె గణేష్ తదితరులు పాల్గొన్నారు..

ఇంటర్ సప్లమెంటరీలో విద్యార్థుల ఆదర్శం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

గురువారం విడుదలైన అడ్వాన్స్ సప్లీమెంటరీ మరియు ఇంప్రూమెంట్ ఫలితాలలో రహీంఖాన్ పేట ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపాల్ గంగాధర్ తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 89 శాతం మరియు ద్వితీయ సంవత్సరంలో 98 శాతం ఉత్తీర్ణత సాధించారని అన్నారు. విద్యార్థులకు వేసవిలో ప్రత్యేక తరగతులు నిర్వహించి ఈ ఘనత సాధించేలా కృషి చేసిన కాలేజీ లెక్చరర్ లకు ఆయన అభినందనలు తెలిపారు.

సిరిసిల్ల వార్త

మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



ఇల్లంతకుంట మండలంలోని వ పల్లి గ్రామాలలో ఇటీవల అనా రోగ్యంతో మరణించిన కుటుం బాలను మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ గురువారం పరా మర్శి ంచారు.వల్లం వ ట్ల లో వ న్ వ ర్తి చంద్రయ్య,ప్రభుదాస్, లింగంపెల్లి ఎల్లవ్వ మరణించగా కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యాన్ని కల్పించారు. కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని సూచించారు. అనంతరం సెస్ చైర్మన్ చిక్కాల రామారావు కుమారుడు ఇటీవల మరణించగా సిరిసిల్లలో కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, సెస్ డైరెక్టర్ మల్లుగారి రవీందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పల్లె నర్సింహారెడ్డి, ఉప సర్పంచ్ వంశీ, నాయకులు వెంకట నర్సింహా రెడ్డి, రమేష్, మల్లేశం, మహేందర్, భాస్కర్, వినయ్, ప్రశాంత్, సమ్మెందర్, నాగరాజు, ముత్తయ్య, నరేష్, ఆంజనేయులు, రామకృష్ణ పాల్గొన్నారు

త్వరితగతిన ధాన్యం తూకం జరిగేలా చర్యలు చేపట్టాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

వర్షాకాలం ఆరంభమైన వేళ ధాన్యం తూకంలో ఆలస్యం చేయవద్దని డిఆర్డిఓ లక్ష్మీనారాయణ నిర్వాహకులకు సూచించారు. మండలములోని దాచారం, పెద్దలింగాపూర్ గ్రామాలలో ఉన్న కొనుగోలు కేంద్రాలను గురువారం పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అదనపు హమాలీలతో తూకం వేయించి కొనుగోలు వేగవంతం చేయాలన్నారు. రెండు రోజుల్లో కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని పూర్తిగా తూకం వేసి ముగించాలని ఆదేశించారు. అనంతరం మండల పరిషత్ మరియు మండల సమాఖ్య కార్యాలయాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో అదనపు డిఆర్డిఓ శ్రీనివాస్, ఏపిఎం కుమారస్వామి, సీసీ రామచంద్రం, కమిటీ సభ్యులు వివోఏలు, రైతులు, హమాలీలు పాల్గొన్నారు

మూత్రశాలలో చెత్త తొలగింపు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని మూత్రశాల వద్ద పేరుకుపోయిన మద్యం ఖాళీ బాటిళ్లు, ప్లాస్టిక్ వ్యర్థాలను గ్రామ పంచాయతీ సిబ్బంది గురువారం తొలగించారు. బస్ స్టాండ్ ఆవరణలో ఉన్న మూత్రశాల చెత్త చేదారముతో ఉన్న స్థితిని గమనించిన గ్రామ సర్పంచ్ రాజు ఆదేశాల మేరకు సఫాయి కార్మికులు శుభ్రం చేశారు. శుభ్రం చేయడంతో పాటు గోడలకు రంగులు వేయించి పరిశుభ్ర వాతావరణాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో సఫాయి కార్మికులు, గ్రామ పెద్దలు, స్థానికులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలలో విద్యను సద్వినియోగించుకోండి

ముస్తాబాద్ ప్రభాత వార్త:

ముస్తాబాద్ మండల కేంద్రములో వున్నటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రతి సంవత్సరం విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గుతుందని ముస్తాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఐలయ్య అన్నారు. కళాశాలలో మంచి విద్యను అందిస్తున్నప్పటికీ ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు ప్రభుత్వ కళాశాలను సద్వినియోగించుకోవాలని తెలిపారు. దుర ప్రాంతాలకు వెళ్లి చదువుకునే బదులుగా దగ్గరలో వున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల కు రావాల్సిందిగా కోరుతున్నామని, ఒక్కసారి కలశాలకు విచ్చేసి చూడండి ఉత్తమ ఫలితాలతో తిరిగి పంపిస్తా అని ఐలయ్య అన్నారు

చివరి దశ ధాన్యం కొనుగోళ్లను త్వరగా పూర్తి చేయాలి

కలెక్టర్ బి. సత్యప్రసాద్

బీర్ పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లాలో చివరి దశలో ఉన్న వరి ధాన్యం కొనుగోళ్ల సేకరణ ప్రక్రియ పర్యవేక్షణలో భాగంగా బీర్ పూర్ మండల కేంద్రం, నరసింహుల పల్లి గ్రామాల్లో వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూకొనుగోలు కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యాన్ని వెంటనే ఆలస్యం లేకుండా తూకం వేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, వేగంగా నిర్వహించాలని సూచించారు.ధాన్యం తూకం, నిల్వ మరియు రవాణా ప్రక్రియల్లో ఎటువంటి నిరక్ష్యం ఉండకూడదని, రైతులకు సమగ్ర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. అదేవిధంగా ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డాటా ఎంట్రీ ఆన్లైన్ చేసి రైతులకు ఖాతాలో డబ్బులు జమ అయ్యే విధంగా చుడాలని అన్నారు. అదేవిధంగా మిల్లుల వద్ద త్వరగా అన్లోడింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను త్వరగా పూర్తి చేయడంతో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. అలాగే రైతులు విక్రయించిన ధాన్యం సకాలంలో మిల్లులకు చేరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అకాల వర్షాలు ఉన్నందున కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం కొనుగోలు చేసి వెను వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు.వర్షాలకు కొనుగోలు చేసిన ధాన్యం తడవకుండా తగిన చర్యలు తీసుకోవాలని టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.ఈ పరిశీలనలో జగిత్యాల ఆర్.డి.వో మధుసూదన్, తహసిల్దార్ సుజాత, ఎంపిడివో భీమేష్,ఎంపివో మధు సుధాన్, సివిల్ సప్లై అధికారులు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన మున్సిపల్ చైర్ పర్సన్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలోని 49, 22వ వార్డులలో నిర్వహించిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లతో కలిసి మున్సిపల్ చైర్పర్సన్ మహిళలకు చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మహిళలకు పరిశుభ్రమైన జగిత్యాల లక్ష్యంగా ఇంటి వద్ద ఉత్పత్తి అయ్యే తడి చెత్త, పొడి చెత్తను తప్పనిసరిగా వేర్వేరుగా సేకరించి మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని అవగాహన కల్పించారు. చెత్తను వేరు చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు పట్టణ పరిశుభ్రత మెరుగుపడుతుందని తెలిపారు. ప్రతి కుటుంబం చెత్త నిర్వహణలో బాధ్యతగా వ్యవహరించాలని, పరిశుభ్రమైన జగిత్యాల నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు.అలాగే రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, కూలర్లు, నీటి పాత్రల్లో నిల్వ నీరు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. దోమల వ్యాప్తిని నివారించడం ద్వారా డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులను అరికట్టవచ్చని పేర్కొన్నారు. పారిశుద్ధంపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని నెలకొల్పాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు సిరిపురం శ్రీలత శ్రీనివాస్, అరవ లక్ష్మీ, వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది మరియు మహిళలు పాల్గొన్నారు.

ఆహార కల్తీ అరికట్టడానికి కృషి చేయాలి

-దక్షిణాది రాష్ట్రాల సమన్వయ సమితి అధ్యక్షుడు పల్లెపాడు దామోదర్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్రంలో ఆహార కల్తీ అరికట్టడానికి కృషి చేయాలని దక్షిణాది రాష్ట్రాల సమన్వయ సమితి అధ్యక్షుడు పల్లెపాడు దామోదర్ కోరారు. గురువారం జగిత్యాలలో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆహార కల్తీ నిరోధక శాఖ అధికారులు, వినియోగదారుల ప్రతినిధుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుల్లో చైతన్యం లేని కారణంగా నిరంతరం ఆహార కల్తీ విచ్చలవిడిగా పెరిగిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆహార కల్తీ చట్టాలు ఆయా చట్టాలకు రోజురోజుకు జరిగిన సవరణలు పట్ల వినియోగదారుల ప్రతినిధులు అధికారులతో కలిసి ముమ్మరంగా చైతన్య కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని దామోదర్ పేర్కొన్నారు. ఆహార కల్తీ ఎక్కువ శాతం వంట నూనెలు, కారంపొడి, మసాలా దినుసుల్లో జరుగుతున్నదని, బహుళ జాతి సంస్థలు కూడా అనుచిత వ్యాపార పద్ధతుల్లో కల్తీ ఆహార పదార్థాలను వినియోగదారులకు అంటగడుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వినియోగదారుల మండలి జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు మాట్లాడుతూ బహుళ జాతి వ్యాపార సంస్థలైన వివిధషాపింగ్ మాల్స్, ఉచిత బహుమతులతో, డిస్కౌంట్లతో వినియోగదారులను తప్పుదోవ పట్టిస్తున్నారని తెలిపారు. ఒకటి కొంటే మరొకటి ఉచితం అని, కారంపొడి ప్యాకెట్లు, అల్లం పేస్టు, పసుపు ప్యాకెట్లను అంటగట్టడంపై వినియోగదారుల కోర్టులలో ఫిర్యాదులను నమోదు చేస్తున్నట్లు సాంబరాజు చక్రపాణి తెలిపారు. సమావేశంలో పాల్గొన్న నిజామాబాద్ వినియోగదారుల సంక్షేమ సమితి రాష్ట్ర కార్యదర్శులు సందు ప్రవీణ్, మహదేవుని శ్రీనివాసు, మహదేవుని గణేశ్ లు ఆన్ లైన్ ఫుడ్ సంస్థల ఆహార కల్తీ పట్ల జాగ్రత్తగా ఉండాలని వినియోగదారులకు సూచించారు. అనంతరం ఉమ్మడి కరీంనగర్ జిల్లాల అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ ఖలీల్, కరీంనగర్, రంగారెడ్డి జిల్లా ఇన్స్పెక్టర్లు, సిరిసిల్ల జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ అనూశ, జగిత్యాల జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ అనూశ, ఇతర అధికారులకు వినియోగదారుల ప్రతినిధులు ఆయా ప్రాంతాల సమస్యలను తెలిపారు.

ధాన్యం కొనుగోలులో ఎలాంటి అవినీతి జరగలేదు

నిరాధార ఆరోపణలు మానుకోవాలి

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గాజంగి నందయ్య



జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:ధాన్యం కొనుగోలులో ఎలాంటి అవినీతి జరగలేదని ఆరోపణలు వాస్తవాలకు విరుద్ధమని, రైతులను అయోమ యానికి గురిచేసే విధంగా ప్రతిపక్ష నాయకులు వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గాజంగి నందయ్య విమర్శించారు. జగిత్యాల పట్టణంలోని మోతే పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరు ల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా నందయ్య మాట్లాడుతూ, మాజీ మంత్రులు జీవన్ రెడ్డి, కొప్పుల ఈశ్వర్ ఇటీవల వరి ధాన్యం కొనుగోళ్లలో రూ.107 కోట్ల నుంచి రూ.110 కోట్ల వరకు భారీ కుంభకోణం జరిగిందని ఆరోపించడం రాజకీయ దుష్ప్రచారంలో భాగమని అన్నారు. ఇలాంటి తీవ్రమైన ఆరోపణలు చేసే ముందు సరైన ఆధారాలు ప్రజల ముందు ఉంచాలని ఆయన డిమాండ్ చేశారు.ధాన్యం కొనుగోళ్లలో అవినీతి జరిగిందని చెబుతూ రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ను లక్ష్యంగా చేసుకోవడం వెనుక రాజకీయ ఉద్దేశ్యాలు ఉన్నాయని నందయ్య ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొప్పుల ఈశ్వర్ మంత్రిగా ఉన్న సమయంలో ఆయనపై కూడా అవినీతి ఆరోపణలు వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు.

జగిత్యాల వార్త



తుంగూరులో రికార్డు స్థాయిలో ముగిసిన వడ్ల కొనుగోళ్లు!

- హమాలీలకు ఘన సన్మానం
- ఆదర్శంగా నిలిచిన సర్పంచ్ రాజగోపాల్ రావు

బీర్‌పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని అతిపెద్ద గ్రామపంచాయతీ అయిన తుంగూరులో ఈ సంవత్సరం వడ్ల కొనుగోలు ప్రక్రియ అత్యంత వేగవంతంగా, విజయవంతంగా పూర్తయింది. గత ఏడాది కంటే భిన్నంగా, ఈసారి రికార్డు స్థాయిలో కొనుగోళ్లు ముగియడం వెనుక గ్రామ సర్పంచ్ రాజగోపాల్ రావు చూపిన చొరవ, నాయకత్వ పటిమపై రైతాంగం హర్షం వ్యక్తం చేస్తోంది.చాణక్య వ్యూహంతో అడ్డంకులు అధిగమించి..కేంద్రం ప్రారంభంలో తీవ్ర ఇబ్బందులు, రవాణా సమస్యలు ఎదురైనప్పటికీ సర్పంచ్ రాజగోపాల్ రావు వెనకడుగు వేయలేదు. నిత్యం అధికారులతో చర్చిస్తూ వడ్ల రవాణాకు లారీలను సమకూర్చారు. లారీల కొరత ఉన్న సమయంలో ప్రత్యామ్నాయంగా ట్రాక్టర్ల ద్వారా సంచులను వేగంగా తరలించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అకాల వర్షాలు ముంచెత్తడం, ఎన్నో విమర్శలు, ఆరోపణలు ఎదురైనప్పటికీ వాటన్నిటినీ తట్టుకుంటూ, విమర్శకుల నోరు మూయిస్తూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా ఆయన ముందుకు సాగారు. తన స్పష్టమైన మార్క్ పాలనతో నిజమైన "రైతు నాయకుడు" అనిపించుకున్నారు.హమాలీలకు ఘన సన్మానం – జిల్లాలోనే ప్రథమం:ధాన్యం తరలింపులో రాత్రింబవళ్లు శ్రమించిన హమాలీలను కొనుగోలు కేంద్రం చివరి రోజున సర్పంచ్ రాజగోపాల్ రావు ఘనంగా సత్కరించారు. వారికి మిఠాయిలు తినిపించి, శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఒక రైతు బిడ్డగా కష్టపడే హమాలీలను ఇంతలా గౌరవించడంతో రాజగోపాల్ రావు జిల్లాలోనే ఇతర సర్పంచ్లకు ఆదర్శంగా నిలిచారు. పిఎసిఎస్ చైర్మన్ ముప్పాల రామచంద్రారావు, ఉప సర్పంచ్ లింగన్న, కందనకుంట సర్పంచ్ నర్సయ్య, వార్డు మెంబర్లు రాజశేఖర్, తిరుపతి, లక్ష్మ ణ్, శ్రీనివాస్, మహేష్, శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి మల్లికార్జున్, జిపిఓ రఫిక్, సీఈఓ తిరుపతి, దోసరపు బుచ్చన్న, కిషన్, రాజు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

పెన్షనర్లకు సత్వర సేవలు అందిస్తాం

జిల్లా ట్రెజరీ అధికారి ఎస్.పద్మ

జగిత్యాల టౌన్ , ప్రభాతవార్త:

పెన్షనర్లకు, ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు సత్వర సేవలు అందిస్తామని జగిత్యాల జిల్లా ట్రెజరీ అధికారిణి ఎస్.పద్మ అన్నారు. జిల్లా ట్రెజరీ అధికారిణిగా ఎస్.పద్మ పదవీ భాద్యతలు స్వీకరించిన సందర్భంగా తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా శాఖ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా, డివిజన్, మండలాల పెన్షనర్ల, సీనియర్ సిటిజెన్స్ సంఘాల ప్రతినిధులు పుష్ప గుచ్చాలు, సంఘాల మెమోంటోలు అందించి ఆమెను పట్టు శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ట్రెజరీ అధికారి పద్మ మాట్లాడుతూ గతం లో టీఎన్జీవో, రెవిన్యూ ఉద్యోగుల నేతగా ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం, ప్రస్తుతం పెన్షన ర్ల రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షులుగా పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న హరి అశోక్ కుమార్ ను, వారి సంఘాల ప్రతినిధులను అభినందించారు.



మండల స్థాయి ముగ్గుల పోటీలు

సైదాపూర్, ప్రభాత వార్త:

సంతోషిమాత మండల సమాఖ్య వె-సైదాపూర్ మండల స్థాయి ముగ్గుల పోటీలు గురువారం జరిగాయి. ఈ సందర్భంగా మహిళలకు మంత్రి రాష్ట్ర



రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సతీమణి పొన్నం మంజుల గురువారం ఈ బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్, సంఘం పర్సన్ ఇంచార్జీ కొత్త తిరుపతి రెడ్డి, వైస్ చైర్మన్ రాజ్ కుమార్, స్థానిక తహశీల్దార్ శ్రీనివాస్ గౌడ్, ఎంపిడివో యాదగిరి, ఏపిఎం తిరుపతి, మండల సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు, అన్ని గ్రామాల సర్పంచులు, సిసిలు, వివోఏలు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

పిఏసిఎస్ మాజీ వైస్ చైర్మన్ కు మాతృవియోగం

సైదాపూర్, ప్రభాత వార్త:

సైదాపూర్ మండలంలోని వెన్నంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ వైస్ చైర్మన్, పర్సన్ ఇంచార్జీ డైరెక్టర్ గుండేటి శ్రీనివాస్ తల్లి గుండేటి వనిత మాజీ ఎంపిటిసి సభ్యులు అత్త గారైన గుండేటి కనుకమ్మ (70) అనే వృద్ధురాలు బుధవారం అర్ధరాత్రి తన స్వగృహం ఎక్లాస్‌పూర్



గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందారు. మృతురాలి భర్త మొగిలి ఐదు సంవత్సరాల క్రితం చనిపోయారు. మృతురాలికి ఒక్క కూతురు, ఇద్దరు కుమారులు, మనుమలు, మనుమరాలులు ఉన్నారు. మృతురాలు కనుకమ్మ మృతదేహానికి పిఏసిఎస్ పర్సన్ ఇంచార్జీ బిల్ల వెంకటరెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వెన్నంపల్లి పిఏసిఎస్ పర్సన్ ఇంచార్జీ బిల్ల వెంకటరెడ్డి, వెన్కేపల్లి సైదాపూర్ పర్సన్ ఇంచార్జీ కొత్త తిరుపతి రెడ్డి లతో పాటు మాజీ సర్పంచులు కొత్త రాజిరెడ్డి, పైడిమల్ల సుశీల తిరుపతి, మాజీ పిఏసిఎస్ పర్సన్ ఇంచార్జీ సారబుద్ల రాజిరెడ్డి, సంఘం సిఈవో చెల్మల్ల మల్లారెడ్డి, మొల్గూరి సంపత్, దొనపాటి రాంరెడ్డి, ఆరెపల్లి ఉప సర్పంచ్ వెంగల రవి, ఆయా గ్రామాల సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

సిబిఎఫ్‌సి సభ్యుడిగా సబ్బని రమేష్ నియామకం

-- నియామక పత్రం అందజేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సిబిఎఫ్‌సి) సభ్యుడిగా బిజెపి నాయకుడు సబ్బని రమేష్ నియమితులయ్యారు. ఈ మేరకు సిబిఎఫ్‌సి రీజనల్ ఆఫీసర్ డాక్టర్ రాహుల్ గౌలికర్ అధికారిక ఉత్తర్వులు జారీ చేయగా, గురువారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చేతుల మీదుగా రమేష్ తన నియామక పత్రాన్ని అందుకున్నారు. నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం చురుకుగా పనిచేసే రమేష్‌కు కేంద్ర స్థాయిలో కీలక పదవి దక్కడం పట్ల స్థానిక బిజెపి నాయకులు, కార్యకర్తలు తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. ఈ నియామకంతో హుజూరాబాద్‌కు తగిన గౌరవం దక్కిందని వారు కొనియాడారు. ఈ సందర్భంగా సబ్బని రమేష్ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో ఈ అవకాశం కల్పించిన కేంద్ర మంత్రి బండి సంజయ్‌తో పాటు జిల్లా పార్టీ నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనకప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించి, సంస్థ ప్రతిష్టను మరింత పెంచుతానని ఆయన స్పష్టం చేశారు.



నేడు జమ్మికుంటకు.. త్రిబుల్ షుటర్ హరీష్‌రావు రాక..

బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదుకు ఎమ్మెల్యే పిలుపు..

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:

రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ నూతనంగా చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కరీంనగర్ జిల్లా హుజురాబాద్ బిఆర్ఎస్ పార్టీ శాసనసభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్‌ల ఆధ్వర్యంలో శుక్రవారం జమ్మికుంట ఎంపిఆర్ గార్డెన్‌లో చేపట్టబోతున్న సభ్యత్వ నమోదు



కార్యక్రమానికి హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండలాల నుండి అధిక సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీ ప్రథమ, ద్వితీయ శ్రేణి నాయకులతో పాటు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమానికి రాష్ట్ర మాజీ మంత్రి, త్రిబుల్ షుటర్‌గా పేరు తెచ్చుకున్న తన్నీరు హరీష్‌రావు, రాష్ట్ర మాజీ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిలతో పాటు రాష్ట్ర టెక్నికల్ కార్పోరేషన్ చైర్మన్ చిరుమల్ల రాజేష్‌లు ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి సభ్యత్వ కార్యక్రమం నమోదు చేపట్టడం జరుగుతుందన్నారు. దీనితో పాటు (ఎస్ఐఆర్) ఓటర్ నమోదు ప్రక్రియపై ప్రత్యేక సూచనలు, పర్యవేక్షణ ప్రతి కార్యకర్త తెలుసుకోవల్సిన అంశాలపై సూచనలు ఇవ్వడం జరుగుతుందన్నారు. విధిగా ప్రతి బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుడు, సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, జెడ్పిటిసిలు, సింగిల్ విండో అధ్యక్షులు, కుల సంఘాల నాయకులు కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి పిలుపునిచ్చారు.

కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను ఘనంగా సన్మానించిన మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణానికి మున్సిపల్ ఎన్నికల అనంతరం రైతుల ప్రత్యేక కార్యక్రమానికి హాజరైన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్‌ను గురువారం జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్‌కుమార్ (దిలీప్), బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు చంద రాజు, కొలకాని రాజకుమారి, శీలం శ్రీనివాస్, బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. తాము ప్రజల ఆశీస్సులతో మొదటిసారిగా మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నిక కావడం జరిగిందని, జమ్మికుంట పట్టణ అభివృద్ధికి కేంద్ర మంత్రిగా, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులుగా సంపూర్ణ సహకారం అందించి అభివృద్ధికి తోడ్పాడాలని మున్సిపల్ చైర్మన్ దిలీప్ కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేసారు. జమ్మికుంట పట్టణ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని, జమ్మికుంట రైల్వే స్టేషన్‌ను ఆధునిక మోడల్ రైల్వేస్టేషన్‌గా తీర్చిదిద్దడంతో పాటు పలు ఎక్స్‌ప్రెస్ రైళు బండ్లను జమ్మికుంటలో హాల్టింగ్‌కు కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. జమ్మికుంట పట్టణాన్ని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడానికి తన వంతు సహకారం ఉంటుందని మంత్రి బండి సంజయ్ హామీ ఇవ్వడం పట్ల పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేసారు.



కరీంనగర్ వార్త



ప్రభుత్వ పాఠశాలల్లో నే మంచి విద్య లభిస్తుంది

ఎంఈఓ రాపెల్లి శ్రీనివాస్

మానకొండూర్, ప్రభాతవార్త :

ప్రభుత్వ పాఠశాలలో నే విద్యార్థులకు మంచి విద్య లభిస్తుందని, పేద ప్రజలు ప్రభుత్వ విద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని మానకొండూరు మండల విద్యాధికారి రాపెల్లి శ్రీనివాస్ కోరారు. గురువారం మానకొండూరు మండలంలోని లక్ష్మీ పూర్ గ్రామంలో వెల్ది గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట



కార్యక్రమంలో భాగంగా ఇంటింటా తిరుగుతూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలను చేర్పించాలని ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి రాపెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిదీ అన్నారు. ప్రభుత్వ పాఠశాల చదువుకునే విద్యార్థులకు మంచి విద్యతోపాటు క్రమశిక్షణ అందిస్తున్నామని తెలిపారు. తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలో చేర్పించి వారి ఫీజుల దోపిడీకి ఆర్థికంగా నష్టపోవద్దని సూచించారు. అనంతరం గ్రామ ఉపసర్పంచ్ రాపాక ప్రవీణ్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందన్నారు. తమ పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వ పాఠశాల చదువుకునే విద్యార్థుల ను ప్రోత్సహించే విధంగా ఇటీవల కేంద్ర మంత్రి బండి సంజయ్ సైకిలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, యూనిక్ పాషా, గ్రామస్తులు పాల్గొన్నారు.

డైరీ చైర్మెన్ ఎన్నికపై డైరెక్టర్ల నిరసన

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండలంలోని రేకొండ గ్రామ కరీంనగర్ డైరీ నూతన చైర్మన్ ఎన్నికలు గురువారం రోజున జరిగాయి. ఇట్టి ఎన్నికలపై ఇద్దరు డైరెక్టర్లు బోయిని అనిల్, చెంచల మొగిలి నిరసన వ్యక్తం చేశారు. వీరు మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుంచి చైర్మన్ గా మాకు అవకాశం ఇవ్వడం లేదని, చైర్మన్ గా ఉండడం మీ వల్ల కాదు, మీకు డైరీని నడిపే సత్తా లేదు అనే విధంగా కొంతమంది డైరెక్టర్లు తక్కువ చేసి కించపరిచే విధంగా మాట్లాడటం వల్ల మానసికంగా ఇబ్బంది పడి అక్కడి నుండి సంతకాలు చేయకుండానే వెను తిరిగి వచ్చేసినట్లు వారు తెలిపారు. ఈ లోగా చైర్మన్ ఎన్నిక వారే ఏకగ్రీవం చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది మాత్రమే గత కొన్నేళ్ల నుండి డైరీని వాళ్ళ ఆధీనం లోకి తీసుకొని నడుపుతున్నారని ఫలితంగా మాలాంటి వాళ్లపై కక్ష సాధిస్తున్నారని, పోటీలో ఉండకుండా గ్రూపులుగా ఏర్పడి చిన్న చూపు చూసి హేళన చేస్తున్నారని బోయిని అనిల్, చెంచల మొగిలి ఆరోపిస్తున్నారు. వీరి వెంట వీరయ్య, తిరుపతి ఉన్నారు.



సభ్యత్వ నమోదు సన్నహా క సమావేశా న్ని విజయవంతం చెయ్యండి.

వీణవంక, ప్రభాత వార్త:

నేడు జమ్మికుంట పట్టణంలోని ఎం పి ఆర్ గార్డెన్ లో బి ఆర్ ఎస్ హుజురాబాద్ నియోజక వర్గ సభ్యత్వ నమోదు సన్నాహక సమావేశం



నిర్వహించబ బడుతుందని,మాజీ ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి, మాజీ జడ్ పి టీసీ వనమాల సాధవరెడ్డి అన్నారు. గురు వారం వీణవంక మండల కేంద్రములో వారు బి ఆర్ ఎస్ నేత లతో కలిసి విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి ఇచిన హామీలు పూర్తి స్థాయి లో అమలు చేయలేదని,రైతులు యూరియా దొరక ఇబ్బందుర్కొంటున్నారని విమర్శించారు సమావేశము ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి,ఆధ్వర్యములో కొనసాగుతుందని,దీనికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి హరీష్ రావు హాజరవుతున్నందున ,మండలంలోని బి ఆర్ ఎస్ ప్రజా ప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

యూనియన్ బ్యాంకు సేవలు.

యాభై ఏళ్లుగా ఈ ప్రాంత ప్రజలకు వరంగా మారాయి..

వ్యాపారులు, రైతులు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా జమ్మికుంట వ్యాపార కేంద్రంలో (నాటి ఆంధ్రాబ్యాంక్) నేటి యూనియన్ బ్యాంక్ జమ్మికుంట పట్టణంతో పాటు సుమారు 100గ్రామాల చిన్న, సన్నకారు రైతాంగంతో పాటు, చిరువ్యాపారులకు, కాటన్ పరిశ్రమలకు, రైస్ మిల్లర్స్‌కు వ్యాపార వరంగా 50ఏళ్లుగా బ్యాంకు చేయుతనిస్తున్న తీరు ఈ ప్రాంత ప్రజానికానికి యాభై ఏళ్లుగా వరంగా మారిందని కరీంనగర్ జిల్లా యూనియన్ బ్యాంక్ ఎజిఎం కృష్ణమాచారి కొనియాడారు. బుధవారం రాత్రి బ్యాంక్ 50వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా యూనియన్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బ్యాంక్ ఆవరణలో జరిగిన పంచాషత్ వేడుకలలో కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎజిఎం కృష్ణమాచారి మాట్లాడుతూ బ్యాంక్ సుమారు 8వేల మంది ఖాతాదారులకు ప్రత్యేక్షంగా, పరోక్షంగా అందిస్తున్న సేవల తీరును ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా హాజరైన జమ్మికుంట పట్టణ ప్రముఖ వ్యాపారులు బచ్చు వీరలింగం, బచ్చు భాస్కర్, ముక్క శివకుమార్‌లు మాట్లాడుతూ యాభై వసంతాలుగా బ్యాంకు ఈ ప్రాంత వేలాది మంది ఖాతాదారులకు అందిస్తున్న సేవలు అంత ఇంత కాదని వారు కొనియాడారు. కేంద్ర ప్రభుత్వ ఆధేశాలు, ఆర్‌బిఐ నిబంధనలకు లోబడి ఈ ప్రాంత రైతాంగానికి క్రాఫ్ లోన్లు, మహిళా స్వశక్తి సంఘాలకు ఋణాలు అందించడం, చిరువ్యాపారులకు చేయుతనివ్వడంతో పాటు జమ్మికుంట ప్రాంతంలో కాటన్, జిన్నింగ్ పరిశ్రమ రైస్ మిల్లులకు బ్యాంక్ ఋణాలు ఇవ్వడం, ఓసిసిలు అందించడంతో ఈ ప్రాంత కాటన్ రైస్ మిల్లుల పరిశ్రమలు దినదినంగా అభివృద్ధి చెంది పలు విధాలుగా ప్రత్యేక్షంగా, పరోక్షంగా ఈప్రాంతంలో వేలాది కార్మిక కుటుంబాలకు ఉపాధి అందించడం తమకు సంతృప్తిగా ఉందని, యూనియన్ బ్యాంకు అందిస్తున్న ఆర్థిక సహాకారం వల్లనే పరిశ్రమలు ఎంతో అభివృద్ధి చెందాయని వ్యాపారులు వీరలింగం, భాస్కర్, ముక్క శివకుమార్‌లు కొనియాడారు. ఈ బ్యాంక్ రానున్న జమ్మికుంట ప్రాంత అభివృద్ధికి మరింత చేయుతనివ్వాలని, వ్యవసాయ రంగానికి, వ్యాపార రంగానికి పెద్దపీట వేయాలని వారు ఎజిఎంకు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారులు ముక్క శ్రీనివాస్, ఆకుల రాజయ్య, ముక్క జితేందర్ గుప్తా, రావికంటి బాబయ్య, చంద శివకుమార్‌లతో పాటు బ్యాంక్ ఆర్ఓ కేమ్‌చంద్, పలువురు వ్యాపారులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.



మున్సిపల్ కార్మిక నాయకుడిగా కొలుగూరి తిరుపతి...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

జమ్మికుంట మున్సిపాలిటీలో పారిశుద్ధ కార్మికులు గురువారం తమ నూతన కార్యవర్గాన్ని ఓటింగ్ ద్వారా ఎన్నుకున్నారు. తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ అసోసియేషన్ సిఐటియు అనుబంధ సంస్థ నూతన కమిటీని గురువారం ఎన్నుకోగా అధ్యక్షులుగా కొలుగూరి తిరుపతి ప్రధాన కార్యదర్శిగా గంగారపు శ్రీనివాస్ ఎన్నికయ్యారు. పాత



మున్సిపల్ కార్యాలయంలో ఓటింగ్ కార్యక్రమం నిర్వహించగా 150 మంది కార్మికులను 103 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో కొలుగూరి తిరుపతి కి 79 ఓట్లు పడగా గుల్లి సమ్మయ్య కు 33 ఓట్లు వచ్చాయి. దీంతో తిరుపతి విజయం సాధించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన తిరుపతి మాట్లాడుతూ, నాపై నమ్మకంతో అత్యధిక ఓట్లు వేసి గెలిపించిన కార్మికులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానని మీరు నాపై ఉంచిన నమ్మకాన్ని కాపాడుకుంటూ కార్మికుల కష్టాల్లో అండగా ఉంటానని తెలిపారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఉపాధ్యక్షులుగా మోతే రమేష్, సహాయ కార్యదర్శిగా రెంటాల రఘుపతి కోశాధికారిగా దూడపాక రాజేశం ఆర్గనైజేషన్ కార్యదర్శిగా కొలుగూరి రాజేష్ గాజుల తిరుపతి చిలుక రంజిత్ ముఖ్య సలహాదారులుగా దొడ్డే రాజేందర్ దొడ్డే రాజు లను నియమించారు. కమిటీ సభ్యులుగా వడ్లూరి సరోజన సోమిడి పద్మ గుల్లి సరోజన సోదరి అనంత చెరుకు రాజేశ్వరి అంబాల సమ్మమ్మ ఆకునూరి రమేష్ దొడ్డే సుమన్ కవంపల్లి సంపత్ అంబాలశివ మాతంగి సంపత్ గుల్లి సురేష్ దొడ్డే రాములు పాతకాల శ్రీనివాస్ బోళ్ళ అఖిల్ కొండ్ర శ్యామ్ లను నియమించినట్లు వారు ఒక ప్రకటనలో తెలిపారు.

పోగొట్టుకున్న ఫోన్‌ను తిరిగి బాధితునికి అందజేసిన జమ్మికుంట పోలీసులు...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:



జమ్మికుంట పట్టణంలోని శాలవాడకు చెందిన లింగాల రమేష్, తండ్రి భద్రయ్య తన మొబైల్ ఫోన్‌ను పోగొట్టుకున్నారు.బాధితుడు జమ్మికుంట పోలీసులకు ఫిర్యాదు చేయగా జమ్మికుంట పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్‌ను గుర్తించి రికవరీ చేశారు. అనంతరం పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను బాధితుడైన లింగాల రమేష్‌కు తిరిగి అప్పగించారు.ఈ సందర్భంగా బాధితుడు జమ్మికుంట సీఐ రామకృష్ణ గౌడ్ కు, పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

కరీంనగర్ జోనల్ ఎథిక్స్ కమిటీ చైర్మన్ గా ప్రభాకర్ రెడ్డి.

వీణవంక , ప్రభాత వార్త:

కరీంనగర్ ఉమ్మడి జిల్లా జోనల్ ఎథిక్స్ కమిటీ చైర్మన్ వీణవంక మండలము ఘనముక్కుల గ్రామ ఆర్ ఎం పి వైద్యుడు కంకణాల ప్రభాకర్ రెడ్డి గురువారం నియామిథులయ్యారు. నా నియామకానికి కృషిచేసిన జోనల్ అధ్యక్షుడు దొంతుల మనోహర్,జోనల్ ప్రధాన కార్యదర్శి నరసింహారాజు,జోనల్ కమిటీల్లో వివిధ హోదాల్లో ఉన్న నాయకులందరికీ ప్రభాకర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



హుజూరాబాద్ వార్త



ఇచ్చిన హామీలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం..

రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డిమాండ్...

ఇల్లందుకుంట, ప్రభాతవార్త :

రైతు భరోసా నిధులు చెల్లించకుండా, రాష్ట్రంలో అధికారం చేపట్టేందుకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో రాము మాట్లాడుతూ వర్షాకాలం



వ్యవసాయ సీజన్ ప్రారంభమైనప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు హామీ ఇచ్చిన రైతు భరోసా నిధులను ఇప్పటివరకు విడుదల చేయకపోవడం రైతాంగాన్ని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని పేర్కొన్నారు. రైతులు ప్రస్తుతం విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు కొనుగోలు చేసే కీలక సమయంలో ఉన్నారని, రైతు భరోసా నిధులు అందకపోవడంతో సాగు పనులు ఆలస్యమవుతున్నాయని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరానికి ..15,000 రైతు భరోసా అందజేస్తామని హామీ ఇచ్చిందని, అయితే ఆ హామీని పూర్తిస్థాయిలో అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతుల ఖాతాల్లో ఎకరానికి ..15,000 చొప్పున రైతు భరోసా నిధులను జమ చేయాలని, వ్యవసాయానికి అవసరమైన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. రైతాంగానికి ఇచ్చిన హామీలన్నింటినీ తక్షణమే అమలు చేయాలని కోరారు. రైతాంగ సమస్యలను పరిష్కరించకపోతే తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

బడిబాటలో ఉపాధ్యాయులు...

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:

హుజూరాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఉపాధ్యాయులు గురువారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఉపాధ్యాయ బృందం రెండు విభాగాలుగా విడిపోయి ఒక విభాగం వారు విలాసాగర్ గ్రామంలో మరొక విభాగం వారు సైదాబాద్ గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బడి ఈడు వయసున్న పిల్లలందరినీ జడ్.పి.హెచ్.ఎస్ కోరపల్లి పాఠశాలకు పంపించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ, సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేసి వివరించారు. ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్య అందుతుందని, ఉచిత మధ్యాహ్న భోజనము, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత నోటు పుస్తకాలు, ఉచితంగా అమ్మాయిలకు ఆత్మస్థైర్యాన్ని పెంపొందించేందుకు కరాటే శిక్షణ, ఆటలలో శిక్షణ మరెన్నో కార్యక్రమాలు ఉచితంగా అందుతున్నాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేతిరి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పి. రాజయ్య, పెండెం శ్రీనివాస్ ,ఆవాల నరహరి, పి.రాజు, సి. రవి కాంత్ రాజు, విజేందర్ రెడ్డి మరియు క్రాఫ్ట్ ఇన్స్ పెక్టర్ శ్రీమాన్ తదితరులు పాల్గొన్నారు.



ధరలను తగ్గించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాం

సీపీఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎరవెల్లి ముత్యంరావు

కేంద్ర బీజేపీ ప్రభుత్వ మొండివైఖరిపై సీపీఐఎం నిరసన

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ధరలను తగ్గించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని సీపీఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎరవెల్లి ముత్యంరావు హెచ్చరించారు. గురువారం పెద్దపల్లి బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద సీపీఐఎం పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర బీజేపీ ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలకు వ్యతిరేకంగా ప్లకార్డులతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సీపీఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సామాన్య, మధ్యతరగతి ప్రజల నడ్డి విరుస్తూ అడ్డూఅదుపూ లేకుండా పెట్రోల్, డీజిల్, వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరలను పెంచుతోందని, వాటిని తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు అనుకూలంగా ఉన్నా, కేంద్రం అదనపు పన్నులు, సెస్సులతో ప్రజలపై భారం మోపడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా నిరసనకారులు ప్లకార్డులు ప్రదర్శించారు. పెట్రోల్, డీజిల్ ధరల పెంపు వల్ల రవాణా ఖర్చులు పెరిగి, కూరగాయలు, నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటాయని ఆవేదన



చెందారు. వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరల పెంపుతో హోటల్ రంగ నిర్వాహకులు, క్యాటరింగ్ వ్యాపారులు, చిన్న తరహా వీధి వ్యాపారులు నష్టాల్లో కూరుకుపోయి ఉపాధి కోల్పోయే స్థితికి వచ్చారన్నారు. పెంచిన ధరలపై ఎక్సైజ్ సుంకం, అదనపు సెస్సులను వెంటనే రద్దు చేయాలని, వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించి చిన్న వ్యాపారాలను, హోటల్ కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇంధన ధరలను జీఎస్టీ పరిధిలోకి తెచ్చి శాశ్వత ఉపశమనం ఇవ్వాలన్నారు. కేంద్రం మొండివైఖరి వీడకపోతే ప్రజలను, కార్మిక వర్గాలను సమీకరించి పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐఎం జిల్లా కమిటీ సభ్యులు కల్లేపల్లి అశోక్, సీపెల్లి రవీందర్, జి జ్యోతి, మండల కమిటీ సభ్యులు మోదం పల్లి శ్రావణ్, ఆది కృష్ణ, కుమ్మరి నవీన్ పాల్గొన్నారు.

పోచమ్మ తల్లి చల్లని చూపుతో గ్రామం సస్యశ్యామలంగా ఉండాలి

రాగినేడు సర్పంచ్ సోమకుమార్

రాగినేడులో వైభవోపేతంగా పోచమ్మ బోనాలు

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:



పోచమ్మ తల్లి చల్లని చూపుతో గ్రామం సస్యశ్యామలం కావాలి అని రాగినేడు సర్పంచ్ సోమకుమార్ వేడుకున్నారు. గురువారం పెద్దపల్లి మండలం రాగినేడు గ్రామంలో గ్రామ దేవత అయిన పోచమ్మ తల్లికి మున్నూరు కాపు కులస్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా బోనాల సమర్పణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఏటా ఆనవాయితీగా వస్తున్న సంప్రదాయాన్ని అనుసరిస్తూ, ఈ సంవత్సరం కూడా మున్నూరు కాపు కుల బాంధవులంతా కలిసికట్టుగా ఈ వేడుకను జరుపుకున్నారు. ఉదయం నుంచే మున్నూరు కాపు కులస్తుల ఇళ్లలో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు ఎంతో నిష్ఠతో కొత్త కుండలలో బోనం వండి, వాటిని వేప ఆకులు, పసుపు, కుంకుమలతో అందంగా అలంకరించారు. అనంతరం తలపై బోనాలతో, పోచమ్మను మెప్పించే పంబాలోల్లు, డప్పు చప్పుళ్ల నడుమ ఊరేగింపుగా పోచమ్మ తల్లి ఆలయానికి తరలివచ్చారు. ఈ వేడుకల్లో గ్రామ సర్పంచ్ సోమకుమార్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోచమ్మ తల్లి చల్లని చూపుతో రాగినేడు గ్రామ ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. గ్రామం సస్యశ్యామలంగా వర్ధిల్లాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని అమ్మవారిని వేడుకున్నట్లు గ్రామ సర్పంచ్ సోమకుమార్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ వేడుకల్లో మున్నూరు కాపు కులస్తులు, మహిళలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చొరవతో ఇబ్బందుల్లేకుండా ధాన్యం కొనుగోళ్లు

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణారావుకు ఘన సన్మానం

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

పెద్దపల్లి నియోజకవర్గంలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విజయవంతంగా నిర్వహించినందుకు ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావును సుల్తానాబాద్ ప్రాంత రైతులు ఘనంగా సన్మానించారు. పెద్దపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో రైతులు, రైతు ప్రతినిధులు ఎమ్మెల్యేకు శాలువా కప్పి, పూలమాలలు వేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రైతు నాయకులు మాట్లాడుతూ.. గత రెండు నెలలుగా కొనసాగిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఎమ్మెల్యే విజయరమణారావు స్వయంగా పర్యవేక్షి స్తూ రైతులకు ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారని కొనియాడారు. ఐకేపీ కేంద్రాల ఇన్‌చార్జిలు, హమాలీలు, లారీ యజమానులు, రైస్‌మిల్లర్లు, సంబంధిత అధికారులతో నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ కొనుగోళ్లను సజావుగా సాగించారని తెలిపారు. ఎమ్మెల్యే చొరవతో రైతులతో పాటు ధాన్యం సేకరణకు సంబంధించిన కూలీలు, ఇతర అనుబంధ వర్గాలకు కూడా ఎలాంటి ఇబ్బందులు కలగలేదని పేర్కొన్నారు.



పెద్దపల్లి నియోజకవర్గంలో అమలు చేసిన ధాన్యం కొనుగోలు విధానం రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచిందని రైతులు అభిప్రాయపడ్డారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావుకు రైతాంగం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని రైతు నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు గెల్లు కొమురయ్య, పల్లె నల్ల ముత్యాలు, జునగరి భూమయ్య, గిర్గుల ప్రభాకర్, మ్యారవేణి లక్ష్మ య్య, జునగరి చంద్రయ్యతో పాటు సహకార సంఘాల అధ్యక్షులు, మార్కెట్ కమిటీ ఛైర్మన్లు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

హోమ్ బేస్డ్ కేర్ గివర్ ఉద్యోగాల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఇజ్రాయెల్ దేశంలో హోమ్ బేస్డ్ కేర్ గివర్ ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పెద్దపల్లి జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇజ్రాయెల్‌లో హోమ్ బేస్డ్ కేర్ గివర్ ఉద్యోగాలకు డిమాండ్ ఉందని, మొత్తం 3500 ఖాళీలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఇందులో 90 శాతం మహిళలకు, 10 శాతం పురుషులకు కేటాయించినట్లు తెలిపారు. ఎఎనఎం / జి ఎన్ ఎం / ఎంపిహెచ్‌డబ్ల్యూ / డిప్లొమా ఇన్ పేషెంట్ కేర్ / బి.ఎస్సీ నర్సింగ్ విద్యార్హత కలిగి, 25 నుండి 45 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని, ప్రభుత్వం నుండి గుర్తింపు పొందిన భారతీయ అధికార సంస్థ ద్వారా గుర్తింపు పొందిన నర్సింగ్ డిప్లొమా నుంచి శిక్షణ పొంది ఉండాలని, కనీసం 2 సంవత్సరాల నర్సింగ్ అనుభవం, ఇంగ్లీష్ భాషా ప్రాథమిక పరిజ్ఞానం తప్పనిసరి అని, ?ఎంపికైన వారికి నెలకు సుమారు 5880.02 ఎనఐఎస్, 2000 యు ఎస్ డి, 193,000 వేతనం రెండు సంవత్సరాల ఒప్పందం కాలంతో ఉద్యోగ అవకాశాలు కల్పించబడుతుందని, ఆసక్తి గల అభ్యర్థులు మరింత సమాచారం కోసం 9440052081, 9440051763, 9440052592, 9440049645 నంబర్లలో సంప్రదించాలని, మెయిల్ ఐడికి పంపవల సిందిగా జిల్లా ఉపాధి కల్పన అధికారి ఆ ప్రకటనలు పేర్కొన్నారు.



జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్‌కు శుభాకాంక్షలు తెలిపిన బొంకూరి సురేందర్

-బదిలీ రద్దు చేస్తూ ఇక్కడే కొనసాగించడం పట్ల హర్షం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.శ్రీధర్‌కు మాదిగ శక్తి వ్యవస్థాపకులు బొంకూరి సురేందర్ సన్ని మాదిగ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీలలో భాగంగా ప్రభుత్వ సూపరింటెండెంట్ డాక్టర్ కె.శ్రీధర్ కమలాపూర్ కమ్యునిటీ హెల్త్ సెంటర్‌కు బదిలీ అయ్యారు. అయితే ప్రభుత్వం ఆ బదిలీని రద్దు చేస్తూ పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, సుల్తానాబాద్ ఆసుపత్రికి సూపరింటెండెంట్‌గా అదే స్థానంలో కొనసాగిస్తూ పోస్టింగ్ ఇచ్చింది. దీంతో ఇక్కడే కొనసాగనున్న సందర్భంగా సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్‌కు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగ శక్తి పెద్దపల్లి నియోజక వర్గ ఇన్‌చార్జి బొంకూరి రమేష్, మాదిగ శక్తి జిల్లా అధ్యక్షులు కల్లేపల్లి రవి, బొల్లు సదానందంలు పాల్గొన్నారు.

నిరుద్యోగ క్రైస్తవ యువతకు ఉపాధి ఆధారిత నైపుణ్య శిక్షణకు కార్యక్రమాలకు ప్రతిపాదనల ఆహ్వానం

జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి పి.నరేష్ కుమార్ నాయుడు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



తెలంగాణ ప్రభుత్వ మైనార్టీల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ క్రైస్తవ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను నిరుద్యోగ క్రైస్తవ యువతకు ఉపాధి ఆధారిత నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను నిర్వహించ నున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి పి.నరేష్ కుమార్ నాయుడు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో, టాస్క్ ఈజీఎ మఎమ్, మెప్మా , ఎనఎస్డీసీ, ఎనఐఎమఎసఎమఈ, ఇతర ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థలతో అనుబంధం కలిగి, ఉపాధి కల్పనలో అనుభవం ఉన్న శిక్షణ భాగస్వామ్య సంస్థలు తమ ప్రతిపాదనలను సమర్పించవలసిందిగా కోరడమైనది. శిక్షణ భాగస్వామ్య సంస్థలు జనరల్ డ్యూటీ అసిస్టెంట్, డ్రోన్ ఆపరేటర్, సైబర్ సెక్యూరిటీ, రూఫ్ టాప్ సోలార్ గ్రిడ్ జూనియర్ ఇంజనీర్, సాఫ్ట్‌వేర్ డెవలపర్ సర్వేసెస్, అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్, జనరేటివ్ / మెషిన్ లెర్నింగ్, మెడికల్ రిప్రజెంటేటివ్, పేమెంట్ రిలేషన్స్ అసోసియేట్, వీడియో ఎడిటింగ్ విత్ తి। టూల్స్, సైబర్ సెక్యూరిటీ అసోసియేట్, సోలార్ ఎలఈడి టెక్నీషియన్, అడ్వాన్స్డ్ బ్యూటీ థెరపీ, హౌస్ కీపింగ్, డేటా సైన్స్ ,అనలిటిక్స్, డ్రోన్ సర్వీస్ టెక్నీషియన్, గ్రాఫిక్ డిజైన్ విత్ ఏఐ టూల్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అసోసియేట్, ఎలక్ట్రిక్ వెహికల్ అసెంబ్లీ టెక్నీషియన్, ప్లంబర్ జనరల్, సోలార్ ప్యానెల్ ఇన్‌స్టలేషన్, హెల్త్ కేర్ అసిస్టెంట్ వంటి పలు కోర్సులలో శిక్షణ అందించడానికి దరఖాస్తు చేసుకోవచ్చు అని, ?ఆసక్తి గల శిక్షణ భాగస్వామ్య సంస్థలు తమ సంస్థ వివరాలు, ప్రభుత్వ/నైపుణ్యాభివృద్ధి సంస్థల అనుబంధ ధృవపత్రాలు, శిక్షకుల అర్హతలు, మాలిక సదుపాయాల వివరాలు, గతంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమాల సమాచారం, ప్లేస్‌మెంట్ రికార్డులను జతచేసి తమ ప్రతిపాదనలను జిల్లా మైనార్టీల సంక్షేమ అధికారి కార్యాలయం, పెద్దపల్లి వారికి సమర్పించాలని, అందిన ప్రతిపాదనలను పరిశీలించి, క్షేత్రస్థాయిలో తనిఖీ చేసిన అనంతరం అర్హత కలిగిన సంస్థలకు తెలంగాణ క్రైస్తవ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా పని ఆదేశాలు జారీ చేయబడతాయని, పూర్తి వివరాల కోసం కార్యాలయ పనివేళల్లో సంప్రదించాలని మైనారిటీ సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

భూపాలపట్నంలో పందుల బీభత్సం




చొప్పదండి,ప్రభాతవార్త:

మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామంలో గత కొంతకాలంగా విచ్చలవిడిగా పందుల పెంపకం దారులు రోడ్లపై వదిలిపెట్టడంతో పరిసర ప్రాంతాల్లోని రైతుల పంటల్లో దూరి తీవ్రస్థాయిలో ధ్వంసం చేస్తున్నాయి. పందుల స్వైర విహారంతోపాటు, పంటల ధ్వంసం విషయం, ఇంటి పరిసర ప్రాంతాలకు రావడంతో దుర్గంధం వెదజల్లుతుండడం విషయాలను గ్రామస్తులు గ్రామ అధికారుల దృష్టికి, మండల అధికారుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ అధికారులు మాత్రం పట్టించుకోకపోవడంతో అటు రైతులు ఇటు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి కావలసి వస్తుంది. పంటలను ధ్వంసం చేస్తుండడంతో రైతులు వాటి భారి నుండి రక్షించుకునేందుకు ఎన్ని కంచెలు ఏర్పాటు చేసుకున్న ఫలితం లేకుండా పోవడంతో రైతాంగం దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తుంది. ఇప్పటికైనా అధికారులు, గ్రామ సర్పంచ్, గ్రామ కార్యదర్శి చొరవ తీసుకొని పందుల పంటల విధ్వంసం నుండి కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సప్లిమెంటరీలో సత్తా చాటిన మోడల్ స్కూల్ విద్యార్థి



మల్యాల /ప్రభాత వార్త

మల్యాల మండలం నూకపల్లి మోడల్ స్కూల్ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థి సప్లమెంటరీ అడ్వాన్స్ పరీక్షల్లో మ్యాన నవ్య రాష్ట్రస్థాయి లో ఉత్తమ మార్కులు సాధించినట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఆదిత్య తెలిపారు, నవ్య 470/466 మార్కులతో రాష్ట్రస్థాయిలోనే అధిక ర్యాంకు సాధించడం పట్ల ఆయన అభినందించారు, కాగా ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ లో 100 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు లభించగా, మొదటి సంవత్సరం ఇంప్రూమెంట్, సప్లమెంటరీ పరీక్షలు రాసిన విద్యార్థులు కూడా 100 ఉత్తీర్ణత సాధించాలని ప్రిన్సిపాల్ వివరించారు,

రెండు రోజుల్లో మృతదేహాలు స్వదేశానికి

దుబాయ్‌లో ఎం.బ.సి అధికారులతో చొప్పదండి ఎమ్మెల్యే భేటీ

మల్యాల/ప్రభాతవా ర్త



దుబాయ్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జగిత్యాల జిల్లా చొప్పదండి నియోజకవర్గ వాసుల మృతదేహాలను స్వదేశానికి తరలించేందుకు దుబాయ్ వెళ్లిన చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా. మేడిపల్లి సత్యం నేడు ఉదయం దుబాయ్‌లోని ఎం.బ.సి అధికారులతో సమావేశమయ్యారు. మృతదేహాలను భారత్‌కు తరలించడంలో కొన్ని సాంకేతికపరమైన అంశాలు ఉన్నందున వాటిని రెండు రోజులలో పూర్తి చేసి మృతదేహాలను స్వదేశానికి పంపిస్తామని అధికారులు తెలిపినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడి రషీద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మల్యాల మండలంలోని ముత్యంపేటకు చెందిన సయ్యద్ గనుఎమ్మెల్యే పరామర్శించారు. ప్రమాద వివరాలను అడిగి తెలుసుకుని, తెలంగాణ ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. త్వరలోనే భారత్‌కు తిరిగి వచ్చేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వారికి తెలియజేశారు.

ఉపాధి హామీ పని వద్ద వ్యక్తి మృతి

రాముడుగు, ప్రభాతవార్త :



గ్రామానికి చెందిన మచ్చలచ్చయ్య ఎప్పటిలాగానే గురువారం ఉదయం గుండి చెరువు వద్ద జరుగుతున్న ఉపాధి హామీ పనికి భార్యాభర్తలు కలిసి వెళ్లారు. పనులు చేస్తుండగానే ఒకేసారి అక్కడికక్కడే మచ్చ లచ్చయ్య (55)కుప్పకూలి పోయారని తెలిపారు.. అక్కడే ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ శోభ వెంటనే 108కు ఫోన్ చేసి కరీంనగర్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. డాక్టర్లు పరీక్షించి అప్పటికే అతను చనిపోయాడని నిర్ధారించారు. అతనికి ఇద్దరు కుమారులు ఇద్దరు కుమార్తెలు భార్య ఉన్నారు. భార్య సువర్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రామడుగు ఏఎస్ఐ మనోజ్ తెలిపారు.

వరద నీటి కాలువ పూడిక తీత పనులు ప్రారంభం

చొప్పదండి,ప్రభాతవార్త:



పట్టణంలోని కుడి చెరువు మత్తడి నుంచి గుమలాపూర్ ఎక్స్ రోడ్ వరకు వెళ్లే వరద నీటి కాలువ పూడుకొని పోయి, వరద నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నప్పుడు ఇండ్లలోకి నీరు చేరుతున్నందున, మళ్లీ వర్షాకాలం ప్రారంభం కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతారన్న ముందస్తు చర్యలో భాగంగా పురపాలక సంఘం సాధారణ నిధులు 5 లక్షల రూపాయలతో మత్తడి కాలువలో గల కూడికతీత పనులను గురువారం మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరితా శ్రీనివాస్ ప్రారంభించారు. పనులు నాణ్యతతో త్వరగా పూర్తిచేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు పూర్తి చేస్తామని సరిత తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య, కమిషనర్ కీర్తి నాగరాజు, కౌన్సిలర్ సభ్యులు కొట్టే సునీత అశోక్, కనమల్ల రాజశేఖర్, వడ్లూరి అనూష శ్యాంసుందర్, రాజన్నల రాజు, గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం సుజిత్ రెడ్డి, పిట్టల వెంకటేష్, ముద్దం రాజేశ్వరి తిరుపతి, సానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్, జూనియర్ సహాయకులు ఎన్నం అంజయ్య, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

శానిటేషన్ వాహనాలు ప్రైవేటు వ్యక్తులకు అప్పగింత



చొప్పదండి,ప్రభాతవార్త:

చొప్పదండి పురపాలక సంఘం పరిధిలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలోని ఇండ్ల నుండి తడి పొడి చెత్తను వేరువేరుగా సేకరించుటకై ఒక్కొక్క కుటుంబం నుండి 50 రూపాయల చొప్పున వసూలు చేయుటకై, సానిటేషన్ వాహనం లను ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తూ చైర్పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య, కమిషనర్ కీర్తి నాగరాజు, గౌరవ కౌన్సిల్ సభ్యుల ఆధ్వర్యంలో ఒప్పందం కుదుర్చుకున్నారు. పట్టణ ప్రజలు తమ ఇండ్ల నుండి తడి పొడి చెత్తను వేరువేరుగా సేకరించి సానిటేషన్ వాహనములకు అప్పగించి మునిసిపాలిటీ కి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్లు గుర్రం రాజేందర్ రెడ్డి, పిట్టల వెంకటేష్, జూనియర్ సహాయకులు అన్నం అంజయ్య తోపాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పార్థిక పూజలు



చొప్పదండి,ప్రభాతవార్త:

భారతీయ జనతా పార్టీ చొప్పదండి పట్టణ శాఖ ఆధ్వర్యంలో భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ భారతదేశ చరిత్రలోనే అత్యధిక రోజులు (4399 రోజులు) ప్రధానమంత్రిగా దేశానికి సేవలందించిన నాయకుడిగా చరిత్రలో నిలిచిన సందర్భంగా, అలాగే దేశానికి మరిన్ని సంవత్సరాలు వారి సేవలు అందాలని ఆకాంక్షిస్తూ గురువారం చొప్పదండి పురాతన రామాలయం ఆలయంలో ప్రత్యేక అర్చన, పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, ప్రజా సంక్షేమం, దేశ భద్రత, మోలిక వసతుల అభివృద్ధి, ప్రపంచ వేదికపై భారతదేశ ప్రతిష్ఠను మరింత పెంచడంలో వారి పాత్ర విశేషమని పేర్కొన్నారు. ఈ ప్రత్యేక పూజ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, పట్టణ ప్రధానకార్యదర్శిలు జిట్టా కుమార్, చల్లా అనూష్, మాజీ పట్టణ అధ్యక్షుడు బత్తిని ప్రశాంత్, ఉపాధ్యక్షులు అర్దవెల్లి శ్రీనివాస్, కోటగిరి ప్రశాంత్ పాల్గొని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంపూర్ణ ఆరోగ్యంతో దేశానికి మరింత కాలం సేవలందించాలని ప్రార్థనలు చేశారు.

చొప్పదండి వార్త

వలస కార్మికుల కుటుంబాలకు చొప్పదండి ఎమ్మెల్యే అండ

దుబాయ్ వెళ్ళిన సత్యం



మల్యాల/ ప్రభాతవార్త

దుబాయి ఏమిరేట్స్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వలస కార్మికుల కుటుంబాలకు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఎమ్మెల్యే దిగ్భ్రాంతి చెందారని ఈ మేరకు మృతదేహాలను స్వగ్రామాలకు తరలించేందుకుగాను ఎమ్మెల్యే సత్యం బుధవారం హుటాహుటిన దుబాయ్ బయలుదేరి వెళ్లినట్టు మల్యాల మండల కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు, ఆగి ఉన్న లారీని మినీ బస్సు ఢీకొన్న ప్రమాదంలో జగిత్యాల జిల్లాకు చెందిన ముగ్గురు వ్యక్తులు చనిపోగా, చొప్పదండి నియోజకవర్గం లోని మల్యాల, కొడిమ్యాల తోపాటు మెట్టుపల్లి కి చెందిన వ్యక్తులు దుర్మరణం చెందగా, వారి మృతదేహాలను భారతీయ కన్సులేట్ అధికారులతో మాట్లాడి , మృతదేహాల తరలింపు వేగవంతం చేసేందుకు ఎమ్మెల్యే స్వయానా దుబాయ్ వెళ్లడం జరిగింద నీ, మృతుల కుటుంబాలకను ఆదుకొని గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం అండగా నిలుస్తారని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు,

విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలి

మల్యాల /ప్రభాతవార్త



మల్యాల పోలీస్ స్టేషన్‌ను గురువారం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల వివరాలు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, స్టేషన్ రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు వివరాలు, బీట్ వ్యవస్థ అమలు, రౌడీషీటర్ల నేరస్తులపై నిఘా అంశాలను సమీక్షించారు.అలాగే స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, ప్రజలకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ..... ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని అన్నారు. అధికారులు, సిబ్బంది విధులు సక్రమంగా నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. ముఖ్యంగా ప్రజలకు భద్రతాభావం కల్పించడంలో విజిబుల్ పోలీసింగ్ కీలక పాత్ర పోషిస్తుందని దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు,రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరం చేసి చోరీలు, గంజాయి అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన నిఘా కొనసాగించాలని సూచించారు. ముఖ్యంగా యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.ఎస్పి వెంట మల్యాల సి.ఐ నీలం రవి, ఎస్.ఐ నరేష్ కుమార్ పాల్గొన్నారు,

జాతీయ మెరిట్ స్కాలర్షిప్ విద్యార్థిని అభినందించిన అడిషనల్ కలెక్టర్

మల్యాల /ప్రభాతవార్త



మల్యాల మండలంలోని లంబడి పల్లి మండల పరిషత్ యుపిఎస్ లో 8వ తరగతి చదువుతున్న మిల్కూరి వివేక్ అనే విద్యార్థికి జిల్లా స్థాయిలో నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్షిప్ కు ఎంపిక కావడం పట్ల జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ రాజా గౌడ్ అభినందించారు, విద్యార్థి వివేక్ కు ప్రతి సంవత్సరం రూ, 12000 చొప్పున నాలుగు సంవత్సరాలు 9 తరగతి నుండి టెన్త్ అనంతరం ఇంటర్మీడియట్ వరకు రూ,48000 స్కాలర్షిప్ పొందనున్నాడు, ఈ సందర్భంగా విద్యార్థిని శాలువాతో సన్మానించి ఉత్తమ ఫలితాలు సాధించి భవిష్యత్తులో కలెక్టర్ కావాలని దీవించారు, కార్యక్రమంలో లంబాడి పల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు మరాటి సత్తన్న, పాఠశాల విద్యానిధి చైర్మన్ మిల్కూరి గంగారెడ్డి, విద్యార్థి తండ్రి మిల్కూరి లింగన్న పాల్గొన్నారు,

అభివృద్ధి.. సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

చందుర్తి / ప్రభాతవార్త:





ఓవైపు అభివృద్ధి.... మరోవైపు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు, చందుర్తి మండలం లో అర్హులైన 37 మంది లబ్ధిదారులకు 12 లక్షల 37 వేల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో సుమారు ప్రధాన ఆస్పత్రుల్లో 36 వేల బెడ్లు అందుబాటులోకి వచ్చే విధంగా నూతన ఆసుపత్రిలో నిర్మాణంతో పాటు పాత ఆస్పత్రులను ఆధునీకరణ చేస్తున్నట్లు తెలిపారు, టిమ్స్ సేవలు త్వరలో అందుబాటులోకి వస్తాయన్నారు,నిన్నటి వరకు జిల్లాలో సుమారు 3,39,000 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. గత రబీ సీజన్‌లో 2,69,000 మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు జరగగా, ఈసారి ఇప్పటికే గత ఏడాదికంటే అధికంగా కొనుగోలు జరిగిందన్నారు. ఇంకా జిల్లాలోని కొనుగోలు కేంద్రాల వద్ద మరో 15,000 మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నట్లు చెప్పారు. ఇంచుమించుగా ఈసారి సుమారుగా 80 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఎక్కువ వచ్చినట్లు తెలిపారు..ఈసారి వరి దిగుబడి గణనీయంగా పెరిగినప్పటికీ రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రైతు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద, రైస్ మిల్లర్ల వద్ద, గోదాముల వద్ద ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతరం పర్యవేక్షణ కొనసాగుతోందన్నారు.రైస్ మిల్లుల్లో స్థలాభావం లేదా గోదాముల్లో నిల్వ సమస్యలు తలెత్తిన సందర్భాల్లో కూడా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యామ్నాయ నిల్వ సదుపాయాలు కల్పించి ధాన్యాన్ని వెంటనే తరలించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.అవసరమైన చోట్ల గోదాములు, నిల్వ కేంద్రాలు వినియోగంలోకి తెచ్చి రైతులకు ఇబ్బందులు లేకుండా వ్యవస్థను నడిపిస్తున్నామని వివరించారు. తెలంగాణలో రైతు ప్రభుత్వం కొనసాగుతోందని, రైతు ప్రయోజనాలను కాపాడే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం మరింత వేగంగా ముందుకు సాగుతుందని ప్రభుత్వ ఆది శ్రీనివాస్!!!తెలిపారు. విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు, తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు, ఇందుకు ఉదాహరణ ఇటీవల అధికారంలోకి వచ్చిన తమిళనాడు, కేరళ రాష్ట్ర ప్రభుత్వాలు ఉచిత విద్యుత్తు, ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం చేపట్టాయని గుర్తు చేశారు, హైదరాబాద్ అభివృద్ధికి కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి ముందుకు సాగుతున్నారన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోట్టే ప్రభాకర్, ఆత్మ కమిటీ చైర్మన్ ముస్కు ముకుంద రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి చింతపంటి రామస్వామి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బోజ్జ మల్లేశం, సర్పంచులు కటకం మల్లేశం, చిలకబాబు నాయకులు బాణాల రవీందర్ రెడ్డి, సంతపురి బాలు, ముస్కు మల్లారెడ్డి, దూది శ్రీనివాసరెడ్డి అన్ని గ్రామాల కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు,

రెండవ రోజు శ్రీ కృష్ణ యజుర్వేద క్రమ పారాయణ పూర్వక సంపూర్ణ క్రమ యుజర్వేద హవనం

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర బ్రాహ్మణ నిత్యాన్న సత్రం శ్రీ అభినవ విద్యా తీర్థ సదనంలో జరుగుతున్న శ్రీ కృష్ణ యజుర్వేద క్రమ పారాయణ పూర్వక సంపూర్ణ క్రమ యుజర్వేద హవనం రెండవ రోజు గురువారం కొనసాగింది. ఉదయం హోమం, కృష్ణ యజుర్వేద పారాయణాన్ని వేద పండితులు వేద మంత్రోచ్ఛరణలతో వైభవంగా నిర్వహించారు. ఈ నెల 15వ తేదీ వరకు ప్రతి రోజూ ఉదయం 8:30 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు, మధ్యాహ్నం మూడు గంటల నుంచి సాయంత్రం 5:30 వరకు, సాయంత్రం 6:30 నుంచి రాత్రి 7:30 వరకు హవనం, క్రమ పారాయణం జరుగుతుందని, 16వ తేదీ ఉదయం హవనం పూర్తి, మహా పూర్ణాహుతి, వేద పండితులకు సన్మానం తదితర కార్యక్రమాలు ఉంటాయని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర బ్రాహ్మణ నిత్యాన్న సత్రం అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ తెలిపారు. కార్యక్రమంలో భక్తులు, ప్రజలందరూ పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమానికి హాజరు కావాలని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను బ్రాహ్మణ సంఘం నాయకులు కలిసి కోరారు. కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు మామిడిపల్లి వెంకటేశం, బుడంగారి మహేష్, పురాణం రాము, ప్రతాప సుధాకర్, మునుగోటి రాజన్న, దర్శకుర్తి వెంకటేశ్వర్లు, చర్లపల్లి సీతారాములు తదితరులున్నారు.



50 లక్షల అభివృద్ధి పనులకు ప్రోసిడింగ్ లు అందజేసిన ప్రభుత్వ విప్

చందుర్తి / ప్రభాతవార్త: చందుర్తి మండలంలో పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ 50 లక్షల రూపాయల విలువ గల ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు, మండలంలో బండపల్లి గ్రామంలో ఓపెన్ జిమ్ ఏర్పాటుకు రూపాయలు ఐదు లక్షలు, మల్యాల లో శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ ప్రహరీ గోడ నిర్మాణానికి, మండల కేంద్రంలో ఆర్ఎంపి వైద్యుల భవన నిర్మాణానికి, మూడపల్లి గ్రామంలో ఎస్సీ మాల కమ్యూనిటీ భవన నిర్మాణానికి ఇతర గ్రామాల్లో అభివృద్ధి పనులకు 50 లక్షల రూపాయల విలువ గల ప్రొసీడింగులను ఆయా కుల సంఘాల సభ్యులకు, సర్పంచుల చేతుల మీదుగా పంపిణీ చేశారు, గ్రామాలలో మౌలిక సదుపాయాల ఏర్పాటుకు, కుల సంఘాల భవన నిర్మాణాలకు ఈ నిధులను మంజూరు చేస్తున్నట్లు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొట్టే ప్రభాకర్ సర్పంచులు కటకం మల్లేశం, చిలకబాబు, బొజ్జ మల్లేశం నాయకులు ముస్కు ముకుంద రెడ్డి, చింతపంటి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.



మహిళల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

సర్పంచ్ షేక్ యాస్మీన్

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త: మహిళల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని సర్పంచ్ షేక్ యాస్మిన్ అన్నారు. గురువారం మండలంలోని బావుసాయిపేట గ్రామంలో మహిళా చైతన్య సమైక్య మహిళా సంఘ భవన నిర్మాణం కోసం భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ రూ.10 లక్షల నిధులను మంజూరు చేయడంతో భవన నిర్మాణం చేపడుతున్నామన్నారు. నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. డీపీఎం పద్మయ్య, ఏపీఎం రాజేశం, కాంగ్రెస్ నాయకులు ఫిరోజ్ పాషా,ఉపసర్పంచ్ నవీన్, వార్డు సభ్యులు ఊరడి రమేష్,సునీత, అరె సుజాత, సీసీ జనార్ధన్, వీవోఏ లు తిక్కల బాబు, పుల్లూరి రాజేశం, వివో ఓబీలు జంగం సోనియ, భూతగడ్డ గీతా,గొల్లపెల్లి హారిక, మహిళలు పాల్గొన్నారు.



వేములవాడ వార్త

ఓపెన్ జిమ్ పరికరాల మరమ్మతు పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



వేములవాడ పట్టణంలోని ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ పరికరాల మరమ్మతు పనులను స్థానిక కౌన్సిలర్ అన్నారం శ్రీనివాస్ తో కలిసి మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు పరిశీలించారు. పాడైపోయిన వ్యాయామ పరికరాలను సకాలంలో మరమ్మతు చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ జిమ్ పరికరాల స్థితిగతులను పరిశీలించి, వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నాణ్యమైన మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలు ప్రతిరోజూ వినియోగించే పరికరాలు కావడంతో భద్రతా ప్రమాణాలను పాటించాలని సూచించారు. ఓపెన్ జిమ్ పరికరాలు మరమ్మతులు పూర్తయితే యువతతో పాటు పట్టణ ప్రజలకు కూడా ఆరోగ్య పరిరక్షణ కోసం సద్వినియోగం చేసుకుంటారని అన్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

చందుర్తి - ప్రభాతవార్త:



మహిళలు స్వయం దృష్టి సారించి అన్ని రంగాల్లో రాణించాలని నాబార్డ్ జిల్లా మేనేజర్ దిలీప్ అన్నారు. చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో ప్రతిమ ఫౌండేషన్.జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కుట్టుమిషన్ శిక్షణ కార్యక్రమం గురువారంతో ముగిసింది. రెండు నెలల క్రితం చెన్నమేనని దీప వికాస్ చేతుల మీద ప్రారంభమైన ఈ శిక్షణలో పాల్గొని విజయవంతంగా పూర్తి చేసుకున్న మహిళలకు నాబార్డ్ జిల్లా అభివృద్ధి మేనేజర్ (డీడీఎం) దిలీప్ సర్టిఫికెట్లను అందజేశారు.ఈ సందర్భంగా డీడీఎం దిలీప్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబనకు నైపుణ్యాభివృద్ధి శిక్షణలు ఎంతో దోహదపడతాయని అన్నారు. శిక్షణ పొందిన మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి రంగంలో ముందుకు సాగాలని సూచించారు. సర్టిఫికెట్లు అందుకున్న మహిళలు తమకు ఉపాధి అవకాశాలు కల్పించే నైపుణ్యాలను అందించిన ప్రతిమ ఫౌండేషన్. జీఎంఆర్ సంస్థలకు చెన్నమనేని దీప వికాస్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆసినిపర్తి శోభారాణి సుధాకర్, ఉప సర్పంచ్ జెలేందర్, వార్డు సభ్యులు మొకిలే లహరి, విజేందర్ ,గసకంటి స్వామి జీఎంఆర్ ప్రిన్సిపాల్ మహేష్, ప్రతిమ ఫౌండేషన్ ప్రోగ్రామ్ హెడ్ కౌశిక్, మేనేజర్ గీతారెడ్డి, శ్రీలత, పరమేశ్ రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతులను నొక్కేయాలని చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్‌ను విమర్శిస్తే ఊరుకునేది లేదు

బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి

ముత్తారం, ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రశ్నించే గొంతులను నొక్కేయాలని చూస్తుందని బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి అన్నారు. గురువారం ముత్తారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దాదాపు 40 ఏళ్ల పాటు మంథనిలో అధికారంలో ఉన్న తండ్రి కొడుకుల కాలంలో చేయలేనటువంటి అభివృద్ధి గతంలో ఎమ్మెల్యేగా ఉన్న పుట్ట మధుకర్ హయాంలో జరిగిందన్నారు. మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ఎప్పుడూ ఈ ప్రాంత ప్రజల కష్టసుఖాల్లో తోడుండే నాయకుడని, అలాంటి నాయకుడిని కంటికి రెప్పలా కాపాడుకునే అవసరం బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఉందన్నారు. ముత్తారం మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడిన తీరు హాస్యాస్పదంగా ఉందన్నారు. పుట్ట మధుకర్ కింది స్థాయి నుంచి అంచెలంచెలుగా ఎదిగిన వ్యక్తి అని, మీలా చిల్లర దందాలు చేసినోళ్లు, జనాలకు డబ్బులు ఎగ్గొట్టినోళ్లు ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే ఊరుకోమని హెచ్చరించారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో బి ఆర్ ఎస్, మంథనిలో



పుట్ట మధూకర్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మండలం పార్టీ అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి, మంథని డివిజన్ దళిత నాయకుడు ఊట్ల శ్రీనివాస్, ముత్తారం సర్పంచ్ సుదాడి రవీందర్ రావు, మాజీ సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, సర్పంచ్ ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు నూనే కుమార్, సింగిల్ విండో డైరెక్టర్ పోతిపెద్ది రమణారెడ్డి, ఏఎంసీ మాజీ డైరెక్టర్లు నాంపాని సమ్మయ్య, కురాకుల ఓదెలు, సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ గట్టు రమేష్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు చల్ల సమ్మయ్య, మాజీ సర్పంచ్ గాదం ప్రవంతి శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షులు అలుపోజు రవీందర్, గాజుల శ్రీనివాస్, నాయకులు రామగళ్ల మధుకర్, తిత్తుల శ్రీనివాస్, అమ్ము శ్రీనివాస్, మల్యాల శంకర్, కలవేన బాలమల్లు, అమ్ము కుమార్, గుడి శ్రీనివాస్, అంజి, రమేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మతిభ్రమించి మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

పుట్ట మధు వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు

మంథని ప్రభాతవార్త:

నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్న ఐటీ మంత్రి శ్రీధర్ బాబు పైన అతని కుటుంబం పైన మతి భ్రమించిన వ్యక్తిలా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతున్నారని ఆయనకు త్వరలోనే తగిన విధంగా బుద్ధి చెప్తామని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు అన్నారు. గురువారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎస్సీ సెల్ విభాగం జిల్లా అధ్యక్షుడు న్యాతరి శ్యాంసుందర్, మంథని డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంథని సత్యం, మండల అధికార ప్రతినిధి తోకల మల్లేష్ మాట్లాడుతూ దుద్దిళ్ల కుటుంబంపై అనుచిత వ్యాఖ్యలు చేయడం రాజకీయ సంస్కృతికి విరుద్ధమని అన్నారు. ప్రజాపాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎవరిపైనా కక్షపూరిత చర్యలకు పాల్పడదని, చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని స్పష్టం చేశారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబులకు ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యమని పేర్కొన్నారు. రాజకీయంగా, ఆర్థికంగా ఎదగడానికి దుద్దిళ్ల కుటుంబం సహకారం పొందిన పుట్ట మధుకర్, అదే కుటుంబంపై అవాకులు చవాకులు పేలడం సరికాదన్నారు. చేతిలో భారత రాజ్యాంగాన్ని పట్టుకుని, నోటితో వ్యక్తిగత దూషణలు చేయడం తగదని విమర్శించారు. రాజకీయ నాయకులు అభివృద్ధి అంశాలపై చర్చించాలి గానీ వ్యక్తిగత విమర్శలకు దిగడం సరికాదన్నారు. పుట్ట మధుకర్ తన భాషను



మార్చుకోవాలని, ప్రజాస్వామ్య పద్ధతిలో విమర్శలు చేయాలని సూచించారు. మంథని నియోజకవర్గ అభివృద్ధి కోసం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, దుద్దిళ్ల శ్రీను బాబు అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు. సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా నియోజకవర్గాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. మంథని ప్రజలు అభివృద్ధిని గమనిస్తున్నారని, ఎప్పుడు ఎన్నికలు జరిగినా శ్రీధర్‌బాబుకే ప్రజల మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. ప్రజా సమస్యలు, అభివృద్ధి అంశాలపై పోటీ పడాలని, రాజకీయ ఉనికి కోసం వ్యక్తిగత విమర్శలు చేయడం మానుకోవాలని పుట్ట మధుకర్‌కు హితవు పలికారు. ప్రజలను, అధికారులను భయపెట్టే వ్యాఖ్యలు చేయడం కంటే ప్రజల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని సూచించారు. ఈ సమావేశంలో కమాన్‌పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కుక్క రవి,రామగిరి మండల అధ్యక్షుడు ఖండే పోశం, మండల ఉపాధ్యక్షుడు అర్ల నారాయణ,మంథని మార్కెట్ డైరెక్టర్ మంథని సదానందం,నగరంపల్లి సర్పంచ్ న్యాతరి లతా శ్రీనివాస్, ఎరుకల సురేష్ వార్డు సభ్యుడు సూర్యపల్లి, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు

రామగిరి ప్రభాతవార్త:

సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు అన్నారు. గురువారం ఆర్.జి.3 సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం జనరల్ బాడీ సమావేశం సెంటినరీ కాలనీ సిఐటియు కార్యాలయంలో ఎం, ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించగా ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సింగరేణితో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో యాజమాన్యం పూర్తిగా నిరక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు, కార్మికులకు రావాల్సిన సి.ఎం.పి.ఎఫ్ చిట్టిలు, ఈఎస్ఐ కార్డులు, వేతన చిట్టీలు ఇవ్వడం లేదని, పని ప్రదేశాల్లో మరుగుదొడ్లు,, రెస్టు రూమ్లు నిర్మించాలని చట్టబద్ధ సౌకర్యాలను కూడా అమలు చేయడం లేదని అన్నారు, కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా వివక్ష ప్రదర్శిస్తున్నారని అన్నారు. అదే విధంగా పని భారం పెరిగిందని పని భారం తగ్గాలంటే అవసరమైన కొత్త



కార్మికులను నియమించుకోవలసిన అవసరం ఉందని అన్నారు, ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకొని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఈ సమస్యల పరిష్కారం కోసం కాంట్రాక్ట్ కార్మికులను సమీకరించి పోరాట ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో యూనియన్ గౌరవాధ్యక్షులు ఏం, ప్రభాకర్, అధ్యక్షురాలు తిరుపతమ్మ, సింగరేణి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు డి, కొమరయ్య, ఎం, వెంకటేశ్వర్లు, ఎద్దు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పశువుల షెడ్డు కు భూమి పూజ చేసిన సర్పంచ్

మంథని రూరల్ ప్రభాతవార్త:

మండలంలోని కన్నాల గ్రామంలో పరిషవేనా సంతోష్ కుమార్ యాదవ్ కు మంజూరైన పశువుల షెడ్డు కు గ్రామ సర్పంచి గుడిసె గట్టయ్య యాదవ్ గురువారం భూమి పూజ చేశారు. ఈ పశువుల షెడ్డు కు జాతీయ ఉపాధి హామీ దారా లక్ష రూపాయలు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి మాట్లాడుతూ గ్రామంలో ఎవరైనా పశువులు మేకలు గొర్రెలు ఉన్నవాళ్లు జాతీయ ఉపాధి ద్వారా పశువుల షెడ్డు కు అప్లై చేసుకోవచ్చని



గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ ఓంకార్ గ్రామ వార్డు సభ్యులు అనిల్ ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్ కవాటి సందీప్ పాల్గొన్నారు.

మంథని వార్త

అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే చర్యలు తప్పవు

-ఏఓ డాక్టర్ నవ్య

మంథని ప్రభాతవార్త:



ఖరీఫ్ పంటలు రైతులు ఉపయోగించే ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే చట్టపరంగా చర్యలు తీసు కుంటామని మంథని వ్యవ సాయ శాఖ ఏవో డాక్టర్ నవ్య తెలిపారు. గురువారం మంథని మండలంలోని ఎరువుల దుకాణాలలో ఆమె తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా తనిఖీల్లో భాగంగా విత్తనాల స్టాక్ రిజిస్టర్స్, విత్తనాలకి సంబంధించిన డాక్యుమెంట్స్ నీ పరిశీలించారు, రైతులకి కావలసిన విత్తనాలను ఎరువులను అందుబాటులో ఉంచాలని సూచించారు. అలాగే విత్తనాల్ని కానీ ఎరువులను కానీ అధిక ధరలకి విక్రయించిన పాత ఎరువులని పెరిగిన ధరలకు విక్రయించట్టయితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని డీలర్స్ నీ హెచ్చరించారు.

పశువుల షెడ్డుకు భూమి పూజ చేసిన సర్పంచ్

మంథని రూరల్ ప్రభాతవార్త:



మండలంలోని కన్నాల గ్రామంలో పరిషవేనా సంతోష్ కుమార్ యాదవ్ కు మంజూరైన పశువుల షెడ్డు కు గ్రామ సర్పంచి గుడిసె గట్టయ్య యాదవ్ గురువారం భూమి పూజ చేశారు. ఈ పశువుల షెడ్డు కు జాతీయ ఉపాధి హామీ దారా లక్ష రూపాయలు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి మాట్లాడుతూ గ్రామంలో ఎవరైనా పశువులు మేకలు గొర్రెలు ఉన్నవాళ్లు జాతీయ ఉపాధి ద్వారా పశువుల షెడ్డు కు అప్లై చేసుకోవచ్చని గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ ఓంకార్ గ్రామ వార్డు సభ్యులు అనిల్ ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్ కవాటి సందీప్ పాల్గొన్నారు.

ఉచిత కంటి పరీక్షలు, అద్దాల పంపిణీ

-ముత్తారం మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్‌రావు

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నేడు, రేపు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో కంటి ఆపరేషన్లు చేయించుకున్న వారికి కళ్ల అద్దాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. నేడు, రేపు పరీక్షలు చేయించుకున్న వారిలో అవసరమైన వారిని ఆసుపత్రికి తరలించి, శస్త్ర చికిత్సలు చేయించిన అనంతరం ఈ నెల 21న కళ్ల అద్దాల పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అక్రమ షెడ్లు తొలగించాలని మునిసిపల్ కమిషనర్ కు వినతిపత్రం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

భారతీయ జనతా పార్టీ జగిత్యాల పట్టణ శాఖ ఆధ్వర్యంలో జగిత్యాల మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ కి జగిత్యాల పట్టణంలో అక్రమంగా నిర్మించిన షెడ్లను తొలగించాలని వినతిపత్రాన్ని అందించిన బిజెపి జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్ఈ సందర్భంగా మాట్లాడుతూ...జగిత్యాల పట్టణంలోని కొత్త బస్టాండ్ నుండి పాత బస్టాండ్ వరకు అలాగే పాత బస్టాండ్ నుండి గొల్లపల్లి రోడ్డు వరకు ప్రధాన రహదారులకు ఇరువైపులా విచ్చలవిడిగా అక్రమ షెడ్లు వెలిశాయి. వ్యాపారస్తులు తమకు కేటాయించిన స్థలాల కంటే చాలా ముందుకు వచ్చి (ఎంక్రోచ్‌మెంట్) వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. దీనివల్ల నిత్యం రాకపోకలు సాగించే పట్టణ ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ అక్రమ ఆక్రమణల కారణంగా నిత్యం ట్రాఫిక్ నిలిచిపోవడమే కాకుండా, పెద్ద ఎత్తున రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం కూడా పొంచి ఉంది.అయితే, రెండు రోజుల క్రితం మున్సిపల్ సిబ్బంది యావర్ రోడ్‌లో కేవలం కొన్ని దుకాణాలను మాత్రమే కూల్చివేసి, మిగతా ఆక్రమణలను అలాగే వదిలేయడం పట్టణ ప్రజలను ఆశ్చర్యానికి గురిచేసింది. మున్సిపల్ యంత్రాంగం నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సింది పోయి, ఒకే వర్గానికి కొమ్ముకాస్తున్నట్లుగా, కేవలం ఒక వర్గానికి చెందిన షెడ్లను మాత్రమే తొలగించి మిగతా వాటిని వదిలివేయడం అత్యంత విచారకరం.కావున, భారతీయ జనతా పార్టీ జగిత్యాల పట్టణ శాఖ తరపున మేము తమరికి విజ్ఞప్తి చేయునది ఏమనగా!!ఈ ఆక్రమణలపై తక్షణమే సమగ్రమైన పరిశీలన



జరపాలి. ఎలాంటి పక్షపాతం లేకుండా, రాజకీయ/వ్యక్తిగత ఒత్తిళ్లకు లొంగకుండా రోడ్డుకు ఇరువైపులా ఉన్న అన్ని అక్రమ నిర్మాణాలను తక్షణమే తొలగించాలి. పట్టణ ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నాము.ఒకవేళ మున్సిపల్ యంత్రాంగం ఏకపక్షంగా వ్యవహరిస్తే, పట్టణ ప్రజల పక్షాన భారతీయ జనతా పార్టీ పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని ఈ లేఖ ద్వారా తెలియజేస్తున్నాము. ఇట్టి కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముదరాజు. బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల శ్రీనివాస్. బిజెపి మున్సిపల్ కౌన్సిలర్లు మిమ్మల నాగరాజు. సిరిపురం శ్రీలత శ్రీనివాస్. గట్టుపల్లి మానస జ్ఞానేశ్వర్. బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు ఇట్యాల రాము. గ్యాదాసు రాజేందర్. పవన్ సింగ్. కొప్పు భాస్కర్. బిజెపి కార్యదర్శి మేడిపల్లి పుష్ప రెడ్డి. కాశెట్టి తిరుపతి. తదితరులు పాల్గొన్నారు

జీడీకే-II ఇంక్లైన్ నూతన మేనేజర్‌కు టీబీజీకేఎస్ శుభాకాంక్షలు

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి జీడీకే-11 ఇంక్లైన్‌కు నూతన గని మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన మాథ్యూస్ జాన్సన్‌ను తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. టీబీజీకేఎస్ ఫిట్ సెక్రటరీ వాసర్ల జోసెఫ్ ఆధ్వర్యంలో సంఘం నాయకులు, కార్యకర్తలు గని కార్యాలయంలో మేనేజర్‌ను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాతో సన్మానించి జ్ఞాపికను బహూకరించారు. ఈ సందర్భంగా నూతన మేనేజర్ మాథ్యూస్ జాన్సన్ మాట్లాడుతూ సంస్థ అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. ఉద్యోగుల భద్రతనే ప్రథమ కర్తవ్యంగా భావించి, రక్షణతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు కృషి చేస్తానన్నారు.ఉద్యోగుల సంక్షేమం, గౌరవం, హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ పారదర్శకంగా వ్యవహరిస్తానని, వ్యక్తిగత ప్రయోజనాలకు తావు లేకుండా విధులు నిర్వహిస్తానని పేర్కొన్నారు.కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఫిట్ సెక్రటరీ వాసర్ల



జోసెఫ్‌తో పాటు మోదుంపల్లి రాజేశం, పల్లె సురేందర్, మాసాడి సాయి చరణ్, చంద్రు శ్రీనివాస్, కోట రాజేష్, పిడుగు సతీష్, అంబటి శ్రీనివాస్, కొండ సురేష్, తోట తిరుపతి, గంగుల ప్రభాకర్, బండారి వేణు, ఆకారపు వంశీ, తోట కనకయ్య, రాసపల్లి రాజేంద్రప్రసాద్, జనగామ ప్రమోద్, చంద్రకాంత్, భరత్ చంద్ర, సవాసి రాజు, మన్నబోయిన మల్లేష్, రాసపల్లి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

విజయ్ కుమార్‌ను అభినందించిన మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్

మంథని ప్రభాతవార్త:

మంథని ప్రాంత ఆర్య వైశ్యుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి కొమురవెల్లి విజయకుమార్ కృషి చేయాలని మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ అన్నారు. గురువారం ఎస్ఆర్ఆర్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూనియర్ కళాశాల మైదానంలో ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన కొమురవెల్లి విజయకుమార్ ను శాలుతో సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ మంథని పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ఆధ్యాత్మిక సేవ తత్పరుడు అయిన కొమురవెల్లి విజయకుమార్ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శి గా నియమితులు కావడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. గతంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగా పని చేసిన విజయకుమార్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల పట్ల, సేవా కార్యక్రమాల పట్ల మక్కువ ఉన్న విజయకుమార్ ఈ పదవికి ఎంపిక కావడం సముచితం అన్నారు. ఈ సందర్భంగా విజయకుమార్



మాట్లాడుతూ తనకు రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీ నారాయణ కు, ఈ పదవి రావడానికి సహకరించిన రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పెద్దపెల్లి జిల్లాతో పాటు మంథని ప్రాంత ఆర్యవైశ్యుల అభివృద్ధికి మంత్రి శ్రీధర్ బాబు సహాయ సహకారాలతో కృషి చేస్తా అన్నారు. ఎస్ఆర్ఆర్ వాకర్స్ గ్రూప్ సభ్యులు తనకు సన్మానం చేయడం పట్ల ఆయన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్ సభ్యులు కొంత మోహన్, కొండపర్తి దశరథం, ఎక్కేటి మల్లారెడ్డి, పోచం, కుక్కడపు రామ్మూర్తి, సత్యనారాయణ, వేణు, సిరిపురం కుమారస్వామి, ఎలుక సత్తిరెడ్డి, పెండ్లి ప్రభాకర్ రెడ్డి, డాక్టర్ మల్లేశం, కాయితోజు సమ్మయ్య, కేశెట్టి అశోక్, రవి తదితరులు పాల్గొన్నారు.

పుట్ట మధు పై అర్ధ రహిత విమర్శలు చేస్తే సహించేది లేదు

మంథని ప్రభాతవార్త:మంథని మాజీ ఎమ్మెల్యే,పుట్ట మధు పై అర్ధ రహిత విమర్శలు చేస్తే సహించేది లేదని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఏగోళం శంకర్ గౌడ్.రచ్చపల్లి మాజీ సర్పంచ్ కనవేన శ్రీనివాస్. జంజర్ల శేఖర్. మాజీ ఎంపీటీసీ. పెగడ శ్రీనివాస్. మంథని లక్ష్మణ్ హెచ్చరించారు. మంథని రాజా గృహ వద్ద గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ముత్తారం మండలంలో ఓ వ్యక్తి ఆత్మహత్య కేసులో ఎలాంటి ప్రమేయం లేని బీఆర్ఎస్ నాయకులు పూదరి సత్యనారాయణ గౌడ్ పై కేసు అక్రమైనదాని ఇందులో నూటికి నూరు పాళ్ళు రాజకీయ కుట్ర దాగివుందని ఆరోపించారు. ఏది వాస్తవమో ఏది అవాస్తవమో.. కండ్లున్న చూడలేని కబోదుల్లా కాంగ్రెస్ నాయకులు వ్యవహరిస్తున్నారని ఏద్దేవా చేశారు.మంథని

నియోజకవర్గంలో అధికార పార్టీని ప్రశ్నిస్తే చాలు ఆ ప్రశ్నించే గొంతుకులను నొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.అధికార పార్టీ నేతల మెప్పు కోసం పోలీసులు అత్యుత్సాహం చూపిస్తుండడం శోచనీయమన్నారు. రాష్ట్రంలో మాయ మాటలతో గారడీ గ్యారింటీలతో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారింటీలను అటకెక్కించినట్లే మంథని సెగ్మెంట్ లో కూడా మాయ మాటలతో ప్రజలను మభ్యపెడుతూ కాలం వెళ్ళదీస్తుందన్నారు.





వైభవంగా పెద్దమ్మ తల్లి బోనాలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



గొల్లపల్లి మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ బోనాల వేడుకలు భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో నెత్తిన బోనాలు ఎత్తుకుని ఊరేగింపుగా ఆలయానికి చేరుకోగా, యువతీయువకులు డీజే చప్పుళ్ల మధ్య నృత్యాలతో ఉత్సాహంగా పాల్గొన్నారు.ముదిరాజ్ సంఘ సభ్యుల ఇంటి నుంచి ప్రారంభమైన బోనాల ఊరేగింపు మంగళహారతులు, భక్తి గీతాల నడుమ ఆలయానికి చేరుకుంది. అనంతరం భక్తులు ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనాలలోని నైవేద్యాన్ని సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ముదిరాజ్ సంఘ సభ్యులు వారిని శాలువాతో సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదం అందజేశారు.ఈ వేడుకల్లో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు కోమల్ల జలందర్, పట్టణ అధ్యక్షుడు ఐతరవేణి మల్లయ్య, ఐతరవేణి మధు తదితర సంఘ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మండుతున్న ఎండలు

అసౌకర్యానికి గురవుతున్న స్థానికులు

ధర్మపురి,ప్రభాతవార్త

వర్షాలు కురవాల్సిన సమయంలో ఎండలు మండుతుండడంతో వివిధ ప్రాంతాల నుండి ధర్మపురి క్షేత్రానికి వచ్చిన భక్తులు, స్థానికులు అసౌకర్యానికి గురవుతున్నారు. సాధారణంగా జూన్ మొదటి వారంలో వాతావరణం లో మార్పులు వచ్చి, వేడి తీవ్రత నుండి ఉపశమనం లభిస్తుంది.అందుకు భిన్నంగా జూన్ రెండో వారంలో సైతం మే మాసం మాదిరి లాగే ఎండ తీవ్రత, ఉక్కపోతతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని జిల్లాల్లో వర్షాలు కురుస్తుండగా, ధర్మపురి మండలంలో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రత నమోదవుతుంది. ఎండ వేడితో వివిధ పనుల్లో ఉన్న కూలీలు ఎండ తీవ్రతకు విలవిలలాడుతున్నారు. వర్షాలు కురవకపోయినా కనీసం ఎండ తీవ్రతనైన తగ్గితే బాగుంటుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మధ్యాహ్నం వేళలో రోడ్లన్నీ నిర్మానుషంగా మారుతున్నాయి. సాయంత్రం వేళలో వేడి నుండి ఉపశమనం కోసం స్థానికులు కొందరు గోదావరి నదికి వెళ్లి సేద తీరుతున్నారు. కనీసం ఒక భారీ వర్షం కురిస్తే వాతావరణం చల్ల పడుతుందని ప్రజలు ఆశిస్తున్నారు.

ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శిగా విజయ్ కుమార్

మంథని ప్రభాతవార్త:



ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శిగా మంథనికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, సామాజిక, ఆధ్యాత్మిక సేవా తత్పరులు కొమురవెల్లి విజయకుమార్ నియమించినట్లు మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ గురువారం వెల్లడించారు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్యవైశ్య మహాసభ బలోపేతం కోసం రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు సహాయ సహకారాలతో సభ్యుల సంక్షేమం, అభివృద్ధి కోసం తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శిగా విజయ్ కుమార్ నియామకం పట్ల మంథని మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు నల్మాసు ప్రభాకర్, పట్టణ అధ్యక్షుడు ఎల్లంకి వంశీధర్, శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్, మహిళా విభాగం అధ్యక్షురాలు రాచర్ల తిరుమల, నేతలు కేశెట్టి అశోక్ కుమార్, ఒల్లాల సత్యనారాయణ, నాగరాజు తోపాటు పలువురు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

నిరాధార విమర్శలతో రైతులను రెచ్చగొడుతున్న విపక్షాలకు బుద్ధి చెబుతాం

-విపక్షాలు ప్రాజెక్టులపై అవగాహన లేకుండా మాట్లాడుతున్నాయి

-రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేశాం

-చివరి గింజ వరకు కొనుగోలు చేసిన ప్రభుత్వం

-ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



నిరాధార విమర్శలతో రైతులను రెచ్చగొడుతున్న విపక్షాలకు బుద్ధి చెబుతాం అని ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు హెచ్చరించారు. గురువారం జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందనడానికి ఈ కొనుగోళ్లే నిదర్శనమన్నారు. ఈ రబీ సీజన్ లో జిల్లా వ్యాప్తంగా మొత్తం 334 కొనుగోలు కేంద్రాల ద్వారా రికార్డు స్థాయిలో 429921 మెట్రిక్ టన్ల వరి ధాన్యాన్ని విజయవంతంగా సేకరించామని, ఇందుకు గాను రైతులకు దాదాపు 1018 కోట్ల 62 లక్షల రూపాయలను నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోకి ఎలాంటి ఆలస్యం లేకుండా చెల్లించామని స్పష్టం చేశారు. గత ఏడాదితో పోలిస్తే ఈసారి పెద్దపల్లి జిల్లాలో సుమారు 29వేల మెట్రిక్ టన్ల ధాన్యం అదనంగా సేకరించినట్లు వివరించిన ఆయన, పెద్దపల్లి నియోజకవర్గంలో మొక్కజొన్నలు 5800 రైతుల దగ్గర నుండి 26443 మెట్రిక్ టన్ల మొక్కజొన్నను మార్కెట్ యార్డుల ద్వారా కొనుగోలు చేశామని తెలిపారు. అకాల వర్షాల వల్ల ధాన్యం తడిసినా, రంగు మారినా ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుని, రైతుల వద్ద చివరి గింజ వరకు కొనుగోలు చేసిందని స్పష్టం చేశారు. భవిష్యత్తులో రైతులు పండించిన ధాన్యాన్ని సురక్షితంగా నిల్వ ఉంచేందుకు పెద్దపల్లి నియోజకవర్గంలో 1.70ఖల మెట్రిక్ టన్ల సామర్థం గల గోదాముల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. ఇందులో భాగంగా ఎలిగేడు మండలం లాలపల్లి గ్రామంలో గిడ్డంగుల సంస్థ ద్వారా 20వేల మెట్రిక్ టన్ల సామర్థంతో గోదాము పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని, సింగిల్ విండో ఆధ్వర్యంలో మరో 14వేల మెట్రిక్ టన్ల గోదాముకు భూమి కేటాయించామని చెప్పారు. రాబోయే రోజుల్లో ఓదెల మండలంలో 20వేల మెట్రిక్ టన్లు, శ్రీరాంపూర్‌లో 2వేల మెట్రిక్ టన్లు, పెద్దపల్లి మండలంలో 2వేల మెట్రిక్ టన్ల సామర్థం గల గోదాముల నిర్మాణానికి టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఎటువంటి ప్రకృతి విపత్తులు వచ్చినా రైతులు ఇబ్బంది పడకుండా ధాన్యాన్ని భద్రపరుచుకోవడానికి ఈ గోదాములు ఎంతగానో ఉపయోగపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదే సమయంలో విపక్షాల తీరుపై ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బీఆరఎస్, బీజేపీలు ప్రభుత్వంపై అనవసర విమర్శలు చేస్తూ రైతులను రెచ్చగొడుతున్నాయని మండిపడ్డారు. పెద్దపల్లి నియోజకవర్గానికి కాళేశ్వరం ప్రాజెక్టు నీటి వల్ల పంటలు పండలేదని, గతంలో జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ ల కాలంలో ప్రారంభమైన ఎసఆరఎస్పీ కెనాల్ నీటి ద్వారానే ఇక్కడి రైతులకు సాగునీరు అందిందని స్పష్టం చేస్తూ, కాళేశ్వరం ద్వారా ఏ ఊరికి నీళ్లొచ్చాయో సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. గత బీఆరఎస్ ప్రభుత్వం మేడిగడ్డ, అన్నారం బ్యారేజీల నిర్మాణంలో తీవ్ర లోపాలు చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందని, అందుకే బ్యారేజీలు కుంగిపోయాయని ఆరోపించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం సెంట్రల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదికల ఆధారంగా శాస్త్రీయంగా మేడిగడ్డ బ్యారేజ్ రిపేర్ పనులను చేపడుతోందని వివరించారు. ప్రాజెక్టులపై అవగాహనతో మాట్లాడాలని, సలహాలు ఇచ్చేందుకు మాజీ సీఎం కేసీఆర్ ని అసెంబ్లీకి రావాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ఆహ్వానించినా ప్రతిపక్షాలు ముందుకు రావడం లేదని విమర్శించారు. జిల్లాలో ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్ల ప్రక్రియను ఇంత పకడ్బందీగా విజయవంతం చేసినందుకు జిల్లా కలెక్టర్ కు, ఐకేపీ మహిళా సంఘాల ప్రతినిధులకు, వివిధ శాఖల అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూర మల్లారెడ్డి, మాజీ జెడ్పిటిసి సారయ్య గౌడ్, సమా రాజేశ్వర్ రెడ్డి, రాండి తిరుపతి రెడ్డి, కొమ్మ పోచాలు, శ్రీగిరి శ్రీనివాస్, అరె సంతోష్, మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, కౌన్సిలర్స్ కొమ్ము సుధాకర్, ఎంఎ.నదీమ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పూదరి మహేందర్, ముత్యాల నరేష్, నల్లాల సురేష్, నియోజకవర్గంలోని గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ధరల దరువు..!

ఎంఆర్పీకి పాత వ్యాపారులకు కాసుల జాతర

-బస్తాపై రూ.200 నుంచి రూ.400 అదనపు వసూళ్లు

-తనిఖీలు మరిచిన అధికారులు

-ధరలపై కఠిన చర్యలు తీసుకోవాలంటున్నా రైతులు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



వ్యవసాయ ఖర్చులు ఇప్పటికే అమాంతం పెరిగిపోయిన పరిస్థితుల్లో విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల కొనుగోలుకు అప్పులు చేసి సాగు చేస్తున్న రైతులకు ఈ అదనపు భారం శాపంగా మారింది. ఎంఆర్పీ బోర్డులు ప్రదర్శిస్తున్నప్పటికీ, విక్రయించే సమయంలో మాత్రం అధిక ధరలు చెప్పి రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని బాధితులు వాపోతున్నారు. కోనరావుపేట మండలంలోని మర్తన్ పేట,కోనరావుపేట తో పాటు పలు గ్రామాల్లో నిరక్షరాస్యత, అవగాహన లోపాన్ని ఆసరాగా చేసుకుని కొందరు వ్యాపారులు రైతులను మోసం చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.ఎరువులు కొనుగోలు చేసిన రైతులకు సరైన బిల్లులు ఇవ్వకుండా అదనపు ధరలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. బస్తాపై ముద్రించిన ధర ఒకటైతే, చెల్లించాల్సిన మొత్తం మరోలా ఉండటంతో రైతులు ప్రశ్నించే పరిస్థితి కూడా లేకుండా పోతోందని చెబుతున్నారు. అధిక ధరలపై ప్రశ్నిస్తే ఎరువుల కొరత ఉందంటూ సమాధానం చెబుతున్నారని రైతులు అంటున్నారు.పంట దిగుబడులపై అనిశ్చితి, పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడం, ప్రకృతి వైపరీత్యాలతో ఇప్పటికే రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇలాంటి సమయంలో ఎరువుల కొనుగోలులో కూడా అదనపు ధరలు చెల్లించాల్సి రావడం వల్ల సాగు వ్యయం మరింత పెరిగిపోతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయం లాభసాటిగా లేకపోయినా, పెట్టుబడులు మాత్రం పెరుగుతూనే ఉన్నాయని వాపోతున్నారు.

రోడ్లపై అక్రమానాలు తొలగించాలని మున్సిపల్ కమిషనర్‌కు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వినతి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పురపాలక సంఘం కార్యాలయం లో కమిషనర్ సత్య ప్రణవ్ ని కలిసి జగిత్యాల పట్టణంలో యవర్ రోడ్డు వెడల్పు మరియు రోడ్డు ఆక్రమణల తొలగింపు మరియు ఇతర పనుల అభివృద్ధి పనుల పై వినతి పత్రాన్ని అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల సందర్భములో గౌరవ ముఖ్య మంత్రీ జగిత్యాల పట్టణములో గల యావర్ రోడ్డు విస్తరణ కార్యక్రమాన్ని అమలు చేస్తామని హామీ యిచ్చినారు.కావున, జగిత్యాల పట్టణములో మిషన్ కాంపౌండ్ నుండి కొత్త బస్ స్టాండ్ మంచాల కృష్ణ పెట్రోల్ బంక్ వరకు వెడల్పు చేయుటకు గురికాగల యాజమానుల డాక్యుమెంట్లు పరిశీలించి ఫైల్ సిద్ధము చేయుటకు కోరడం జరిగింది.జగిత్యాల పట్టణములో వివిధ ప్రదేశములలో వ్యాపారులు రోడ్లు ఆక్రమించి పర్మనెంట్ షెడ్డు వేసుకుని ప్రజలకు ఇబ్బందులకు గురిచేస్తూ వ్యాపారము చేస్తున్న వాటిని తొలగించి, తోపుడు బండ్ల వారు మాత్రము వ్యాపారము చేసుకునే అవకాశము కల్పించాలి.జగిత్యాలలో బీట్ చౌరస్తా లో నిర్మించిన సమీకృత వేజ్ నాన్ వెజ్ మార్కెట్ లో మటన్, చికెన్, ఫిష్ , పూలు పండ్లు కూరగాయలు పెట్టుకుని మార్కెట్ సక్రమముగా నడిచే విదంగా త్వరిత గతిన తగు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్, ఏఎంసిచైర్మెన్ గడ్డం నారాయణరెడ్డి, వైస్ చైర్మన్ అఖిల్,కౌన్సిలర్ లు కో ఆప్షన్ సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



బాల్యం భద్రంగా సాగాలి...

'రవాణా' నిబంధనలు దాటితే కఠిన శిక్షలే!

విద్యా సంస్థల బస్సులపై రాజన్న సిరిసిల్ల ఆర్టీఓ శాఖ నిఘా

ఒక్క చిన్న నిర్లక్ష్యం.. ఎన్నో కుటుంబాల్లో తీరని శోకం!

ఫిట్‌నెస్ లేని వాహనాలు రోడ్డెక్కితే కఠిన చర్యలు..

సిరిసిల్ల బ్యూరో , జూన్ 11, ప్రభాతవార్త



వేసవి సెలవుల ముగింపుతో రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా బడులు, కాలేజీలు పునఃప్రారంభం అవుతున్న నేపథ్యంలో విద్యార్థుల రవాణా భద్రతపై రవాణా శాఖ యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టింది. ముక్కుపచ్చలారని పాఠశాల విద్యార్థులను సురక్షితంగా ఇళ్లకు చేర్చడమే లక్ష్యంగా తనిఖీలను ముమ్మరం చేస్తోంది. కేవలం లాభార్జనే ధ్యేయంగా విద్యా సంస్థలు నడిపే ఫిట్‌నెస్ లేని 'డబ్బా' బస్సులు గనుక రోడ్డెక్కితే స్పాట్‌లోనే సీజ్ చేస్తామని అధికారులు గట్టి వార్నింగ్ ఇచ్చారు. అదనంగా, ప్రైవేట్ ఆటోల్లో గొర్రెల మందలాగా పరిమితికి మించి విద్యార్థులను తరలిస్తే మోటార్ వాహనాల చట్టం ప్రకారం కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని రవాణా శాఖ స్పష్టం చేసింది. యాజమాన్యాలు చేసే చిన్న నిరక్ష్య్లం ఊహించని పెద్ద ప్రమాదాలకు దారితీస్తుందని అధికారులు హెచ్చరిస్తున్నారు. స్కూల్ బస్సుల బ్రేకులు ఫెయిల్ కావడం, స్టీరింగ్ కంట్రోల్ తప్పడం, కాలం చెల్లిన టైర్లు పేలిపోవడం వంటి సాంకేతిక లోపాలు అమాయక పిల్లల ప్రాణాలకే ముప్పుగా మారుతాయి. ఒకేసారి పదుల సంఖ్యలో విద్యార్థులు ప్రయాణించే బస్సు ప్రమాదానికి గురైతే, ఎన్నో కుటుంబాలు సర్వస్వం కోల్పోయి తీరని శోకంలో మునిగిపోవాల్సి వస్తుంది. పచ్చని బాల్యాన్ని ప్రమాదాల బారిన పడేయకుండా స్కూల్ బస్సుల్లో స్పీడ్ గవర్నర్లు, ఫస్ట్ ఎయిడ్ బాక్సులు, ఎమర్జెన్సీ డోర్లు, ఫైర్ ఎక్స్‌టింగ్యుషర్లు వంటి అన్ని భద్రతా ప్రమాణాలు పక్కాగా ఉండాలని, యాజమాన్యాలు విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడవద్దని రవాణా శాఖ ఘాటుగా హెచ్చరించింది.

ఈ విద్యా సంవత్సరం వాహనాల కండిషన్‌తో పాటు డ్రైవర్ల సామర్థంపై కూడా రవాణా శాఖ కఠినమైన రూల్స్ తీసుకొచ్చింది. స్కూల్ బస్సు డ్రైవర్లు అందరూ తప్పనిసరిగా ఖిఇంటర్నేషనల్ డ్రైవర్ ట్రైనింగ్ స్కూల్ఖిలో మూడు రోజుల పాటు ప్రత్యేక శిక్షణ పూర్తి చేసి, అందుకు సంబంధించిన సర్టిఫికేట్‌ను సమర్పించాల్సి ఉంటుంది. ఈ శిక్షణా సర్టిఫికేట్ కలిగిన డ్రైవర్లు ఉన్న బస్సులకే ఫిట్‌నెస్ సర్టిఫికేట్ జారీ చేస్తారు. దీనితో పాటు, వయోభారం కారణంగా వచ్చే ఆరోగ్య సమస్యల దృష్ట్యా, 60 సంవత్సరాల వయసు దాటిన డ్రైవర్లు ఎలాంటి పరిస్థితుల్లోనూ స్కూళ్లు, కాలేజీల బస్సులను నడపరాదని రవాణా శాఖ కీలకమైన ఆదేశాలు జారీ చేసింది.

నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

-జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్



"రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా మొత్తం 167 విద్యా సంస్థల బస్సులు రికార్డుల్లో ఉండగా, ఇప్పటివరకు 130 బస్సులు మాత్రమే ఫిట్‌నెస్ పరీక్షలు పూర్తి చేసుకుని సర్టిఫికేట్ పొందాయి. మిగిలిన 37 వాహనాల యాజమాన్యాలు వెంటనే అలసత్వాన్ని వీడి ఫిట్‌నెస్ పరీక్షలు పూర్తి చేయించుకోవాలి. ఫిట్‌నెస్ లేకుండా బస్సులను రోడ్లపైకి తెచ్చినా, ఆటోల్లో పరిమితికి మించి విద్యార్థులను తరలించినా ఊపేక్షించేది లేదు. వాహనాలను సీజ్ చేయడంతో పాటు కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. విద్యార్థుల ప్రాణ భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదు.

కమలాపూర్ మునిందర్‌కు ఆర్యవైశ్య మహాసభలో కీలక పదవి

కమలాపూర్: ప్రభాతవార్త

!!తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మీడియా విభాగం వైస్ ఛైర్మన్‌గా కమలాపూర్‌కు చెందిన కొనిశెట్టి మునిందర్ నియమితులయ్యారు. 202628 కాలానికి ఈ నియామకాన్ని రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీ నారాయణ చేశారు.హన్మకొండ జిల్లా మహాసభ పునర్ వ్యవస్థీకరణ, ఎన్నికల నిర్వహణ, మండల కమిటీల ఏర్పాటులో మునిందర్ కీలకంగా వ్యవహరించడంతో జిల్లా మహాసభ ఆయన పేరును రాష్ట్ర స్థాయికి సిఫార్సు చేసింది.బాధ్యత అప్పగించినందుకు రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి మునిందర్ కృతజ్ఞతలు తెలిపారు. మహాసభ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.



హుజురాబాద్ బీఆర్ఎస్ శ్రేణులకు సభ్యత్వ నమోదుపై నేడు అవగాహన కార్యక్రమం...

కమలాపూర్: ప్రభాతవార్త

పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసే లక్ష్యంతో హుజురాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేతృత్వంలో సభ్యత్వ నమోదు, సర్ ఓటర్ నమోదు ప్రక్రియపై అవగాహన సదస్సు రేపు జమ్మికుంట ఎంపీఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమానికి సిద్దిపేట ఎమ్మెల్యే,



మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారు. ఆయనతో పాటు మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బోయినపల్లి వినోద్ కుమార్ కూడా హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేయనున్నారు. సదస్సు మొత్తాన్ని హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ పాడి కౌశిక్ రెడ్డి స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.కమలాపూర్ మండలం నుంచి సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, సింగిల్ విండో ఛైర్మన్లు, గ్రామస్థాయి కీలక నాయకులు, యువ నాయకులు, పార్టీ కార్యకర్తలు ఈ సదస్సులో పాల్గొననున్నారు. సభ్యత్వ నమోదు, ఓటర్ నమోదులో ఎలాంటి పొరపాట్లు జరగకుండా, ప్రతి ఒక్కరు తమ నియోజకవర్గ పరిధిలోనే నమోదు చేసుకునేలా వారికి స్పష్టమైన మార్గదర్శనం ఇవ్వనున్నారు.ఈ సందర్భంగా హరీష్ రావు పార్టీ భవిష్యత్ ప్రణాళికలను వివరిస్తూ, సభ్యత్వ నమోదును విజయవంతం చేయాల్సిన ఆవశ్యకతను కార్యకర్తలకు వివరించనున్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, పెద్ద ఎత్తున హాజరు కావాలని నిర్వాహకులు తక్కలపల్లి సత్యనారాయణ రావు కోరారు.సదస్సు నేడు ఉదయం 9 గంటలకు ప్రారంభం కానుంది. సన్నాహక సమావేశంలో తక్కళ్లపల్లి సత్యనారాయణ రావు, లాండిగే లక్ష్మణ్ రావు, ఇమ్మడి చెట్టి శ్రీనివాస్, దొంగల శ్రీనివాస్, కల్వల సాంబయ్య, జెట్టి సురేష్, సర్పంచ్ రాజేష్ తదితరులు పాల్గొని ఏర్పాట్లపై చర్చించారు.

కమలాపూర్ మార్కెట్ చైర్మన్ ఝాన్సీరాణికి "నారి శక్తి" అవార్డు

కమలాపూర్: ప్రభాతవార్త

రాజకీయ, రైతు సేవా రంగాల్లో విశేష కృషి చేస్తున్న మహిళలను గుర్తించి సత్కరించే క్రమంలో కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్‌కు "నారి శక్తి" అవార్డు లభించిం ది.దేశ



వ్యాప్తంగా సేవా రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందిన "భారత్ కి అన్మోల్" సంస్థ ఈ అవార్డును ప్రదానం చేసింది. హైదరాబాద్ గ్రీన్ పార్క్ హోటల్ మేరీ గోల్డ్ వేదికగా జరిగిన కార్యక్రమంలో దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో క్రియాశీలకంగా పనిచేస్తున్న 40 మంది మహిళలను ఎంపిక చేసి సన్మానించారు. తెలంగాణ నుంచి రాజకీయ మరియు రైతు సేవా విభాగం కింద ఝాన్సీరాణి ఈ పురస్కారానికి ఎంపికయ్యారు.అవార్డు అందుకున్న అనంతరం మాట్లాడిన ఝాన్సీరాణి, మహిళలు కేవలం గృహ బాధ్యతలకే పరిమితం కాకుండా రాజకీయాలు సహా అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణించాలని పిలుపునిచ్చారు. తన సామాజిక, రైతు సేవా కార్యకలాపాలను గుర్తించి ఈ స్థాయి గౌరవం కల్పించినందుకు "భారత్ కి అన్మోల్" సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు, మహిళలకు అండగా నిలిచేందుకు తన ప్రయత్నాలను మరింత ముమ్మరం చేస్తానని ఆమె హామీ ఇచ్చారు.

ఇంటర్ అడ్వాన్స్ ఫలితాలలో సత్తాచాటిన కాకతీయ విద్యార్థులు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరి ఫలితాలలో హుజురాబాద్ పట్టణంలోని కాకతీయ జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో మార్కులు సాధించి సత్తా చాటారు. ఎంపిసి ప్రథమ సంవత్సరంలో అక్షత, ఎన్. మనుశ్రీలు 468 మార్కులు, జీనత్ 467 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచారని కళాశాల కరస్పాండెంట్ వేణు మాధవ్ తెలిపారు. బైపిసి ప్రథమ సంవత్సరంలో యూసియా వర్లీ 436 మార్కులు, సుభాష్ చంద్ర 435 మార్కులు సాధించి డివిజన్ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారని అన్నారు. సిఈసి ప్రథమ సంవత్సరంలో సిద్రా ఇర్షాద్ 485 మార్కులు, జె. సాయి రక్ష 479 మార్కులు సాధించి డివిజన్ స్థాయి ప్రథమ స్థానంలో నిలిచారని అన్నారు. అద్భుత విజయాన్ని సాధించిన పిల్లలను కళాశాలలో కరస్పాండెంట్ వేణుమాధవ్, డైరెక్టర్లు సిహెచ్ రాజేశ్వర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి తదితరులు అభినందించారు.



మాదన్నపేటలో బెల్ట్ షాపులపై మహిళల ఉద్యమం -

నిషేధం కోసం తీర్మానం చేయాలని సర్పంచ్ కి వినతి...

కమలాపూర్: ప్రభాతవార్త

.కమలాపూర్: మండలంలోని మాదన్నపేట గ్రామంలో అక్రమంగా నడుస్తున్న బెల్ట్ షాపులను పూర్తిగా మూసివేయాలని గ్రామ మహిళా సంఘాల సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. మద్యం వల్ల కుటుంబాల్లో చెలరేగుతున్న అశాంతి, ఆర్థిక కష్టాలను దృష్టిలో పెట్టుకుని గ్రామాన్ని మత్తు రహితంగా మార్చాలనే సంకల్పంతో వారు ముందుకు వచ్చారు.గ్రామ సర్పంచ్ కత్తి రమేష్‌ను కలిసిన మహిళా సంఘాల సభ్యులు, బెల్ట్ షాపుల వల్ల యువత, కుటుంబాలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల భవిష్యత్తు, మహిళల భద్రత దృష్ట్యా గ్రామంలో ఎలాంటి అక్రమ మద్యం విక్రయాలకు తావు లేకుండా చూడాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు.మహిళల ఆందోళనను గుర్తించిన సర్పంచ్ కత్తి రమేష్, గ్రామ పాలకవర్గంతో చర్చించి వెంటనే తీర్మానం చేస్తామని గ్రామ పరిధిలో ఎక్కడా బెల్ట్ షాపులు కొనసాగనివ్వబోమని, నిషేధాన్ని కఠినంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. గ్రామ ప్రజల ఆరోగ్యం, భవిష్యత్తు కోసం ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో వివోలు రజిత, వసంతతో పాటు వివిధ స్వయం సహాయక సంఘాల మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సంఘీభావం తెలిపారు. గ్రామాన్ని మత్తు రహితంగా మార్చేందుకు పాలకవర్గానికి పూర్తి సహకారం అందిస్తామని మహిళలు పేర్కొన్నారు



నేడు జమ్మికుంటకు హరీష్ రావు సభ్యత్వ నమోదు

కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.....

జమ్మికుంట రూరల్ ఇంచార్జ్ పింగళి రమేష్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

జమ్మికుంట పట్టణంలోని ఎన్పిఆర్ గార్డెన్లో నేడు నిర్వహించే బిఆర్ఎస్ సభ్యత్వ నమోదు అలాగే సర్ పై అవగాహన కార్యక్రమానికి మాజీ మంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు రానున్నారని ఈ కార్యక్రమాన్ని



విజయవంతం చేయాలని కరీంనగర్ జిల్లా కేడీసీసి బ్యాంకు వైస్ చైర్మన్ జమ్మికుంట రూరల్ ఇన్చార్జ్ పింగళి రమేష్ పిలుపునిచ్చారు. గురువారం జమ్మికుంట మండలంలోని నాగంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో స్థానిక బిఆర్ఎస్ నేతలతో కలిసి ఆయన మాట్లాడారు, శుక్రవారం ఉదయం 10 గంటలకు ఈ సమావేశం ప్రారంభమవుతుందని జమ్మికుంట మండల పరిధిలోని 20 గ్రామాల ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు బూతు లెవెల్ నాయకులు భారీ ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు సమయపాలన పాటించి ఉదయం పదిగంటల వరకు స్థానిక ఎం పి ఆర్ గార్డెన్ లో నిర్వహించే సమావేశానికి హాజరుకావాలని కార్యక్రమం అనంతరం భోజన సదుపాయం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం బిఆర్ఎస్ సభ్యత్వ నమోదులో ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పనిచేసే సభ్యత్వాలు పెంచాలని లక్ష్యంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని అలాగే సర్ పై బూతు లెవల్ ఇన్చార్జిలకు అవగాహన కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మాజీ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తోపాటు టెక్నికల్ కార్పొరేషన్ చైర్మన్ చిరుమల్ల రాకేష్ హాజరవుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గండ్రపల్లి ఎంపిటిసి తోట లక్ష్మణ్ బిఆర్ఎస్ సర్పంచ్ ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు వెంకట్ రెడ్డి నాగంపేట మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి తనుగుల మాజీ సర్పంచ్ చిలుముల రామస్వామి అంకుశపూర్ మాజీ సర్పంచ్ రాజిరెడ్డి మాజీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీ యూత్ నాయకులు రాపర్తి అఖిల్ గౌడ్ ఉల్లాల శ్రీకాంత్ గౌడ్ అప్పని హరీష్ వర్మ జోడు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గుండ్ల చెరువుకు హద్దులు పాతి కబ్జాదారుల నుండి కాపాడాలి

-- ఎమ్మెల్యేకు మత్స్యకారులు, రైతుల వినతి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ పట్టణ శివారులోని మత్స్యకారులకు వరప్రదాయనిగా ఉన్న గుండ్ల చెరువుకు హద్దులు పాతి కబ్జాదారుల నుండి కాపాడాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి గురువారం మత్స్యకారులు, రైతులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే తో మాట్లాడుతూ హుజురాబాద్ గుండ్ల చెరువు వల్ల మత్స్యకారులు చేపలు పెంచడమే కాకుండా, రైతులు తమ పంటలను పండించుకుంటున్నారని అన్నారు. కానీ కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు చెరువు పరిసర ప్రాంతాల్లో భూములు కొనుగోలు చేసి చెరువును కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఇంతేకాక తమ భూములను మంచి ధరకు విక్రయించుకోడానికి గాను అధికారులకు తప్పుడు సమాచారం అందిస్తున్నారని అన్నారు. ఇంతే కాకుండా మత్తడి రాళ్లను తీసి వేయించి వారి భూములకు ధర పలికే విధంగా చూస్తున్నారని అన్నారు. సుమారు 500 మంది మత్స్యకార కుటుంబాలు, అనేక మంది రైతులు గుండ్ల చెరువుపై ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు. గుండ్ల చెరువు హద్దులు నిర్ణయించి చెరువు భూమి కబ్జా కాకుండా కాపాడాలని ఎమ్మెల్యేలను వేడుకున్నారు. అనంతరం హుజురాబాద్ ఆర్డీవో కార్యాలయంలో, తహశీల్దార్ నరేందర్, మున్సిపల్ కమిషనర్ కిషన్, ఇరిగేషన్ ఈఈ కార్యాలయంలో అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు కొలిపాక సమ్మయ్య ముదిరాజ్, సంఘం గౌరవ అధ్యక్షులు గుడ్డేల్గుల సమ్మయ్య, అధ్యక్షుడు గుడ్డేల్గుల పోచయ్య, మౌటం రవీందర్, పిల్లి సమ్మయ్య, ఎంపటి సదానందం, శంకర్, గుడ్డేల్గుల రవి, సారయ్య, ఎంపటి సతీష్ కుమార్, బొగ్గుల రాజేశం, రైతులు పాల్గొన్నారు.



మాజీమంత్రి రాజేశం గౌడ్కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీమంత్రి కేటీఆర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;



మాజీ సీనియర్ మంత్రివర్యులు, మాజీ తెలంగాణ రాష్ట్ర తొలి ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ శ్రీ గోడిశెల రాజేశం గౌడ్ జన్మదిన సందర్భంగా, బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కే టి ఆర్ టీమ్ ప్రతినిధులు సంతోష్ మరియు రఘు రాజేశం గౌడ్ మాదాపూర్ లోని వారి స్వగృహం డి ఎస్ ఆర్ ఫార్చినర్ లో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కె టి ఆర్ పంపిన సందేశంలో రాజేశం గౌడ్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో దీర్ఘాయుష్షు కలిగి ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కె టి కి మరియు ఆయన టీమ్ సభ్యులకు గోడిశెల రాజేశం గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మున్సిపల్ చైర్మన్ సమీండ్ల వాణి శ్రీనివాస్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ప్రముఖ వ్యాపారవేత్త, రోటరీ క్లబ్ సభ్యులు మంచాల కృష్ణ తండ్రి



మంచాల రామేశం మరణించగా, గురువారం జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా మంచాల రామేశం చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించిన చైర్పర్సన్ , వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ఈ విషాదాన్ని ధైర్యంగా ఎదుర్కొనే శక్తిని ప్రసాదించాలని భగవంతుణ్ణి ప్రార్థించారు.వీరి వెంట కో ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్, కౌన్సిలర్ పులి రమ(శ్రీధర్), నాయకులు, ఇతర ప్రముఖులు ఉన్నారు.

రైతులకు సకాలంలో యూరియా సరఫరా చేయాలి

-ఎమ్మెల్యే భూక్య మురళినాయక్

మహబూబాబాద్ టౌన్,జూన్11,ప్రభాతవార్త:

రైతులకు సకాలంలో యూరియా సరఫరా చేయాలని ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. గురువారం క్యాంపు కార్యాలయంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న పథకాలపై రైతులకు అవగాహన కల్పించాలని, అలాగే రైతులు వరికొయ్యలను కాల్చకుండా చూడాలన్నారు. అదేవిధంగా ప్రతి రైతుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయాలని సూచించారు. పార్మర్ రిజిస్ట్రేషన్లో ఎమ్మెల్యే స్వయంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి విజయచంద్ర, ఏడిఏ శ్రీనివాసరావు, ఆయా మండలాల అధికారులు, విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

నైపుణ్యాభివృద్ధి శిక్షణకు ధరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్ టౌన్,జూన్11.1

మహబూబాబాద్ జిల్లాలోని మైనార్టీ నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ, ఉపాధి కల్పించుటకై ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీల సంక్షేమ అధికారి నాగలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణలో ఏఐ, మిషన్ లెర్నింగ్ డేటా సైన్స్, డాటా, డిజిటల్ బిజినెస్ తదితర డిమాండ్ ఆధారిత కోర్సులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. అర్హత, ఆసక్తిగలవారు ఈ నెల 15లోపు జిల్లా మైనార్టీ అధికారి కార్యాలయంలో ధరఖాస్తులు అందజేయాలని, పూర్తి వివరాలకు 9182540680నెంబర్ను సంప్రదించాలన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ రమణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త , రోటరీ క్లబ్ సభ్యులు మంచాల కృష్ణ తండ్రి మంచాల రామేశం బుధవారం మధ్యాహ్నం మరణించగా వారి కుటుంబ సభ్యులను వారి స్వగృహం లో పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ వారి పట్టణ కౌన్సిలర్లు కోరుకంటి రాము,తోట హరీష్ నాయకులు అయిల్నేని వెంకటేశ్వర్ రావు,అల్లాల ఆనంద్ రావు,వనమాల నిరంజన్, పులి మల్లేశం గౌడ్, వెన్నమనేని కృష్ణారావు,గంగిపెల్లి వేణు మాధవ్,గంగిపెల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఐటిఐ,ఎటిసీ కళాశాలలో దరఖాస్తులకు గడువు పొడగింపు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త

జగిత్యాల జిల్లాలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పారిశ్రామిక శిక్షణ సంస్థ ఐటిఐ.,ఏ టి సి.లలో 202627విద్యాసంవత్సరం ఆగష్టు సెషన్స్ కొరకు దరఖాస్తుల సమర్పణ గడువును,డైరెక్టర్,ఎంప్లాయిమెంట్ !! ట్రైనింగ్, ఈ నెల 30 వరకుఆన్లైన్లోపొడిగించినట్లు,జగిత్యాల ప్రభుత్వ ఐటిఐ/ఏటీసీ ప్రిన్సిపాల్ మరియు కన్వినర్ గంట్యాల రవీందర్ తెలిపారు. విద్యార్హతలు,పదవతరగతిఉత్తర్ణులై వయస్సు 182026నాటికి 14 సం++ నిండిన అభ్యర్థులు ప్రవేశానికి అర్హులు.గరిష్ట వమో పరిమితిలేదు,ఆసక్తి కలిగిన అభ్యర్థులుధరఖాస్తుచేసుకోవడానికి వెబ్పోటు ద్వారా అప్లికేషన్ పెరిఫికేషన్ కొరకురూ.100=00 చెల్లించి ధరఖాస్తు చేసుకోగలరు.అభ్యర్థులు తమ ఒరిజినల్ ఎస్ఎస్సి మెమో,కుల దృవీకరణ పత్రం,ఆధార్, భోనాఫైడ్, టిసి తదితర దృవికరణ పత్రాలను స్కాన్ చేసి ఆన్లైన్ ద్వారా ఈనెల30 వరకుదరఖాస్తుచేసుకోగలరు.అభ్యర్థులు తమ స్వంత మొబైల్ నంబర్,ఈమెయిల్ ఐడి.కోర్సు పూర్తి అయ్యే వరకు మార్చరాదని తెలిపారు.రిజిస్ట్రేషన్ చేసిన ప్రతి అభ్యర్థి తమకు నచ్చిన ట్రేడ్లలో ఎక్కువ సంఖ్యలో ఆప్షన్లుగా ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుంది.సీటు ఖిఅలాట్ మెంట్ఖి అయిన వారికి మొబైల్ నెంబర్ కు మెసేజ్ వస్తుందని.ఇట్టి అవకాశాన్ని జిల్లాలోని అర్హులైనఅభ్యర్థులుసద్వినియోగంచేసుకోగలరని.మరిన్ని వివరాలకు,8500 463301,8500463313,9666 222621. ఫోన్ ద్వారా సంప్రదించగలరని, ఐటిఐ ఎటిసి కళాశాల ప్రిన్సిపల్ గంట్యాల రవీందర్ తెలిపారు

దశదిన కర్మలో పాల్గొన్న బయ్యారం సర్పంచ్

బయ్యారం,జూన్11,ప్రభాతవార్త:

బయ్యారం పంచాయతీ 7వ వార్డు సభ్యులు ఎట్టి సరిత తండ్రి బచ్చలి వెంకన్న దశదిన కర్మలో సర్పంచ్ గుగులోతు శాంతికిషన్నాయక్, ఉపసర్పంచ్ ఎనుగుల ఉమ, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొని వెంకన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కిసాన్సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దినేని వెంకటేశ్వరరావు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్రెడ్డి, వార్డు సభ్యులు పెద్దినేని శాంత, శీలం సరోజన, బట్టు ఉమాదేవి, బానోత్ సునిత, నందగిర భద్రయ్య, తాటి జనార్ధన్, కంకటి నారాయణ, పులి మల్లయ్య, ఆకునూరి సూర్యనారాయణ, నందిపాటి భవాని, నిమ్మల సోమిరెడ్డి, పందిరి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేట గ్రంథాలయాన్ని అభివృద్ధి చేయాలి

-చైర్మన్కు సర్పంచ్ ప్రవీణ్నాయక్ వినతి

బయ్యారం,జూన్11,ప్రభాతవార్త:

బయ్యారం మండలం కొత్తపేట సర్పంచ్ భూక్య ప్రవీణ్నాయక్ గురువారం జిల్లా గ్రంథాలయ చైర్మన్ వెన్నం శ్రీకాంత్ రెడ్డిని జిల్లా గ్రంథాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. గంధంపల్లి, కొత్తపేట పంచాయతీలో నిరుపయోగంగా ఉన్న గ్రంథాలయాన్ని అభివృద్ధి చేసి ఈ ప్రాంత యువతి,యువకులకు ఉపయోగపడేలా పాత భవనాన్ని అభివృద్ధి చేసి అందులో పుస్తకాలను అందుబాటులోకి తెచ్చి గ్రంథాలయాల ఆధునికీకరణ, మౌలిక వసతులు కల్పించి పోటీ పరీక్షలకు సన్నదం అయ్యే ఈ ప్రాంత యువకులకు సహకరించాలని కోరారు.

ఇంటర్ పాస్ అయిన మాజీ నక్సలైట్

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణానికి చెందిన మాజీ నక్సలైట్ దేవుజీ అలియాస్ తిప్పిరి తిరుపతి ఇటీవల ఇంటర్ పరీక్ష రాయగా 72 మార్కులతో ఉత్తీర్ణులయ్యాడు. తాను ఉద్యమ సమయంలో ఇంటర్ పరీక్షలకు బైకాట్ చేసి ఉద్యమంలోకి వెళ్లాడు. ఇటీవల లొంగిపోయి ప్రజాక్షేత్రంలోకి వచ్చి ప్రజలకు న్యాయం చేసేందుకు న్యాయవాద వృత్తి చేపట్టాలనుకున్నాడు. ఈ క్రమంలోనే ఇటీవల లా సెట్ ఎంట్రన్స్ పరీక్ష రాసి 349వ ర్యాంకు సాధించారు. తాను ఇంటర్ పూర్తి చేయకపోవడంతో ఇటీవల మాస్టో జూనియర్ కళాశాల పరీక్షా సెంటర్లో ఇంటర్ తెలుగు పరీక్ష రాశాడు. గురువారం ఇంటర్మీడియట్ సప్లమెంటరీ ఫలితాలు విడుదల చేయగా దేవూజీ తెలుగు సబ్జెక్టులో 72 మార్కులతో ఉత్తీర్ణత సాధించాడు.

మృతదేహాలను త్వరితగతిన దుబాయ్ నుంచి తరలిస్తాం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి,ప్రభాతవార్త:



దుబాయ్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారి మృతదేహాలను త్వరితగతిన ఇక్కడి అధికారులతో మాట్లాడి మృతదేహాల తరలింపుకు సంబంధించి ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని, ఆలస్యం చేయకుండా ఇక్కడి అధికారుల అనుమతి రాగానే ఇండియాకు వారి స్వగ్రామాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. ఈ మేరకు దుబాయ్ నుంచి ఫోన్ ద్వారా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ ఇది చాలా బాధాకరమైన విషయం, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని ప్రకటిస్తున్నానని పేర్కొన్నారు. రైతుల కుటుంబాలు ఆధైర్యపడవద్దని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. ఆదివారం రోజు వరకు మృతదేహాల తరలింపు ప్రక్రియ ఇక్కడ పూర్తవుతుందని, అందుకు సంబంధించిన ప్రక్రియను ఇక్కడి అధికారులు పూర్తి చేస్తున్నారని తెలిపారు. అలాగే దుబాయ్ లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించి, వారికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని చెప్పినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దుబాయ్ బాధితులకు అన్ని రకాల సహాయాలు చేసేందుకై కృషి చేస్తుందని పేర్కొన్నారు .

ఎం. వి. ఎన్. ఆర్ సాహిత్య సేవలు చిరస్మరణీయం

ప్రముఖ కవయిత్రి డా. చిందం సునీత

జగిత్యాల టౌన్ ,ప్రభాత వార్త



జగిత్యాలకు చెందిన ప్రముఖ విద్యా వేత్త, సాహితీ శిఖరం స్వర్గీయ ఎం.వి. నర్సింహారెడ్డి సాహిత్య సేవలు చిరస్మరణీయంగా ఉండి పోతాయని, ఆయన రచించిన గ్రంధాలు ముందు తరాలకు ఆదర్శంగా నిలుస్తాయని రుద్రమ సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ చిందం సునీత , కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం అధినేత గుండేటి రాజు అన్నారు. ఇటివల అనారోగ్యంతో ఆయన మృతి చెందడం బాధాకరం, ఆయన రచించిన గ్రంధాలను కౌసల్య తెలుగు పండిత శిక్షణాలయంలో గ్రంధాలయంగా ఏర్పాటు చేయాలని పలువురు సూచించారు. గురువారం ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి, రెండు నిమిషాలు మోనం వహించి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో కవయిత్రులు అయిత అనిత, మద్దెల సరోజన, లక్కరాజు శ్రీలక్ష్మీ, కటుకం కవిత, ములస్తం లావణ్య, ఓదెల గంగాధర్, మాడిశెట్టి శ్రీనివాస్, డాక్టర్ శ్యామ్ సుందర్ తదితరులు సంతాపం తెలియజేశారు.